# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

అక్టోబర్ - 2016

సంపుటి- 42 సంచిక : 10



## సంపాదక వర్గం

**ఎన్.కుమార్ రాజా**

ప్రధాన సంపాదకులు

**ఐ.వెంకటేశ్వరరావు**

**పి.బాబురెడ్డి**

**టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు**

**సిహెచ్.శ్రీహరి**

**జి.ప్రభాకరవర్మ**


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| జాతీయ విద్యా విధానం... | -05 |
| ఆరోగ్యం మీ చేతుల్లో | -07 |
| ఎమ్మెల్సీ ఎన్నికలు... | -08 |
| యుటియఫ్ బలపర్చిన అభ్యర్థులు | -09 |
| నాణ్యమైన విద్య... | -11 |
| కార్పొరేట్‌కు అనుకూలంగా ... | -12 |
| స్కూల్ కాంప్లెక్స్... | -13 |
| టీచరమ్మ (కథ) | -14 |
| సదస్సులు - సమావేశాలు... | -15 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు- | -18 |
| ప్రశ్నోత్తరాలు | -19 |
| మహిళా ఉపాధ్యాయుల సదస్సులు | -21 |
| మండల కౌన్సిల్ సమావేశాలు | -23 |
| ప్రాతినిధ్యాలు | -29 |
| ధర్నాలు - ర్యాలీలు | -32 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | -34 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBINO534641



**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2573763
Website: www.aputf.org
E-mail: ikyopadhyaya1975@gmail.com


# ఉపాధ్యాయులకు విలువ ఇవ్వాలి

అక్టోబర్ 5 ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రతి సంవత్సరం ప్రత్యేక నినాదంతో జరుగుతుంటాయి. 'ఉపాధ్యాయులకు విలువ ఇవ్వాలి – వారి హెూదా పెరగాలి' అనే నినాదంతో ఈ ఉపాధ్యాయ దినోత్సవం ప్రత్యేకత సంతరించుకుంది.

ఉపాధ్యాయుల గురించి, ఉపాధ్యాయ రంగం గురించి 1996లోనే యునెస్కో ఐఎల్ఓ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు పలు తీర్మానాలు చేసింది. 'ఉపాధ్యాయ హెూదా'కు ప్రాధానత్య ఇవ్వాలని, ప్రతి సంవత్సరం అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంగా పాటించాలని 1994లో నిర్ణయించడం జరిగింది. కాని సంవత్సరాలు గడుస్తున్నా ప్రపంచీకరణ యుగంలో విద్యారంగ వ్యాపారీకరణ, కేంద్రీకరణ ప్రభావాలతో మన దేశంతోసహా పలు దేశాలలో ఉపాధ్యాయుల హెూదా దిగజారుతున్నదే కాని పెరగడం లేదు.

వృత్తి భద్రత, సర్వీస్ కండీషన్‌లు, జీతాలలో అసమానతలు తదితర కారణాలతో ఉపాధ్యాయ ఉద్యమాలు ముందుకొస్తున్నాయి. ఇక ఉపాధ్యాయుల కొరత ప్రపంచమంతటా ప్రధాన సమస్యగానే ఉన్నది. యునెస్కో గణాంకాల సంస్థ యుఐఎస్ అధ్యయనం ప్రకారం 2015 నాటికి సార్వత్రిక ప్రాథమిక విద్య నందించడానికి 18 లక్షలమంది, సార్వత్రిక మాధ్యమిక విద్యనందించడానికి 36 లక్షలమంది ఉపాధ్యాయులు అవసరం ఉన్నట్లు పేర్కొన్నది. 2015 తర్వాత కూడా ఇదే ధోరణి కొనసాగితే భవిష్యత్తులో ఆయా దేశాలు తీవ్రవమైన ఉపాధ్యాయుల కొరత ఎదుర్కోవలసి వస్తుందని యుఐఎస్ హెచ్చరించింది కూడా. మన దేశంలో 8 లక్షలమంది టీచర్ల కొరత ఉన్నట్లు పలు సర్వేలు తెలియజేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో విద్యాహక్కు చట్టంలో పేర్కొన్న ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి మేరకు దాదాపు లక్షమంది ఉపాధ్యాయుల అవసరం ఉన్నది.

పనిచేస్తున్న వారిపై అదనపు భారాన్ని, ఒత్తిడిని పెంచడం ఉపాధ్యాయులపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఇలాంటి పరిస్థితులు ఉపాధ్యాయులను ప్రశాంతంగా, ఉత్సాహంగా, సృజనాత్మకంగా పని చేయనివ్వడంలేదు. సమాజాభివృద్ధికి తగిన నాణ్యమైన విద్యను బోధించే ఆధునాతన పరిజ్ఞానం, నైపుణ్యాలను అందిపుచ్చుకునే కృషి ఉంటేనే ఉపాధ్యాయులు రాణించగలుగుతారు. అందుకు అవసరమైన నికార్సైన వృత్యంతర శిక్షణ, నిరంతర అధ్యయన విధానాలకు అవకాశం కల్పించబడాలి.

సర్వశిక్షా అభియాన్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ ద్వారా ఇస్తున్న అరకొర వృత్యంతర శిక్షణలు, మారిన పాఠ్య పుస్తకాలు, సిసిఇ గ్రేడింగులు పట్ల ఉపాధ్యాయులకు సరి అయిన అవగాహన కల్పించకపోవడం, వాటిపై ప్రయోగాలు చేయడం ఉపాధ్యాయులపై ప్రతికూల ఫలితాలను చూపిస్తున్నాయి. ఇకనైనా విద్యా విధానాల రూపకల్పనలో మార్పులు చేర్పులు చేసే విషయంలో ఉపాధ్యాయుల భాగస్వామ్యం ఉండాలన్న అంతర్జాతీయ సదస్సు ఆశయం ఆచరణలోకి రావాలి.

జవాబుదారీ తనం, నాణ్యత పేరుతో ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను మానసికంగా దెబ్బతీసే చర్యలు కొనసాగుతున్నాయి. ఇటువంటి ధోరణలు సరికావని గుర్తించాలి. విద్యకు నిధులను పెంచాలి. ఉపాధ్యాయుల కొరత తీర్చాలి. రేపటితరం ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆకర్షితమయ్యే విధంగా ఉపాధ్యాయ వృత్తి విద్యను ఉన్నతంగా తీర్చిదిద్దాలి. విద్యారంగాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉంచాలి. 'ఉపాధ్యాయులకు విలువ ఇవ్వాలి – వారి హెూదా పెరగాలి' అనే యునెస్కో ఐఎల్ఓ ఇచ్చిన పిలుపును పాలక ప్రభుత్వాలు నిజాయితీతో అమలు చేయాలి.

# జాతీయం అంతర్జాతీయం

## ప్రభుత్వ విద్య పటిష్టతకై ముంబైలో ర్యాలీ

నాలుగు వేలమంది బోధన మరియు బోధనేతర సిబ్బంది సెప్టెంబర్ 2న ముంబైలో ర్యాలీ నిర్వహించారు. విద్యారంగానికి చెందిన స్కూల్ టీచర్లు, హెడ్మాష్టర్లు, కాలేజీ టీచర్లు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, మైనార్టీ విద్యా సంస్థల సభ్యులతో ఒక విశాల వేదిక ఏర్పాటై మార్చి 19, 2016న ఒక సదస్సుకూడా నిర్వహించారు. సామాజిక న్యాయాన్ని, సమానత్వాన్ని, నాణ్యతను అందించే ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సంస్థ పనిచేస్తూ వుంది. క్రింది డిమాండ్స్ పరిష్కారానికై ఆందోళనలు చేస్తున్నారు.

1. అందరికీ ఉచిత విద్య అందించాలి. 2. విద్యకై బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. 3. ఎస్‌సి / ఎస్‌టి విద్యార్థులకు క్రమం తప్పకుండా స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. కార్మికులు, కూలీలు, పేద వ్యవసాయ దారుల పిల్లలకూ స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. 4. ఉపాధ్యాయులుగా అర్హతగల వారినే నియమించాలి. 5. రెగ్యులర్ ఉపాధ్యాయులకు మాదిరిగా కాంట్రాక్టు ఉపాధ్యాయులకు సమాన పనికి సమానవేతనం ఇవ్వాలి. 6. కొత్త పెన్షన్ విధానం రద్దు చేయాలి. పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి. 7. స్కూళ్ళు, కాలేజీలు, యూనివర్శిటీల్లో ఖాళీలు రెగ్యులర్ వారితో భర్తీ చేయాలి. 8. విద్యలో మైనార్టీ హక్కులు పరిరక్షించాలి. 9. ఆడపిల్లల హాజరు మెరుగుపడుటకు హాజరైన రోజుకు రూ.5/- చెల్లించాలి.

## పండ్లు, కూరగాయలకు గతిలేని భారతీయులు

అభివృద్ధి ఫలాలు ఊట సిద్ధాంతం (Trickle down theory) ద్వారా అందరికీ అందుతాయని రెండు దశాబ్దాలుగా చెబుతున్న కల్లబొల్లి మాటలకేం గానీ "పండ్లు, కూరగాయలు పొందలేని స్థితిలో అసంఖ్యాక భారతీయులున్నారు" అని బ్రిటీష్ మెడికల్ జర్నల్ "లాన్సెంట్" తెలిపింది. ప్రతి నలుగురులో ముగ్గురు భారతీయులు కనీసం పొందాల్సిన పండ్లు, కూరగాయలు అందుకోలేకున్నారని సర్వేలో తెలిపింది. ఈ సర్వే 5 ఖండాల్లో, 18 దేశాల్లో, 1,57,000 మందిపై 2003 నుండి 2013 వరకు జరిగింది. రోజుకు రెండు సార్లు పండ్లు, మూడు దఫాలు కూరగాయలు తీసుకోవడం ప్రమాణం. ఇండియాలాంటి తక్కువ ఆదాయంగల దేశాల్లో 27% మంది మాత్రమే పై ప్రమాణానికనుగుణంగా తీసుకొంటున్నారు. తక్కువ ఆదాయంగల దేశాలు (ఇండియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్) తీసుకొనే పండ్లకంటే 19 రెట్లు, కూరగాయలకంటే 50 రెట్లు అధికంగా అత్యధిక ఆదాయంగల దేశాల (కెనడా, స్వీడన్) ప్రజలు తీసుకొంటున్నారని సర్వే తెలిపింది.

## నిన్న పనామా, నేడు బహామా!

దోపిడీ తీవ్రమైన ప్రపంచీకరణ యుగంలో 53% సంపద 1% కోటీశ్వర్ల దగ్గర పోగు పడియున్న దేశంలో ఆ డబ్బు ఏ కలుగుల్లో దాచివున్నారో ఆధునిక టెక్నాలజీ బయట పడుతోంది. ఈ భాగోతాన్ని 5 నెలల క్రితం పనామా పేపర్స్ లీక్ బయటపెడితే తాజాగా బహామా పేపర్స్ లీక్ బయటపెట్టింది. ఇందులో 1,75,000 కంపెనీల, ట్రస్టుల, సంస్థల వివరాలు వెలుగుచూశాయి. సికింద్రాబాద్‌లో ఒకే అడ్రసునుండి 20 సంస్థలు వున్నట్లు బహామా లీక్ వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో నిమ్మగడ్డ సోదరులతోపాటు వేదాంత అనిల్ అగర్వాల్, ఫ్యాషన్ టీవీ రాజన్‌మధు తదితులున్నట్లు తేలింది. పనామా, బహామాలోనే ఎక్కడెక్కడో దాచిపెట్టిన పెద్ద మనుషులు, సెప్టెంబర్ 30లోపు తమ ఆదాయానికి మించిన ఆస్తులు బయట పెట్టమంటే పెడతారా? మన పిచ్చిగానీ!!

## రైల్వే బడ్జెట్ విలీనం



అంతా విలీనాల కాలం. చిన్న చేపను పెద్ద చేపమింగే కార్పొరేట్ మాయాజాలం. బ్రిటీష్ కాలం నుండి రైల్వే విస్తరణ అవకాశాలు, అభివృద్ధిపై ప్రత్యేక చర్చ నడిచే విధంగా వుండిన రైల్వే బడ్జెట్‌ను అరుణజైట్లీ సాధారణ బడ్జెట్‌లో విలీనం చేశాడు. పార్లమెంట్‌లో చర్చ జరగకుండా ఏకపక్షంగా ఈ నిర్ణయం చేశారు. వివేక్ దేబ్రాయ్ కమిటీ సిఫార్సుల్లో భాగంగా వ్యాపారీకరణ, ప్రైవేటీకరణకై రైల్వే బడ్జెట్‌ను ఈ గతి చేశారు. చార్జీలు పెరగడం, సాధారణ ప్రయాణికుడి సౌకర్యాలు మరింత తగ్గిపోవడం (డబ్బున్న వారి సౌకర్యాలు పెరుగుతాయనుకోండి?) ఒక్కొక్కటి నేలరాలుతున్న దృశ్యం చూస్తున్నాం.

## త్రిపుర @ 97.22%

సెప్టెంబర్ 8న జరిగిన 52వ అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవ సందర్భంగా త్రిపుర 97.22% అక్షరాస్యత సాధించిందని ప్రకటించారు. ఇది పూర్తి స్వచ్ఛందంగా నడిపిన త్రిపుర అక్షరాస్యతా ఉద్యమ విజయం. ఈ అక్షరాస్యులకు నైపుణ్యాలు అందించి ఉత్పత్తి రంగాన్ని అభివృద్ధి పరుస్తామని సిపిఐఎం పార్లమెంట్ సభ్యులు జితేంద్ర చౌదరి పేర్కొన్నారు.


## టీచర్ల జీతాలు - యూరిడైస్ విశ్లేషణ

యూరప్‌లో గత 2 సం॥ల కాలంలో టీచర్ల జీతాల్లో వచ్చిన మార్పుల్ని స్థూల జాతీయోత్పత్తితో EURY DICE REPORT పోల్చుతూ విశ్లేషణ చేసింది. ఇందులో యూరప్‌లో నెలకొన్న ఆర్థిక, రాజకీయ సంక్షోభాల ప్రభావం టీచర్ల జీతాలపై పడుతున్నట్లు స్పష్టంగా కనబడుతోంది. సంక్షోభ తీవ్రత ఎక్కువగా వున్న గ్రీస్, ఇటలీ, సైప్రస్, లిథువేనియా, స్లొవేనియా, లిచెన్‌స్టీన్ దేశాలలో "Salary freeze" కొనసాగుతోంది. సెర్బియాలో టీచర్ల జీతాలు 1% తగ్గాయి. ఈ దేశాలన్నింటిలో టీచరు కొనుగోలు శక్తి 2009 నాటిస్థాయి కూడా లేదు. తలసరి ఆదాయంతో పోల్చి టీచర్ల జీతాలు చూస్తే జర్మనీ, పోర్చుగల్, స్పెయిన్, టర్కీ దేశాలు మినహాయిస్తే మిగిలిన అన్ని దేశాల్లో ప్రైమరీ, లోయర్ ప్రైమరీ టీచర్ల జీతాలు చాలా తక్కువగా వున్నాయి. లిథువేనియాలో తలసరి ఆదాయంలో 32% మాత్రమే టీచరు జీతంగా వుంది. రుమేనియాలో కూడా 41% మాత్రమే. జర్మనీలో 129%, స్పెయిన్‌లో 151%, టర్కీలో 159%గా ఉంది.

## మార్పుకు కీలకం విద్యా పెట్టుబడే!

ప్రభుత్వ విద్యలో పెట్టిన పెట్టుబడే ప్రపంచ మార్పుకు దోహదం చేస్తుందని, ఇందుకు దగ్గరిదారులు, మినహాయింపులూ లేవని న్యూయార్క్‌లో జరిగిన ఎడ్యుకేషన్ కమీషన్ సమావేశం ప్రకటించింది. టీచర్లు మరియు ఉపాధ్యాయ సంఘాల పాత్ర విద్యాభివృద్ధికి చాలా కీలకమని వ్యాఖ్యానించింది. "అన్‌ట్రైన్డ్ మరియు అన్‌క్వాలిఫైడ్ టీచర్లతో స్కూళ్ళు నడపడం ఖర్చు తగ్గినట్లు కనిపిస్తుందే కానీ ప్రమాణాలు పడిపోవడానికి, అసమానతలు పెరగడానికి, టీచరు వృత్తిపట్ల అనాసక్తతకు దారితీస్తుంది. సరైన విద్యార్హతలు, మంచి జీతాలుగల "టీచింగ్ ఫోర్సు" నాణ్యమైన విద్యకు దోహదపడుతుంది. విద్యాపాలసీల పట్ల టీచర్ల సంఘాలు సానుకూల దృక్పథం కల్గి వుండాలని, అందరికీ విద్య అందించడంలో సంఘాల పాత్ర విలువైనది తెలిపింది.

# జాతీయ విద్యా విధానం ముసాయిదా




ఆర్‌పి పట్నాయక్, కన్వీనర్
ఆం.ప్ర. విద్యాపరిరక్షణ కమిటీ

## సమస్యలు - ప్రత్యామ్నాయాలు

**విద్యా వ్యాపారం** : ముసాయిదా విద్యా వ్యాపారం కొనసాగింపును అనుమతిస్తుంది. విద్యా వ్యాపారం రద్దుకై ఎటువంటి ప్రతిపాదన చేయలేదు. ఆపైన ప్రభుత్వ నిధులను ప్రైవేట్ యాజమాన్యాలకు దారాదత్తం చేసే ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య విధానాలను విస్తరించాలని ప్రతిపాదిస్తుంది. కార్పొరేట్ పెట్టుబడులను, విదేశీ పెట్టుబడులను విద్యారంగంలోనికి ఆకర్షించాలని, విశ్వ విద్యాలయాలు తమ నిధులను తామే సమకూర్చుకోవాలని, అందుకై విద్యార్థుల ఫీజులను పెంచాలని ప్రభుత్వ ముసాయిదా ప్రతిపాదిస్తుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి. విద్యారంగంలో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య విధానాలను రద్దు చేయాలి. విద్యను వ్యాపారానికి దూరంగా ప్రభుత్వ రంగంలోనే విస్తరించాలి.

**విద్యకు నిధుల కేటాయింపు** : విద్యారంగానికి జిడిపిలో 6% కేటాయిస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలి. వ్యక్తులు, కుటుంబాలు చేసే ప్రైవేట్ ఖర్చును ఇందులో గణించరాదు. కేంద్ర బడ్జెట్‌లో కనీసం 10% విద్యకు కేటాయించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాశాఖ ద్వారా కనీసం 20%, సంక్షేమ శాఖ ద్వారా కనీసం 10% విద్యకు కేటాయించాలి. ప్రభుత్వ నిధులను ప్రభుత్వ సంస్థల ద్వారానే ఖర్చు చేయాలి. కెజి నుండి పిజి వరకు, పరిశోధనా స్థాయి వరకు ఉచిత విద్య అందించాలి.

**విద్యాహక్కు**: ప్రభుత్వ ముసాయిదా రాజ్యాంగపరంగా విద్యా హక్కును 6-14 సం॥ల వయోపరిమితి నుంచి 3-18 సం॥ల వయో పరిమితికి విస్తరించే ప్రతిపాదన చేయలేదు. విద్యాహక్కు చట్టాన్ని సెకండరీ విద్యకు విస్తరించడం గురించి మాత్రమే ప్రతిపాదించింది. 18వ యేట వరకు విద్యను బాలల ప్రాథమిక హక్కుగా గుర్తించాలి. ఆ మేరకు రాజ్యాంగంలో '21ఏ' అధికరణాన్ని సవరించాలి. పూర్వ ప్రాథమిక విద్య, ఎలిమెంటరీ విద్య, సెకండరీ విద్య, హైయ్యర్ సెకండరీ విద్య ఉచితంగా, కామన్ స్కూల్ విధానం ద్వారా, సమాన ప్రమాణాలతో అందరికీ అందించాలి. 10వ తరగతి తరువాత ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ ఒకేషనల్ కోర్సులలో దేనిలోనో ఒకే దానిలో విద్యార్థి చదువు కొనసాగించేటట్లు చూడాలి.



**ప్రీప్రైమరీ విద్య** : ప్రభుత్వ ముసాయిదాలో ప్రతిపాదించినట్లు అంగన్‌వాడీల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించడం సాధ్యమయ్యే విషయం కాదు. అంగన్‌వాడీలు అందుకు స్థాపించబడలేదు. అంగన్‌వాడీలను పాఠశాల ఆవరణలోనికి మార్చినా వచ్చిన ప్రయోజనం స్వల్పమే. అంతేకాకుండా పూర్వప్రాథమిక వయోపరిమితిని 3-5 సం॥లు అనికాక 4-5 సం॥లు అని పేర్కొనడం మరొక సమస్య. 3-5 వయోపరిమితి బాలలకు ప్రమాణాలు గల పూర్వక ప్రాథమిక విద్య అందించడానికి పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల అవరణలో ప్రధానోపాధ్యాయుని పర్యవేక్షణ క్రింద నడిచే శిశు సంరక్షణ విద్యా (ఇసిసిఇ) కేంద్రాలే సరియైనవి. ఇందుకై 3-5 వయోపరిమితి బాలలను, మాతాశిశు సంక్షేమ శాఖ నుంచి విద్యాశాఖకు నిధులతో సహా బదలాయించాలి. 3-5 వయోపరిమితి బాలలకు తగిన వాస్తవీకరణ చట్టం ద్వారా విద్య, ఆహార, సంరక్షణ హక్కులు గ్యారెంటీ చేయాలి.

**ప్రైమరీ విద్య** : తక్కువమంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలను మూసివేయాలని, విలీనం చేయాలని ప్రభుత్వ ముసాయిదా చేసిన ప్రతి పాదనలను వెనక్కి తీసుకోవాలి. 100% నమోదు, 100% నిలుపుదలకు అవసరమైన విద్యార్థి మద్దతు చర్యలను ముందుగా తీసుకోవాలి. అలాగే చట్టాలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలలను సందర్భాన్ని బట్టి మూసివేయడంగాని, స్వాధీనం చేసుకోవడంగాని చేయాలి. ఈ రెండు చర్యలు తరువాత మాత్రమే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో బాలల నికర నమోదుపై సరియైన అంచనాలకు రావడం సాధ్యమవుతుందన్న విషయం గుర్తించాలి. అలాగే 1,3,5 కిలోమీటర్ల కనిష్ఠ దూర నిబంధనను తప్పక పాటించాలి. అటువంటి హామీని ప్రభుత్వ ముసాయిదా ఇవ్వలేదు. ఎస్‌సి, ఎస్‌టి కాలనీల పాఠశాలల విషయంలోను, రహదారుల సమస్య ఉన్న సందర్భాలలోను మినహాయింపులు కొనసాగించాలి. ప్రాథమిక పాఠశాలలలో మెరుగైన విద్యా ప్రమాణాల కొరకు 20:1 విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తిని అమలు చేయాలి. నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలు మూసివేత, విద్యార్థి మద్దతు చర్యల ద్వారా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నమోదు పెరగడం, అలాగే 20:1 ద్వారా ఉపాధ్యాయులు పెరిగితే ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు అనే పరిస్థితి ఏర్పడగలదు. అంతేగాని తరగతికి ఒక ఉపాధ్యాయుని కొరకు పాఠశాలలు విలీనం చేయడం సరియైన పరిష్కారం కాదు.

**డిటెన్షన్ పాలసీ** : ప్రభుత్వ ముసాయిదా 6వ తరగతినుంచే డిటెన్షన్ పాలసీని అమలు చేయాలని ప్రతిపాదిస్తుంది. ప్రాథమిక పాఠశాలలను సరిగా నిర్వహించకపోవడం వలన 6వ తరగతిలో బడుగు, బలహీన వర్గాల బాలలు పెద్దఎత్తున పరీక్షలు తప్పుతారు. పాఠశాలల పరిస్థితులు మెరుగుపరచడానికి బదులు 'అవకాశాలు కల్పించినా సామాజిక కారణాల వలన చాలామంది అందుకోలేరని' ప్రభుత్వ ముసాయిదా ప్రకటిస్తూ తన మనువాద కులతత్వాన్ని బయట పెట్టుకుంది. 6వ తరగతిలో అర్హత పరీక్షలు, సమర్థత (APTITUDE) పరీక్షలు పెట్టి తప్పినవారిని కౌన్సిలింగ్ ఇప్పించి మరీ సాధారణ విద్య నుండి నైపుణ్య విద్యకు పంపాలని ఈ ముసాయిదా సారభూతంగా ప్రతిపాదిస్తుంది. ఈ ఆలోచన లను, ప్రతిపాదనలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. నాన్ డిటెన్షన్ విధానాన్ని 10వ తరగతి వరకు కొనసాగిం చాలి. 'విద్యార్థి పరీక్ష తప్పడు, విద్యా వ్యవస్థే పరీక్ష తప్పుతుంది' అనే విషయాన్ని ముందుగా గుర్తించాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అవసరమైన వసతులు కల్పించి తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలి. ప్రతి బాలుడు, బాలిక విజయం సాధించేటట్లు చేసే బాధ్యత ప్రభుత్వానిది, ఉపాధ్యాయులది అని విద్యా విధాన కర్తలు గుర్తించాలి.

**రెండు స్థాయిల విద్య** : ప్రభుత్వ ముసాయిదాలో ప్రతిపాదించ బడిన 'పాఠశాలలలో రెండు స్థాయిల విద్య' లెవెల్ ఎ, లెవెల్ బి, అన్న విధానాన్ని విడనాడాలి. 10వ తరగతి వరకు విద్యార్థులందరికీ ఒకే రకమైన విద్య అందించాలి. గణితం, ఆంగ్లం, విజ్ఞాన శాస్త్రం అనే అధ్యయన విషయాలలో అఖిలభారత స్థాయిలో సిలబస్ రూపొందించే ఆలోచన విడనాడాలి. పాఠశాల సిలబస్సు ఆయా రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వాలు నిర్ణయించుకునే స్వేచ్ఛ వుండాలి. పాఠశాల పాఠ్య ప్రణాళికను అఖిలభారత స్థాయిలో కేంద్రీకరించడం ఫెడరల్ సూత్రాలకు విరుద్ధమైనది.

**రిజర్వేషన్లు** : ప్రభుత్వ ముసాయిదాలో రిజర్వేషన్ల గురించి ఎటువంటి ప్రస్తావన చేయలేదు. రిజర్వేషన్లు కొనసాగుతాయని విద్యా విధానం స్పష్టమైన ప్రకటన చేయాలి. అంతేకాక ప్రైవేట్ విద్యా సంస్థలలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలి. ఇప్పుడు ఉన్న స్టైఫండ్‌లు, స్కాలర్ షిప్పులు, ప్రభుత్వ విద్యా సంస్థలలో సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సులకు రీయింబర్స్‌మెంట్ మరియు వసతి సౌకర్యం కొనసాగుతాయని ముసాయిదా ప్రకటించలేదు. ఈ రక్షణ మరియు అనుకూల చర్యలు (Affirmative actions) కొనసాగించడమే గాక విస్తరించాలి.

**ఉన్నత విద్యావకాశాలు** : ప్రభుత్వ ముసాయిదా ఉన్నత విద్యావకాశాలు చాలా పరిమితంగా ఉన్నాయని (అందరూ 23.6% ఎస్‌సి 18.5%, ఎస్‌టి 13.3%) అని అంగీకరిస్తూనే కొత్తగా కళాశాలలు విశ్వ విద్యాలయాలు పెట్టేది లేదని ప్రకటిస్తుంది. 2021–22 నాటికి సంబంధిత వయోపరిమితితోలో నమోదు 30% చేయాలనే చాలా తక్కువ స్థాయి లక్ష్యాన్ని నిర్దేశిస్తుంది. దీనిని కూడా దూరవిద్య ద్వారా సాధించాలని ప్రతిపాదించింది. ప్రభుత్వాల ఆర్థిక శక్తి పెరుగుతున్నకొద్దీ ఉన్నత విద్యావకాశాలు పెంచాలనే భారత రాజ్యాంగం 41 అధికరణం నిర్దేశాన్ని ముసాయిదా పట్టించుకోలేదు. ప్రభుత్వ ఉన్నత విద్య విస్తరణ వ్యతిరేక అలోచనలు విరమించాలి. రానున్న 5 యేళ్ళ (2021–22) కాలంలో సంబంధిత వయోపరిమితిలో ఉన్నత విద్యావకాశాలను 50%కి పెంచాలి. అవసరమైన కళాశాలలు, విశ్వవిద్యాలయాలు స్థాపించాలి. దేశ వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒక విశ్వవిద్యాలయం స్థాపించాలి. జిల్లాలో ఉన్న ఉన్నత విద్యా సంస్థలన్నింటిని ఆ విశ్వ విద్యాలయ పరిధిలోనికి తీసుకురావాలి. విశ్వ విద్యాలయానికి అవసరమైన నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించాలి. విశ్వవిద్యాలయాలకు పూర్తి స్వయం ప్రతిపత్తి కల్పించాలి. విశ్వవిద్యాలయాలు ప్రజలకు, విశ్వ మేధావి వర్గానికి జవాబుదారీగా ఉండే విధానం తీసుకురావాలి.

**అధికార కేంద్రీకరణ** : ప్రభుత్వ ముసాయిదా ప్రతిపాదించిన అఖిల భారత విద్యా సర్వీస్ ఆలోచనలను విరమించాలి. ఎంహెచ్‌ఆర్‌డి నియంత్రణలో ఉండే అటువంటి అధికారుల ద్వారా రాష్ట్రాల విద్యా వ్యవస్థలను పరిపాలించాలనే ఆలోచనలను విరమించాలి. రాష్ట్రాలకు ఫెడరల్ హక్కులు, విశ్వ విద్యాలయాలకు స్వయంప్రతిపత్తి మౌలికమైన విషయాలు. వాటిని భగ్నంచేసే అన్ని ప్రయత్నాలు విరమించాలి.

**దూర విద్య** : ప్రభుత్వ ముసాయిదా నైపుణ్య విద్యకు, దూర విద్య (Distance Education and Open University) కు అలాగే విద్యారంగంలో సమాచార సాంకేతికతకు విపరీతమైన ప్రాధాన్యత ఇచ్చింది. ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి వృత్తి విద్య గురించిగాని, పాలిటెక్నిక్, వొకేషనల్ కోర్సులు, ఐటిఐల గురించిగాని, వాటి విస్తరణ అభివృద్ధి గురించిగాని ముసాయిదా ఏమీ మాట్లాడలేదు. ఇటువంటి నియత విద్యా సంస్థలను నిర్లక్ష్యం చేసి అనియత పద్ధతులలో ఎటువంటి విలువలేని, ఎటువంటి ప్రమాణాల గీటురాయి లేని నైపుణ్య విద్యగురించి ఈ ముసాయిదా పదే పదే నొక్కివక్కాణించింది. ఈ నైపుణ్య విద్య వైపు అడుగు బలహీన వర్గాల వారిని, పేదలను దారి మళ్ళించడమే లక్ష్యమా అనిపిస్తుంది. ఈ నైపుణ్య విద్య ఆలోచనలను విరమించాలి. నియత వృత్తి విద్యలను, పటిష్టపరచడం, విస్తరించడం, అవసరమైనన్ని వైవిద్య కోర్సులను ప్రవేశపెట్టడం అవసరం ప్రభుత్వ ముసాయిదా ఒక వైపు ఫీజుల పెంపుదలను ప్రతిపాదిస్తుంది. రెండవ వైపు కొత్త కళాశాలలను, విశ్వ విద్యాలయాలను తెరిచేది లేదని చెప్తుంది. ఆపైన దూరవిద్యను పెద్దఎత్తున విస్తరించాలని ప్రతిపాదిస్తుంది. ఇవన్నీ పేదలకు, దళితులకు నష్టదాయకమైన ప్రతిపాదనలే. విద్య కొనుగోలు చేయగలిగే వారికే నియత విద్య, కొనుగోలు చేయలేని వారికి (సు) దూరవిద్య అనే ఆలోచన ఈ ముసాయిదాలో స్పష్టంగా కన్పిస్తుంది. ఈ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి. విద్యార్థుల డిమాండ్ మేరకు ప్రభుత్వ రంగంలో క్రొత్తగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు స్థాపించి దూరవిద్య పద్ధతిని పరిమితంగానే ఉపయోగించాలి.

**భాషా విషయం** : మాతృభాష మాధ్యమం అన్నింటికంటే ఉన్నతమైనదని అంగీకరిస్తూనే ప్రజలు అడుగుతున్నారు కాబట్టి 6వ తరగతి నుంచి ఆంగ్ల మాధ్యమాన్నే అమలు జరపాలని ప్రతిపాదిస్తుంది. 5వ తరగతి వరకు కూడా ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కోరుకుంటే మాతృభాష లేదా ప్రాంతీయ భాషామాధ్యమాలు అమలు చేయవచ్చని 'ఉదారం'గా వెసులుబాటు కల్పించింది. పార్లమెంట్‌లో తీర్మానం చేసి, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలన్నింటిలో మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని చట్టం చేస్తే ఎవరూ ఆంగ్ల మాధ్యమాన్ని అడగరు. ఆంగ్లాన్ని 1వ తరగతి నుంచి సమర్ధవంతంగా బోధిస్తే ఆంగ్లమాధ్యమంలో చదివిన దానికంటే ఆంగ్లం బాగా వస్తుంది. ప్రభుత్వం ముందుగా ఆంగ్లభాష బానిసత్వం నుంచి బయట పడాలి. అలాగే ఈ ముసాయిదా సంస్కృతం అన్ని భాషల అభివృద్ధికి సహాయం చేసిందని ప్రకటిస్తుంది. ఇది చరిత్ర విరుద్ధమైన విషయం. సంస్కృత అధిపత్యకాలంలో ప్రజల భాషలు అణగారిపోయాయి అన్నది వాస్తవం. ఈ ముసాయిదా ఇటు ఆంగ్లాన్ని అటు సంస్కృతాన్ని ముందుకు తీసుకు వచ్చి ప్రజల భాషలకు గోరికడుతుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదలను వెనుక్కు తీసుకోవాలి. మాతృభాషా మాధ్యమాన్ని అత్యున్నత స్థాయి వరకు అమలు చేయాలి. ఆంగ్లాన్ని సమర్ధవంతంగా బోధించాలి. సంస్కృతాన్ని విశ్వ విద్యాలయ పరిధిలో పరిశోధన ప్రయోజనాలకై కొనసాగించాలి.

**కాషాయీకరణ** : ప్రతిపాదనలలో అన్నింటికంటే ప్రమాదకరమైనది పూలదండలో దారంలో సాగిన కాషాయ భావజాలం. ఈ ముసాయిదా ఆచరణాత్మక సందర్భాలలో ప్రజాస్వామిక లౌకిక విలువల గురించి మాత్రమే మాట్లాడలేదు. సాంప్రదాయ సంస్కృతి గురించి మాట్లాడింది. భారత దేశం సహస్రాబ్దాలుగా అనేక భాషల, సంస్కృతుల సమాహారంగా ఉంది. అలాగే పాలకవర్గాల సంస్కృతి ఆదిపత్య స్థితిలో ఉన్నా ప్రజల ప్రత్యామ్నాయ సంస్కృతి ప్రత్యేక పాయగా ప్రతి చారిత్రక దశలోనూ కొనసాగుతూ వచ్చింది. పాలక మరియు ప్రజల సంస్కృతుల మధ్య ఘర్షణ కూడా ఉంటూ వచ్చింది. పాలకవర్గాల సంస్కృతిలో ప్రజల ఆనందాలు, కష్టాలు ఏనాడూ ప్రతిఫలించలేదు. ప్రతిదేశంలో వలెనే, భారత సాంస్కృతిక సాంప్రదాయంలో ఇంత వైవిధ్యం, ఇంత వైరుధ్యం ఉండగా ఈ ముసాయిదా భారత సాంస్కృతిక సాంప్రదాయం ఒక అఖండమైనదిగా భావిస్తుంది. అదలా ఉండగా భారతదేశంలో దళితులకు, గిరిజనులకు సకల వృత్తులవారికి, మొత్తం స్త్రీలకు సహస్రాబ్దాల తరబడి విద్య నిరాకరించబడిందన్న కఠిన వాస్తవాన్ని ముసాయిదా మరుగుపరిచింది. గతంలో విద్యావిధానం మహా ఉన్నత మైనదనే భావనను ఈ ముసాయిదా కల్పిస్తుది. భారత సంస్కృతిలో కొంత ఉదార భావజాలంగల బౌద్ధం, జైనం, చార్వాకం వంటి ఆలోచన ధోరణుల ఉనికిని భక్తి ఉద్యమం ప్రచారం చేసిన ఉదార భావజాలాన్ని ఈ ముసాయిదా గుర్తించదు. పారశీ సాహిత్యం పాత్రను గుర్తించదు. చరిత్రను వక్రీకరించిన ఈ ముసాయిదా వర్తమానంలో ఉన్న అసమానతలను పరిష్కరించడానికి, అవసరమైన చర్యల విషయమై దృష్టిపెట్టలేదు. కుల, మత, లింగ, భాషా ఆధిపత్య వాదాలపై ఆధారపడిన ఈ ముసాయిదా కాషాయభావజాలానికి పెద్ద పీట వేసింది. భారత రాజ్యాంగాన్ని చిన్నచూపు చూసింది. ఆ కారణం గానే ఈ ముసాయిదాను ప్రభుత్వం పూర్తిగా వెనక్కి తీసుకొని, భారత రాజ్యాంగ విలువలపై ఆధారపడ్డ ఒక శాస్త్రీయ, లౌకిక, ప్రజాస్వామిక విద్యావిధానాన్ని రూపొందించాలి.


## అక్టోబర్ 15 గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే



# ఆరోగ్యం మీ చేతుల్లో!

**ఆ**టలు ఆడిన తరువాత లేదా తరగతి గదిలో బోధన విన్నాక, టాయిలెట్‌కు వెళ్లొచ్చాక.... చేతులు కడుక్కుంటాం, నిజమే. కానీ దాని వల్ల పెద్దగా ఫలితం ఉండదు. ఎందుకంటే తొంభై శాతం సూక్ష్మ క్రిములు నీళ్లతో వదిలిపోవు. సబ్బు పెట్టి శుభ్రంగా కడుక్కోవాల్సిందే. అప్పుడే మనం, మన చేతులు ఆరోగ్యంగా వుంటాయి. అందుకే ప్రపంచ ఆరోగ్య సంస్థలు చిన్ననాటి నుండి చిన్నారులకు ఇలాంటి మంచి అలవాటును, ఆ చిన్న అలవాటును జీవితంలో భాగం చేసుకుంటే సగానికి సగం అనారోగ్యాలు తగ్గుతాయి. అవి ప్రచారం చేస్తున్నాయి. అయిదేళ్లలోపు చిన్నారుల మరణానికి ప్రధాన కారణం... అతిసారం, న్యూమోనియా సమస్యలే. వాటివల్ల ప్రపంచ వ్యాప్తంగా 30 లక్షలకు పైగా చిన్నారులు తొలి పుట్టిన రోజు కూడా జరుపుకోకుండానే చనిపోతున్నారని అంచనా.

చేతుల్ని శుభ్రంగా సబ్బుతో కడుక్కునే అలవాటు పెద్దలు, పిల్లలు పాటిస్తే సగం అతిసార మరణాలు, మూడింట ఓ వంతు న్యూమోనియా సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ చవకైన పద్ధతితో చాలా అంటురోగాలకు దూరంగా ఉండవచ్చని యునెస్కో చెబుతుంది. కొన్ని చర్మ సమస్యల్ని అడ్డుకోవడానికి సబ్బే మంచి మందు. నేత్ర సంబంధ వ్యాధులనుంచీ దూరంగా ఉండొచ్చు.



జి.సి. మధుసూదన రావు
నెల్లూరు జిల్లా

### మొదటిసారి !

ఐక్యరాజ్య సమితి 2008 సంవత్సరాన్ని ప్రపంచ పారిశుద్ధ్య సంవత్సరంగా ప్రకటించింది. ఇందులో భాగంగానే సాధ్యమైనంతవరకు ప్రపంచ ప్రజలందరికి పరిశుభ్రతపై అవగాహన కల్పించి చైతన్యపరచి వ్యాధులనుండి ప్రజలను, చిన్నారులను దూరం చేయడానికి ప్రభుత్వాలు, సేవా సంస్థలు మరియు ప్రైవేట్ సంస్థలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది.

ఫలితంగా 2008 అక్టోబర్ 15 నుండి ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, సేవా సంస్థలు చేతుల పరిశుభ్రతలో భాగంగా ప్రజలను చైతన్యపరుస్తున్నాయి. మొదట్లో 70 దేశాల ప్రజలు ఇందులో ఉత్సాహంగా పాల్గొన్నారు. మన దేశంలో 100మిలియన్ విద్యార్థులకు 2008లో అవగాహన కల్గించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత క్రికెటర్ సచిన్ అతని సహచర బృందం భాగస్వాములు కావడం విశేషం. ఇలా యేటా 200 మిలియన్ ప్రజలు, పిల్లలు చేతుల పరిశుభ్రత దినోత్సవంలో పాల్గొంటూ ఇతరులను చైతన్యపరుస్తున్నారు. కెన్యాలో ఈ విషయమై ఓ బృందం సర్వేచేస్తే సమ వయస్సుగల పిల్లలు ఇతర విద్యార్థులను బాగా ప్రభావితం చేసినట్లు తెలిసింది. అందుకే విద్యార్థికి పాఠశాల స్థాయినుంచే చేతుల పరిశుభ్రత పట్ల అవగాహన నిత్యం కలిగించిన యెడల తాను ఆరోగ్యవంతునిగా విద్యలో మరింత రాణించడానికి అవకాశం వుంటుందని తెలుస్తుంది. ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం చేతుల శుభ్రతకై సబ్బు వాడటం, చేతుల పరిశుభ్రత వలన కలిగే ప్రయోజనాలు వివరించడం. 2014లో ఈ దినోత్సవ నిర్వహణ ద్వారా పరిశుభ్రత ద్వారా 'ఎబోల'పై విజయం సాధించవచ్చునని ప్రచారం చేయడం జరిగింది.

### చేతులను ఎప్పుడు కడగాలి...

భోజనానికి ముందు ఆ తరువాత, భోజనం తయారు చేయుటకు ముందు, తరువాత, పిల్లలకి డయపర్స్, ప్యాడ్స్ మార్చి తరువాత, జంతువులను తాకిన తరువాత, వాటి వ్యర్థ పదార్థా లను ముట్టిన తరువాత, మరుగు దొడ్డి, బాత్ రూమ్స్‌కి వెళ్ళిన తరువాత, ముక్కు నుండి జలుబు చీదినప్పుడు, చేతిలో దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు.

గాయాలు కడిగే ముందు, తరువాత, ఆటలు ఆడిన తరువాత, మాంసం, చేపలు, పౌల్ట్రీ ఉత్పత్తులను పట్టుకొనిన తరువాత. డబ్బులను లెక్కపెట్టే ముందు, తరువాత, చెత్తను మురికి వాటిని తాకిన తరువాత, ఇంటికి వచ్చినప్పుడు.

### చేతులను ఎలా కడగాలి :

చేతులను ముందు తడిపి సబ్బును అరిచేతులకు, మణికట్టు, వ్రేళ్ళ మధ్యలో పూయవలెను. 15-20 సెకన్లు రెండు చేతులను కలిపి రుద్దవలెను. శుభ్రమైన నీటితో చేతులను కడిగేటటప్పుడు కుళాయికి, నీళ్ళట్యాంకు గోడను, బకెట్‌ను, లేదా వాష్‌బేసిన్‌కు వ్రేళ్ళు తగలకుండా జాగ్రత్త వహించాలి. ఎందుకంటే కంటికి కనిపించని హాని కలిగించే క్రిములు వాటిపై వుండే ప్రమాదం వుంది. కడిగిన తరువాత శుభ్రమైన గుడ్డతో చేతులను రుద్దాలి.

### ఉపాధ్యాయులు శ్రమించాలి :

విద్యార్థుల ఆరోగ్యమే తమ ఆరోగ్యంగా భావించి ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో చేతులు, కాళ్ళు శుభ్రంగా కడుగుకొనేటట్లు విద్యార్థులను చైతన్యపరచాలి. తాను గమనించి విద్యార్థులు అలా చేసిన తరువాతే వారు భోజనం చేసేటట్లు చూడాలి. విద్యార్థుల చేతుల పరిశుభ్రతకై అవసరమైన నీటిని, సబ్బును అందుబాటులో ఉంచాలి. ఇందుకై వంటవారి సహాయం, గ్రామ ప్రజల సహకారం తీసుకోవాలి. దేశంలో అక్టోబర్ 15, 2014న మధ్యప్రదేశ్‌లోని 1,276,425 విద్యార్థులు గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ దే లో భాగస్వాములు కావడంతో వారికి ఈ విషయమై గిన్నిస్ రికార్డులో చోటు దక్కింది. ఇప్పటికీ అక్కడి విద్యా సంస్థల్లో చేతుల పరిశుభ్రత అంశం రోజువారి తప్పనిసరి కార్యక్రమంగా కొనసాగుతుండటం విశేషం. ఈ విషయంలో మన నవ్యాంధ్ర కూడా ముందు నిలవాలని విద్యార్థుల, ప్రజల ఆరోగ్యం చేతుల పరిశుభ్రతపైనే ఎక్కువగా అధారపడి వుందని మనందరం గ్రహించాలి. నాడే అందరూ హ్యాపీ... హ్యాండ్ వాషింగ్ దేకు సార్థకత.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవాలి

## ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లకు యుటియఫ్ విజ్ఞప్తి

శాసనమండలిలో 2 ఉపాధ్యాయ, 3 గ్రాడ్యుయేట్ నియోజక వర్గాలకు మార్చి 2017లో ఎన్నికలు జరగనున్నాయి.
**ఉపాధ్యాయ నియోజకవర్గాలు :** 1. ప్రకాశం – నెల్లూరు – చిత్తూరు, 2. కడప – అనంతపురం – కర్నూలు
**గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలు :** 1. ప్రకాశం – నెల్లూరు – చిత్తూరు, 2.కడప–అనంతపురం–కర్నూలు
3. శ్రీకాకుళం–విజయనగరం– విశాఖపట్నం

ఈ నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదు ది.01.10.2016 నుండి జరుగుతున్నది. అర్హతగల ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) విజ్ఞప్తి చేస్తున్నది. దరఖాస్తు ఫారాలు ఆయా జిల్లాల యుటియఫ్ కార్యాలయాలు, బాధ్యులవద్ద లభిస్తాయి. ఆన్‌లైన్‌లో కూడ దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ క్రింది పేర్కొన్న సూచనలు పాటిస్తూ దరఖాస్తు ఫారాలు వెంటనే మీ మండలంలోని సంబంధిత అధికారులకు అందజేయండి.

**ఉపాధ్యాయ :**

1. పాత ఓటర్ల లిస్టు రద్దయ్యింది. అందరూ కొత్తగా నమోదు కావాలి.
2. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన (Specified) మన రాష్ట్రంలోని హైస్కూల్, అంతకంటే పై స్థాయి విద్యా సంస్థల్లో పని చేస్తుండాలి.
3. 1.11.2016కు ముందటి ఆరు సంవత్సరాల్లో కనీసం మూడు సంవత్సరాలు పై సంస్థల్లో వరుసగా గానీ, విడిగా గానీ పని చేసి వుండాలి. ఈ అర్హతవుండి పదవీ విరమణ చేసిన వారికి కూడా ఓటు హక్కు వుంటుంది. కేడర్‌తో, విద్యార్హతతో నిమిత్తం లేదు.
4. నియోజకవర్గ పరిధిలో నివాసం వుండాలి. శాసన సభ ఎన్నికల ఓటర్ల జాబితాలో పేరు ఉంటే ఆ వివరాలు ఇవ్వాలి. EPIC కార్డు వుంటే ఆ వివరాలు కూడా ఇవ్వాలి. కానీ ఇది తప్పనిసరి కాదు. పనిచేస్తున్న ప్రదేశంగాక నివాసమే ఓటు హక్కుకు ప్రాతిపదిక. నివాసం ఆధారంగానే పోలింగ్ బూత్ నిర్ణయింప బడుతుంది.
5. దరఖాస్తులో ఫోటో తప్పనిసరి.
6. టీచర్లు, గ్రాడ్యుయేట్లు అయితే పట్టభద్రుల ఓటు హక్కు కూడా ఉంటుంది.
7. ఒక విద్యా సంస్థలోని ఓటర్ల దరఖాస్తులన్నీ ఆ సంస్థ అధికారి ద్వారా ఓటర్ల నమోదు అధికారికి పంపవచ్చు. సంస్థ అధికారి నుంచి సర్వీసు ధృవీకరణ పత్రం జతపరచాలి.
8. నమోదు చేయించుకొన్న తర్వాత రసీదు జాగ్రత్త పరుచుకోవాలి.
9. కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు కూడా అర్హులే. పార్ట్‌టైం టీచర్లకు లెక్చరర్లకు ఓటు హక్కు లేదు.
10. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొనేవారు ceoandhra.nic.in వెబ్‌సైట్‌నందు e-registrationcouncil-form19 లోకి వెళ్ళి నమోదు కావాలి. ఫోటో, సర్టిఫికెట్ స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. పోస్టు ద్వారా కూడా దరఖాస్తు పంపుకోవచ్చు.
11. అందరు MROలు, MPDOలు, MEO లు మున్సిపల్ కమీషనర్లు ఓటర్లు నమోదు అధికార్లుగా వుంటారు.

**SMS Alert**


**చందాదారులకు విజ్ఞప్తి :** ఐక్యఉపాధ్యాయ పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబర్ పోస్టుకార్డు / ఇ–మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతి నెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు అవుతుంది. వెంటనే మీకు మెసేజ్ ఆటో జనరేట్ అయి మీ మొబైల్‌కి మెసేజ్ వస్తుంది. పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥ / 10 సం॥ / ఏజెన్సీ ఏదనే వివరం కూడా తెలుపగలరు. **– సంపాదకవర్గం**

**పట్టభద్రులు :**

1. గత ఓటర్ల లిస్టు రద్దయ్యింది. అందరూ కొత్తగా నమోదు చేసుకోవాలి.
2. భారత దేశంలోని ఏ విశ్వ విద్యాలయం ఇచ్చిన డిగ్రీ, డిప్లొమా లేదా వీటితో సమానమైన విద్యార్హతలున్న వారందరూ ఓటర్లుగా అర్హులు.
3. 1.11.2016కు కనీసం 3 సం॥లు ముందు డిగ్రీ పొంది వుండాలి. అంటే 1.11.2013కు ముందు డిగ్రీ పొందిన వారే అర్హులు. విద్యార్హతను పరీక్షా ఫలితాలు ప్రకటించిన నాటినుంచీ లెక్కిస్తారు.
4. నియోజకవర్గంలో నివాసం వుండాలి. శాసనసభ నియోజక వర్గంలో ఓటరుగా ఉంటే ఆ వివరాలు ఇవ్వాలి. కానీ ఇది తప్పనిసరికాదు.
5. దరఖాస్తుతో 'ఫోటో' తప్పనిసరి.
6. ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల్లో, ప్రభుత్వ కార్పొరేషన్లలో పనిచేస్తున్న వారు తమ సంస్థ అధికారి ద్వారా ధృవీకరణ పత్రం జతపరచి, సంస్థలోని వారందరి దరఖాస్తులు ఒకేసారి ఎన్నికల ఓటర్ల నమోదు అధికారికి పంపవచ్చు. వీరు డిగ్రీ సర్టిఫికేట్ల జిరాక్సు కాపీలు జతపరచనక్కరలేదు. అధికారికి గెజిటెడ్ హోదా వుండాలి.
7. డాక్టర్లు, ఆడిటర్లు, లాయర్లు, ఇంజనీర్లు తదితర ప్రొఫెషనర్లు రిజిష్టర్ ఆఫ్ మెడికల్ ప్రాక్టీస్, రూల్స్ ఆఫ్ అడ్వకేట్స్, రిజిష్టర్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్, రిజిష్టర్ ఆఫ్ ఇంజనీర్స్ తదితరాల ద్వారా తమ అర్హతను ధృవీకరింప చేసుకోవచ్చు.
8. ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న వారు, ఇతరులు (విద్యార్థులు, నిరుద్యోగులు మొ॥) డిగ్రీ సర్టిఫికేట్ జిరాక్సు కాపీని నోటరీ చేతగానీ, గజిటెడ్ అధికారి చేతగానీ అటెస్టు చేయించి దరఖాస్తుకు జతపరచాలి. వీరు వ్యక్తిగతంగా ఓటర్ల నమోదు అధికారికి దరఖాస్తు అందించి రసీదు పొందాలి. ఈ అధికారికి ఒరిజినల్ సర్టిఫికేట్ చూపించాల్సి వుంటుంది.
9. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొనేవారు **ceoandhra.nic.in** వెబ్‌సైట్‌నందు **e-registrationcouncil-form18** లోకి వెళ్లి నమోదు కావాలి. ఫోటో, అటెస్టు చేయబడిన సర్టిఫికెట్ స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి.
10. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తులు మొత్తం(bulk)గా సమర్పించే వీలులేదు. వ్యక్తిగతంగా తమ దరఖాస్తును మాత్రమే సమర్పించాలి. ఒక కుటుంబంలోని (ఒకే అడ్రసుగల) ఒకే ఇంటిలోని ఓటర్ల దరఖాస్తులన్ని ఆ కుటుంబ సభ్యుడొకరు నమోదు అధికారికి ఇచ్చి రసీదులు పొందవచ్చు.
11. అందరు MROలు, MPDOలు, MEO లు మున్సిపల్ కమీషనర్లు ఓటర్లు నమోదు అధికార్లుగా వుంటారు.
12. రాజకీయ పార్టీలు, ప్రజాసంస్థలు, సంఘాలు, అపార్టుమెంట్ అభివృద్ధి కమిటీలు దరఖాస్తులు సేకరించి సమర్పించే వీలులేదు.

## ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి

# విఠపు బాలసుబ్రహ్మణ్యం



**పుట్టిన తేది :** 30.06.1950
**పుట్టిన ఊరు :** మాముదూరు చేజర్ల (మం), నెల్లూరు జిల్లా
**విద్యార్హతలు :**
విద్వాన్, ఎంఏ (తెలుగు), టిపిటి, రాష్ట్ర భాషా ప్రవీణ (హిందీ)

**సర్వీసు :** 1971-79 గ్రేడ్-2 తెలుగు పండిట్, 1979-86 గ్రేడ్-1 తెలుగు పండిట్, 1986-2005 జూనియర్ లెక్చరర్ (తెలుగు), 2005-2006 లెక్చరర్, 2006 డిసెంబర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విడవలూరు నుండి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ.

2007 ఏప్రిల్‌లో ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్ట భద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా ఎన్నిక.

2011 ఏప్రిల్‌లో ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా ఎన్నికైనారు. ప్రస్తుతం పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్‌గా కొనసాగుతున్నారు.

**ఉద్యమ బాధ్యతలు :** 1977-90 యుటియఫ్ ఆత్మకూరు సమితి శాఖ ఉపాధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి, జిల్లా ప్రధానకార్యదర్శి, ఐక్య ఉపాధ్యాయ సంపాదకుడు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారు.

నెల్లూరు జిల్లా పెన్షనర్ల సంఘం గౌరవాధ్యక్షునిగా, ఆం.ప్ర. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా ఉన్నారు.


**1990-2010 :** జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి, విద్యా విభాగం కన్వీనర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కమిటీ సభ్యులు (ప్రస్తుతం) 1995-2008 వరకు ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్ (ఏఐపిఎస్ ఎన్) సంయుక్త కార్యదర్శి, ఉపాధ్యాయుల బదిలీలకు కౌన్సిలింగ్ విధానం సాధించడంలోను, అక్షరాస్యతా ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమాలలో క్రియాశీలక నాయకత్వ పాత్ర.

**ప్రత్యేకతలు :** రచయిత, వక్త, కవి, ప్రముఖ విద్యావేత్త. విద్యా రంగం పుస్తకాలు 100కు పైగా రచించారు.

చదువు పత్రిక, చదువు వెలుగు పత్రికలకు ఎడిటర్‌గా పనిచేశారు. బీహార్ రాష్ట్ర విద్యారంగ సలహాదారునిగా 2016 మార్చి వరకు ఉన్నారు. నేషనల్ లిటరసీ మిషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గతంలో పనిచేశారు.

## ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి

# యండపల్లి శ్రీనివాసులురెడ్డి



**పుట్టిన తేది :** 01.03.1958
**పుట్టిన ఊరు :** యండపల్లి వారి పల్లె చినగొట్టిగల్లు(మం), చిత్తూరు జిల్లా
**విద్యార్హతలు :** ఎంఎస్‌సి,యంఇడి

**సర్వీసు:**

1988 ఫిబ్రవరిలో స్పెషల్ టీచర్‌గా నియామకం. 1988 డిసెంబర్‌లో ఎస్‌జిటిగా విలీనం. 2000 మేలో ఎస్ఏ (బిఎస్) గా పదోన్నతి. 2010 డిసెంబర్ 31న స్వచ్ఛంద ఉద్యోగ విరమణ.

**ఉద్యమ బాధ్యతలు :**

1991 పులిచర్ల మండల యుటియఫ్ అధ్యక్షుడు.

1993 చిత్తూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, అసోసియేట్ అధ్యక్షులు.

2001-2008 జిల్లా ప్రధానకార్యదర్శి.


2008 నుండి రాష్ట్ర కార్యదర్శి. జెఏసి, జాక్టో తదితర ఐక్య ఉద్యమాలకు నాయకత్వం. జెవివి, కాంట్రాక్ట్ లెక్చరర్లు, కంప్యూటర్ టీచర్లు, ఎల్ఐసి, బ్యాంకు తదితర ఉద్యోగ, కార్మిక, విద్యార్థి, యువజన ప్రజా సంఘాలతో సాన్నిహిత్యం.

2011 మార్చిలో ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా ఎన్నికై పిడిఎఫ్ బృందంలో సభ్యునిగా వున్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల పోరాట సాధన సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా ఉన్నారు.

కడప - కర్నూలు - అనంతపురం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి

# డా॥ ఎం.గేయానంద్



**పుట్టిన తేది :** 29.10.1961
**పుట్టిన ఊరు :** అనంతపురం
**విద్యార్హతలు :** ఎంబిబిఎస్

**సర్వీసు :**

అనంతపురంలో ప్రజా వైద్యశాల నిర్వహిస్తూ పేద, మధ్య తరగతి వర్గాలకు చౌకగా వైద్యం. శాస్త్రీయ ఆలోచన పెంపొందించడం కోసం వివిధ కార్యక్రమాలు.

**ఉద్యమ బాధ్యతలు :**

విద్యార్థి దశలో – కర్నూలు మెడికల్ కళాశాల హాస్టల్ జనరల్ సెక్రటరీ.

ఢిల్లీలో నిర్వహించిన జన విజ్ఞాన యాత్ర సన్నాహక సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ నుండి ప్రాతినిధ్యం.

గతంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులుగా, ప్రస్తుతం జెవివి రాష్ట్ర ఆరోగ్య విభాగం కన్వీనర్‌గా, జెవివి నాయకునిగా ఉపాధ్యాయులు, యువజనులు, విద్యార్థులు, కాంట్రాక్ట్ లెక్చరర్లు, కంప్యూటర్ టీచర్లు, ఎల్ఐసి, బ్యాంకు తదితర ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విద్యార్థి, యువజన ప్రజా సంఘాలతో సాన్నిహిత్యం.

జనస్వాస్థ్య అభియాన్ రాష్ట్ర కన్వీనర్‌గా, సారా వ్యతిరేక ఉద్యమం, సాక్షరతా ఉద్యమం, దళిత సంఘీభావ ఉద్యమం, ప్రజారోగ్య ఉద్యమాల్లో చురుకైన పాత్ర వహించారు.

2011 మార్చిలో కడప – కర్నూలు – అనంతపురం గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా ఎన్నికై పిడిఎఫ్ బృందంలో సభ్యునిగా వున్నారు.


రాయలసీమ అభివృద్ధి వేదిక కన్వీనర్‌గా, రాయలసీమ ప్రాంతంలో అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు.

**ప్రత్యేకతలు :**

పత్రికా రచయిత, సమాజాభివృద్ధి అంశాలపై విశ్లేషకులు, రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక అధ్యయనం, వైద్యం ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ప్రత్యక్ష పోరాటాలు.

శ్రీకాకుళం - విజయనగరం - విశాఖ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి

# ఎ.అజశర్మ



**పుట్టిన తేది :** 1954
**పుట్టిన ఊరు:** సీతారాంపురం, నాతవరం(మం), నర్సీపట్నం తాలూకా,విశాఖపట్నం జిల్లా.
**విద్యార్హతలు:** 5వ తరగతి వరకు స్వగ్రామంలోనే, 6 నుండి ఇంటర్మీడియేట్ వరకు నర్సీపట్నం. బిఎస్‌సి అనకాపల్లి (ఎ.ఎం.ఎ.ఎల్.కాలేజి), ఎంఎస్‌సి (ఆంధ్రాయూనివర్శిటీ, విశాఖ), 1979లో జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి)లో ఉద్యోగం.2014లో ఉద్యోగ విరమణ

**ఉద్యమ బాధ్యత :**

ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి. ఎల్.ఐ.సి యూనియన్ జాయింట్ సెక్రటరీగా. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, ఉద్యోగుల, ఉపాధ్యాయుల, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

ఆంధ్రాయూనివర్సిటీ ఉద్యోగుల, విద్యార్థుల ఉద్యమాలకు, పోస్టల్ టెలికాం, విద్యుత్, మెడికల్, రక్షణ రంగం, బ్యాంకింగ్‌రంగం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యమాలకు మరియు పలు కార్మిక సంఘాలకు సన్నిహితంగా సహకారం తోడ్పాటునందించారు. అంగన్‌వాడీ కార్మికుల సమస్యపై నిరవధిక నిరాహారదీక్ష చేసారు.

2000 విద్యుత్ ఉద్యమంలో, ఆర్.టి.సి పరిరక్షణ ఉద్యమాల్లో, స్టీల్‌ప్లాంట్, బి.హెచ్.పి.వి, షిప్‌యార్డు, హెచ్.పి.సి.ఎల్ తదితర ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కోసం జరిగిన ఉద్యమాలు చురుకైన పాత్ర పోషించారు.

కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రంకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు.

ఉద్దానం కిడ్నీ వ్యాధి సమస్య పరిష్కారానికై అనేక కార్యక్రమాలు చేపట్టారు.

# నాణ్యమైన విద్య... ప్రతి విద్యార్థి హక్కు



నాణ్యమైన విద్యను అందరికీ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, నాణ్యమైన విద్యను పొందడం ప్రతి విద్యార్థి హక్కు అని ఆల్ ఇండియా పీపుల్స్ నెట్‌వర్క్ (కేరళ) విద్యా విభాగం కన్వీనర్ డాక్టర్ సి.రామకృష్ణన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రతిపాదించిన జాతీయ విద్యా విధానం–2016 ముసాయిదాపై విద్యా వికాస వేదిక, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సదస్సును విజయవాడలోని మాంటిస్సోరి కళాశాలలో సెప్టెంబర్ 25న నిర్వహించారు. సదస్సులో డా॥ సి.రామకృష్ణన్ మాట్లాడుతూ విద్య అనేది ప్రజా వస్తువుగా ఉండాలే తప్ప ప్రైవేటు వస్తువుగా ఉండకూడదన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. అయితే ప్రాథమిక పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయుడే ఉంటే నాణ్యత ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. నిరక్షరాస్యతను అరికట్టేందుకు, నాణ్యమైన విద్యను అందించేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటనేవి ముసాయిదాలో పేర్కొనలేదన్నారు. విద్యాహక్కు చట్టం వచ్చాక దేశంలో లక్షా 50వేల పాఠశాలలు మూతపడ్డాయని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆర్‌పి పట్నాయక్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య పరీక్షల ద్వారా రాదని, బోధించడం ద్వారానే వస్తుందన్నారు. ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆర్థికాభి వృద్ధిలో రెండవ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్, విద్యాభివృద్ధిలో మాత్రం 25వ స్థానంలో ఉందన్నారు. జాతీయ విద్యా విధానంలో పొందుపర్చిన అంశాలు తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

విద్యావికాస వేదిక కన్వీనర్ డా॥ ఎస్ఆర్ పరిమి మాట్లాడుతూ ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ముసాయిదాలో విద్యార్థులను రెండు స్థాయిలుగా విభజించడం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ రావు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం – జాతీయ లక్ష్యాల రూప కల్పనలో విఫలమైందన్నారు. మాజీ ఎమ్మెల్సీ ప్రొ॥ కె.నాగేశ్వర్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో అనేక ఉన్నత విద్యా సంస్థలున్నా నాణ్యమైన విద్యను అందిస్తున్నవి కొన్ని మాత్రమేనన్నారు. ఉన్నత విద్యా వ్యవస్థ తీరుతెన్నులు, ముసాయిదాలోని అంశాలను వివరించారు.

ఈ సదస్సులో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డిలతోపాటు వివిధ అధ్యాపక, ఉపాధ్యాయ, విద్యార్థి ప్రజాసంఘాల నాయకులు, పలువురు విద్యాభిమానులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.




**ఐక్య ఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు**

| | | |
|---|---|---|
| **విడి పత్రిక** | - | ₹ 15.00 |
| **సంవత్సరం చందా** | - | ₹ 150.00 |
| **అర్ధ దశాబ్ది (5 సం॥లు)** | - | ₹ 650.00 |
| **దశాబ్ది చందా (10 సం॥లు)** | - | ₹ 1250.00 |

**ఐక్య ఉపాధ్యాయలో ప్రకటనల రేట్లు**

| | | |
|---|---|---|
| **4వ కవర్ పేజీ (కలర్)** | - | ₹ 30,000 |
| **2వ కవర్ పేజీ (కలర్)** | - | ₹ 20,000 |
| **3వ కవర్ పేజీ (కలర్)** | - | ₹ 20,000 |
| **లోపలి పేజీ (బ్లాక్ & వైట్)** | - | ₹ 10,000 |
| **లోపలి పేజీ (బ్లాక్ & వైట్)ఆప్షనల్** | - | ₹ 11,000 |


**పిడిఎఫ్ అభ్యర్థులకు యుటియఫ్ మద్దతు**

**రాష్ట్ర కార్యవర్గం తీర్మానం**

2017 మార్చిలో జరగనున్న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తూ రాష్ట్ర యుటియఫ్ కార్యవర్గం తీర్మానం చేసింది. అక్టోబర్ 2న యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగినది.

చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల ఉపా ధ్యాయ నియోజకవర్గ అభ్యర్థిగా ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం. కడప, కర్నూలు, అనంతపురం గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్సీ డా॥ ఎం.గేయానంద్. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా ఎ.అజశర్మలు పిడిఎఫ్ అభ్యర్థులుగా ఉన్నారు.

వీరి అభ్యర్థిత్వానికి యుటియఫ్ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగినది. నియోజకవర్గాలలో ఓటర్ల నమోదు చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

# కార్పొరేట్‌కి అనుకూలంగా జాతీయ విద్యా విధానం

## ఫ్యాప్టో రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13న విజయవాడలోని యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ప్రతిపాదించిన జాతీయ విద్యా విధానం-2016 ముసాయిదాపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

రౌండ్‌టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించిన ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి మాట్లాడుతూ "జాతీయ విద్యా విధానం - ముసాయిదా" విద్యారంగం కార్పొరేటీకరణ, కేంద్రీకరణకు దారితీసే విధంగా ఉందన్నారు. దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దే విద్యారంగానికి ప్రభుత్వాలు కేటాయించాల్సిన బడ్జెట్ గురించి ముసాయిదాలో ఎక్కడా ప్రస్తావించక పోవడంలోనే కేంద్రానికి చిత్తశుద్ధిలేదని తెలుస్తోందన్నారు.

ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ **రమేష్ పట్నాయక్** మాట్లాడుతూ ప్రీప్రైమరీ తరగతులు నిర్వహణకు ప్రత్యేక శిక్షణగల టీచర్లను నియమించాలని అన్నారు. 4 లక్షలమంది పిల్లలు బడిబయట ఉంటే పాఠశాలలు మూసివేయడం సరైందికాదని అన్నారు. ముసాయిదాలో ప్రైవేట్ విద్యను నియంత్రించే ప్రతిపాదనలు లేవన్నారు. సామాజిక న్యాయం కొరవడిందన్నారు. రిజర్వేషన్ గురించి ప్రస్తావన లేదని విమర్శించారు.

ఎస్‌టియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి **సిహెచ్ జోసఫ్ సుధీర్‌బాబు** మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం వచ్చి ఐదేండ్లు గడిచినా అమలు చేయకుండా మరో జాతీయ విధానం తెచ్చారని విమర్శించారు.

ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి **పాండురంగ వరప్రసాద్** మాట్లాడుతూ ముసాయిదాలోని అంశాలు పరస్పర వైరుధ్యంగా ఉన్నాయని అందరికీ సమానమైన విద్య ఇవ్వాలని అన్నారు.

**ప్రముఖ విద్యావేత్త పరిమి** మాట్లాడుతూ బాలల హక్కుల రక్షణ అంటూనే వారి నెత్తిన విదేశీ భాషలు రుద్దుతున్నారని, ముసాయిదాలో విధానాలు ప్రశ్నించలేని పౌరుల్ని తయారుచేసేలా ఉన్నాయన్నారు.

డిటిఎఫ్ అధ్యక్షులు **పి.కృష్ణయ్య** మాట్లాడుతూ ప్రభుత్వ కామన్ స్కూల్ విద్యావిధానం తేవాలన్నారు. మాతృభాషలో విద్యను బోధించాలన్నారు.

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం** చర్చలో పాల్గొంటూ ముసాయిదా "మేక్ ఇన్ ఇండియా' స్కిల్ ఇండియాకి అనుగుణంగా ఉందన్నారు. విద్యార్థుల విజ్ఞానం గురించి కాకుండా కార్పొరేటీకరణతో పాటు కాషాయీకరణ కూడ అంతర్లీనంగా ఉందన్నారు.

ఉన్నత విద్య పరిరక్షణ కమిటీ నాయకులు **పి.రాజగోపాల్ బాబు** మాట్లాడుతూ యుజిసి లాంటి సంస్థల్ని నిర్వీర్యం చేసి, ప్రైవేట్ యూనివర్శిటీల బిల్లుతో విదేశీ యూనివర్శిటీలు రావడం మన ఉన్నత విద్యారంగానికి తీవ్ర నష్టం అన్నారు.

ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ **జి.హృదయరాజు** మాట్లాడుతూ జాతీయ విద్యా విధానంలో ముసాయిదా విద్యార్థుల మధ్య అంతరాలు పెంచేదిగా ఉందన్నారు. శాస్త్రీయమైన విద్యా విధానం కోసం ఫ్యాప్టో పోరాటం చేస్తుందన్నారు.

స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ నాయకులు **జి.శౌరిరాయులు** మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలతో పాటు తగినంత మంది టీచర్లను కేటాయించాలన్నారు.

పిఇటిల అసోసియేషన్ అధ్యక్షులు **జి.కరీముల్లా రావు** మాట్లాడుతూ విద్యార్థుల వికాసానికి ఆటలు చాలా అవసరమని ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల్ని నియమించాలని, ఆట వస్తువులు, ఆట స్థలం కేటాయించాలన్నారు.

స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు **మహేష్** మాట్లాడుతూ ముసాయిదాలో ఇప్పటివరకు ఉన్న స్కాలర్‌షిప్ విధానాన్ని మార్చుతున్నారని దీనివల్ల ఉన్నత విద్య పేద విద్యార్థులకు దూరం అవుతుందని అన్నారు. హాస్టల్స్ మూత విరమించు కోవాలన్నారు.

గవర్నమెంట్ కాలేజి లెక్చరర్స్ సంఘాల నాయకులు **భాస్కరరావు** మాట్లాడుతూ కాలేజీల్లో బయోమెట్రిక్ విధానం వల్ల కార్పొరేట్ కాలేజీలు లాభ పడుతున్నాయని అన్నారు.

పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు **రవిచంద్ర** మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు పెరిగేలా విద్య వుండాలన్నారు.

జిసిటిఏ నాయకులు **కోటేశ్వరరావు** మాట్లాడుతూ కార్పొరేట్ కాలేజీల్లో ఉన్న దోపిడీని ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్ సంఘం అధ్యక్షులు **బిజె గాంధీ** మాట్లాడుతూ రెగ్యులర్ పోస్టుల్లో కాంట్రాక్టు వారితో పని చేయించుకోంటున్నారని విమర్శించారు.

జాతీయ విద్యా విధానం - 2016 ముసాయిదాలపై విస్తృత ప్రచారం చేయాలని ఉపాధ్యాయ, అధ్యాపక విద్యార్థి సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు ఆన్‌లైన్‌లో తమ అభిప్రాయాలు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖకు సెప్టెంబర్ 30లోగా పంపాలని ఫ్యాప్టో పిలుపునిచ్చింది.

**ప్రధాన అంశాలు :**

1. ప్రీ ప్రైమరీ విద్య ప్రత్యేక టీచర్లతో నిర్వహించాలి.
2. బాలల హక్కుల రక్షణ కల్పించాలి.
3. సార్వత్రిక విద్య బాధ్యత ప్రభుత్వానిదే. ఓపెన్ స్కూల్సు, కెజిబివిలు ఏర్పాటు కంటే రెగ్యులర్ పాఠశాలలు, కాలేజీలు ఏర్పాటు చేయాలి.
4. అభ్యసన ఫలితాల కోసం డిటెన్షన్ విధానం సరైంది కాదు. నాన్ డిటెన్షన్ కొనసాగాలి.
5. విద్యార్థుల్లో అంతరాలు సృష్టించే రెండు రకాల పరీక్షలు విధానం విరమించుకోవాలి.
6. ముసాయిదాలో రిజర్వేషన్ల గురించి ప్రస్తావన లేదు. దీనివల్ల సామాజిక న్యాయం కొరవడుతుంది.
6. ఉపాధ్యాయ శిక్షణ సంస్థల్ని సక్రమంగా నిర్వహించాలి. ఉపాధ్యాయుల సామర్థ్యాల మెరుగుకై వృత్యాంతర శిక్షణ ఇవ్వాలి.
7. పాఠశాల విద్య వరకు మాతృభాషలో నిర్వహించాలి.
8. మధ్యాహ్న భోజన పథకం కేంద్రీకృతం చేయరాదు.
9. పాఠశాలల విలీనం, మూసివేయడం విరమించుకోవాలి.
10. ఉన్నత విద్యలో ప్రైవేటీకరణ అరికట్టాలి.
11. రెగ్యులర్ విద్యను, కాలేజీలను కొనసాగించాలి.
12. విద్యారంగానికి జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించాలి.

# స్కూల్ కాంప్లెక్సు మరియు ఎంఆర్‌సి గ్రాంట్సు వినియోగము - మార్గదర్శకాలు

2016–17 విద్యా సంవత్సరానికి మండల వనరుల కేంద్రం (ఎంఆర్‌సి) మరియు పాఠశాల సముదాయం (స్కూల్ కాంప్లెక్స్)కు గ్రాంట్సు విడుదల చేస్తూ సర్వశిక్ష అభియాన్, ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్‌సి నం.2607/ఎస్ఎస్ఏ/ఏపి/ఎ9/2015; తేది.26.08.2016న ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలోని అన్ని మండల వనరుల కేంద్రాలు (ఎంఆర్‌సి)కు ఒక్కొక్క కేంద్రానికి రూ.80,000/–లు మరియు పాఠశాల సముదాయాలకు (స్కూల్ కాంప్లెక్స్)లకు రూ.22,000/–లు కేటాయించారు. ఈ గ్రాంట్స్ ఉత్తర్వులలో వివరించిన మార్గదర్శకాల మేరకు మండల విద్యాశాఖాధికారులు, పాఠశాల సముదాయం ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వినియోగించవలసివున్నది. ఈ మార్గ దర్శకాల గురించి సవివరంగా తెలుసుకుందాము.

1. **ఎంఆర్‌సి గ్రాంటు, ట్రావెలింగ్ అలవెన్సు మరియు కంటింజెన్సీ వివరాలు :**

| | | | |
|---|---|---|---|
| 1. | ఇంటర్నెట్ వినియోగమునకు నెలకు రూ.1000/–లు చొప్పున | రూ. | 12,000 |
| 2. | మండల విద్యాశాఖాధికారి సెల్‌ఫోన్ వినియోగమునకు నెలకు రూ.750/–లు చొప్పున | రూ. | 9,000 |
| 3. | విద్యుత్ చార్జీలు నెలకు రూ.750/–లు చొప్పున | రూ. | 9,000 |
| 4. | స్టేషనరీ,జిరాక్స్,పోస్టేజి,కార్యాలయ నిర్వహణ | రూ. | 8,500 |
| 5. | నెలవారీ ప్రధానోపాధ్యాయుల సమావేశాల టీ ఖర్చులు (రూ.300×9 నెలలు) | రూ. | 3,600 |
| 6. | టీవి, కంప్యూటర్, ఫర్నీచర్ రిపెయిర్స్ మరియు ఎంఆర్‌సికి సున్నము వేయించుటకు | రూ. | 5,000 |
| 7. | మంచినీటి సౌకర్యం | రూ. | 6,400 |
| 8. | మరుగుదొడ్ల నిర్వహణ మరియు ఎంఇఓలకు ఎఫ్‌టిఏ | రూ. | 6,000 |
| 9. | ఎంఇఓలు 15 రోజులు టూరు నిర్వహణ (రూ.750 × 10 నెలలు) (టూరు డైరి మరియు విజిట్ రిపోర్టులు ఆధారంగా) | రూ. | 7,500 |
| 10. | ఎంఆర్‌సి సిబ్బంది ట్రావెలింగ్ అలవెన్సు | రూ. | 13,000 |
| | **మొత్తం** | **రూ.** | **80,000** |

**పైన పేర్కొన్న మొత్తముల వినియోగమునకు సాధారణ మార్గదర్శకాలు...**

- అన్నిరకాల గ్రాంట్లు అమలు పథకము మేరకు వినియోగించాలి.
- ఎంఆర్‌సి గ్రాంటు మినహా అన్ని రకాల గ్రాంట్లు 'పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ' తీర్మానము మేరకు వినియోగించాలి. సదరు తీర్మానాలు రికార్డు నిర్వహించాలి.
- స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసి) నిధుల వినియోగంపై సోషల్ ఆడిట్ నిర్వహించాలి.
- ఖర్చు మరియు మిగులు నోటీస్ బోర్డులో ప్రదర్శించాలి.
- ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించే ఎస్ఎంసి మీటింగ్‌లలో నిధుల వినియోగము గురించి చర్చించాలి.
- అన్ని రకాల చెల్లింపులకు క్యాష్‌బుక్ మరియు ఓచర్సు నిర్వహించాలి.
- ఎంఆర్‌సి స్థాయిలో మండల విద్యాశాఖాధికారి (ఎంఇఓ), స్కూల్ కాంప్లెక్సు స్థాయిలో స్కూల్ కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు మరియు జాయింట్ సెక్రటరీలు బాధ్యులు.
- ప్రతినెల అవసరాల మేరకు స్కూల్ కాంప్లెక్సు మరియు ఎంఆర్‌సి గ్రాంట్సు డ్రా చేయాలి.
- డైట్, జిల్లా ప్రాజెక్టు అధికారి సిబ్బంది, మండల విద్యాశాఖాధికారి నిధుల వినియోగాల్ని పర్యవేక్షించి, అకడమిక్ గైడెన్స్ రిజిష్టరులో నమోదు చేయాలి.
- జిల్లా ప్రాజెక్టు మరియు రాష్ట్ర ప్రాజెక్టు అధికారికి విజిట్ రిపోర్టు అందజేయాలి.
- రాష్ట్ర స్థాయి పరిశీలకులు స్కూల్ కాంప్లెక్సు పాఠశాలలు, ఎంఆర్‌సిలు సందర్శించి నిధుల వినియోగం పరిశీలించి తగిన సూచనలు, చర్యలు చేపడతారు.



**ఎన్.కుమార్‌రాజా**
ఐక్యఉపాధ్యాయ
ప్రధానసంపాదకులు

1. **స్కూలు కాంప్లెక్సు గ్రాంట్ వివరాలు :**

| | | | |
|---|---|---|---|
| 1. | కంటింజెన్సీ గ్రాంట్ | రూ. | 10,000 |
| 2. | టిఏ గ్రాంట్ (రూ.500 × 10 నెలలు) | రూ. | 5,000 |
| 3. | టిఎల్ఎం గ్రాంట్ | రూ. | 7,000 |
| | మొత్తం | రూ. | 22,000 |

**(ఏ) స్కూల్ కాంప్లెక్సు గ్రాంట్ క్రిందగల కంటిజెన్సీ గ్రాంట్‌ను ఈ క్రింది వానికి వినియోగించాలి.**

- రిఫరెన్సు పుస్తకాలు కొనుగోలుకు
- విద్యా సంబంధమైన సిడిల కొనుగోలుకు
- కాంప్లెక్సు సమావేశాలలో పాల్గొను ఉపాధ్యాయులకు టీఈ మరియు రిఫ్రెష్‌మెంట్స్ కొరకు
- జిరాక్సు మరియు పోస్టేజికి
- కాంప్లెక్సు మీటింగ్ నిర్వహణకు

**(బి) టిఏ గ్రాంటును**

- స్కూలు కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు పాఠశాలలు సందర్శించుటకు నెలకు రూ.500/–లు రవాణా ఖర్చుకు వినియోగించాలి. (ప్రతినెల కనీసం కొన్ని పాఠశాలలు సందర్శించి, సందర్శన నివేదికలు జిల్లా ప్రాజెక్టు అధికారి మరియు జిల్లా విద్యాశాఖాధికారికి పంపాలి.
- ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశాలకు వినియోగించాలి.
- పాఠశాలల పర్యవేక్షణకు వినియోగించాలి.

**(సి) టిఎల్ఎం గ్రాంటును**

- స్కూలు కాంప్లెక్సు సమావేశాలకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారు చేయుటకు కావలసిన సామాగ్రి కొనుగోలుకు వినియోగించాలి.
- శాశ్వత టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కొనుగోలుకు వినియోగించాలి.
- కాంప్లెక్సు సమావేశాలకు అవసరమైన సామాగ్రి కొనుగోలుకు వినియోగించాలి.

మండల విద్యాశాఖాధికారులు, స్కూల్ కాంప్లెక్సు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పై అంశాలు అవగాహన చేసుకొని, ఉత్తర్వులలోని మార్గదర్శకాల మేరకు నిధులు వినియోగించుకొని పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి దోహదపడతారని ఆశిద్దాము.




# టీచరమ్మ

సరోజ టీచర్ ఆరోజు ఐదవ తరగతిలోకి వెళ్ళింది. పిల్లలతో ఒక అబద్ధం చెప్పింది. "నేను మిమ్మల్ని అందరినీ సమానంగా ప్రేమిస్తాను" అని. అది అబద్ధం ఎందు కంటే ఆ తరగతి మూడో వరసలో ఉన్న మహేశ్ తీరు ఆమెకు నచ్చడం లేదు. ఏడాదిగా అతడిని గమనిస్తోంది. అతడు మిగిలిన పిల్లల్లా ఆటల్లో పాల్గొనడం లేదు, డ్రెస్ సరిగా వేసు కోవడం లేదు. దీంతో ఆమెకు అతడంటే సదభిప్రాయం కలగలేదు.

కాలం గడిచిపోసాగింది. అతడి పేపర్స్‌లో ఆమె ఎర్ర సిరా గుర్తులు పెరిగిపోసాగాయి. మార్కులు తక్కువగా పడుతున్నాయి. అతడు మిగిలిన పిల్లలతో కలవలేక పోవడమూ గమనించింది.

పిల్లల గురించి టీచర్ సీసీఈ కుమ్యులేటివ్ రికార్డు రాయాలి. అందరి రికార్డులూ రాసేసినా ఎందుకో ఆమెకు మహేష్ రికార్డు రాయాలనిపించక ఆలస్యం చేసింది. వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్నాయి. మహేష్ వివరాలు నమోదుచేయాలి.

ఒకరోజు అతడి రికార్డు ముందరేసుకుని తిరగేయసాగింది. పేజీలు తిప్పిన కొద్దీ ఆమె అంతరంగంలో అలజడి మొదలవసాగింది. అతడి ఒకటవ తరగతి అభ్యసనం తీరుపై అప్పటి టీచర్ ఇలా రాసింది. "మహేష్ చాలా తెలివైన కుర్రాడు. అందరితో కలిసిపోతాడు. అతడితో అందరూ చాలాస్నేహంగా ఉంటారు. ఇంటిపని నీట్‌గా చేస్తాడు. బ్రిలియంట్ బాయ్".

రెండో తరగతి టీచర్ రిపోర్ట్ "మహేశ్ ఎక్సలెంట్ కుర్రాడు. కానీ ఈ మధ్య అతడి తల్లికి వచ్చిన జబ్బు వలన అతడు కుటుంబంలో ఇబ్బంది పడుతున్నట్టున్నాడు''. మూడో తరగతి టీచర్ రిపోర్ట్ "మహేష్‌ది చాలా కష్టపడేతత్వం. చదువులో బాగానే ఉన్నాడు కానీ అతడి తల్లి మరణం అతడిని కుంగతీసింది. అతడి తండ్రి అతడిని పట్టించుకోవడం లేదు. అది అతడిపై విపరీతమైన ప్రభావం చూప వచ్చు".

నాల్గో తరగతి టీచర్ రిపోర్ట్ "మహేష్ చదువులో వెనుకబడి పోయాడు. అతను ఫ్రెండ్స్‌తో కలవక ఒంటరిగా ఉంటున్నాడు. క్లాస్‌లో నిద్రపోతున్నాడు. అతడు ఒక సమస్యాత్మక పిల్లవాడు కాబోతున్నాడు."

సరోజ టీచర్‌కి సమస్య అర్థమైంది. ఇన్నాళ్ళూ తను మహేష్ గురించి తెలుసుకోనందుకు బాధపడింది. అంతలోనే టీచర్స్‌డే వచ్చింది. ఏర్పాట్లలో సరోజ తలమునకలైంది. మహేష్‌ని సానుభూతితో చూడడం తప్ప ఏమి చెయ్యాలో ఆమెకు తోచలేదు.

టీచర్స్ డే రోజు అందరు పిల్లలూ టీచర్‌కి కానుకలు ఇస్తున్నారు. అందమైన రంగుకాగితాలతో చుట్టిన విలువైన కానుకలు ఇవ్వసాగారు. ఇంటికి సరుకులు తెచ్చిన పేపర్‌బ్యాగ్‌లో ఏదో పెట్టి తెచ్చి ఇచ్చాడు మహేష్. ఆ బ్యాగ్ సగం చిరిగి ఉంది. అందులో ఒక సహజరాళ్ళ నెక్లెస్ ఉంది. అందులో సగం ఊడిపోయాయి.

పిల్లలు అందరు అది చూసి ఎగతాళిగా నవ్వుతున్నారు. సరోజ వారిని కసిరి ఆ నెక్లెస్ మెడలో వేసుకుంది. "చాలా బాగుంది" అని మహేష్‌తో అంది.

ఆమెకు దూరంగా నిల్చున్న మహేష్ "మీరు ఈ రోజు మా అమ్మలా కనిపిస్తున్నారు" అన్నాడు.

అందరు పిల్లలూ వెళ్ళిపోయారు. అయినా సరోజ టీచర్ మాత్రం క్లాసును వదలలేక పోయింది. క్లాసులో కూర్చుని గంటసేపు ఏడ్చింది. ఆ రోజు నుండి ఆమె మహేష్ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం మొదలుపెట్టింది. మహేష్‌లో మార్పు చాలా త్వరగా వచ్చింది. ఆమె ప్రోత్సహిస్తున్న కొద్దీ చురుకుగా తయారయ్యాడు. ఆ సంవత్సరం తరగతి ఫస్ట్‌గా వచ్చాడు.

ఆ తర్వాత అతను సెకండరీ స్కూల్‌కి పోయాడు. ఇక్కడితో అయిపోలేదు.

మరుసటి సంవత్సరం ఆమెకు ఉత్తరం వచ్చింది. అందులో "ప్రాథమిక విద్యాభ్యాసంలోనాకు నచ్చిన ఉపాధ్యాయిని మీరు" అది ఆ ఉత్తరం సారాంశం.

మరో నాలుగేళ్లకు వచ్చిన ఉత్తరంలో "నేను సెకండరీ విద్యలో జిల్లా స్థాయిలో ర్యాంక్ సాధించాను. అయినా ఇప్పటికీ మీరే నా ఫేవరెట్ టీచర్". మరో రెండేళ్లకు ఇంకో ఉత్తరం "నేను ఇపుడు చదువు విషయంలో కష్టపడుతున్నాను. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా చదువు కొనసాగిస్తున్నాను. ఇప్పటికీ ఎప్పటికీ మీరే నా ఫేవరెట్ టీచర్".

ఇంకో నాలుగు సంవత్సరాలు గడిచాయి. ఇంకో ఉత్తరం "డిగ్రీ తర్వాత ఇంకో నాలుగు సంవత్సరాలు చదవాలి అనుకున్నాను. చదివాను. సాధించాను. ఇదంతా మీ చలవే. మీరే నాకు ఫేవరెట్ టీచర్" ఈసారి అతడి ఉత్తరంలో చివరన సంతకం కింద మహేష్, ఎం.డి. అని సంతకం చేశాడు.

ఇంతటితో ఈ కథ అయిపోలేదు.

ఇంకో ఉత్తరం వచ్చింది.

"నేను ఒక అమ్మాయిని చూశాను పెళ్లి చేసుకుందామని అనుకుంటున్నాను. మా అమ్మగారు లేని సంగతి మీకు తెలిసిందే. నాన్న గారు కూడా రెండు సంవత్సరాల క్రితం చనిపోయారు. వివాహంలో పెళ్ళికొడుకు తల్లిస్థానంలో మీరుండాలని నా కోరిక".

సరోజ పెళ్ళికి వెళ్ళేటపుడు మహేష్ ఐదవ తరగతిలో బహూకరించిన నెక్లెస్ ధరించింది. అందులో సగం రాళ్ళు ఊడిపోయాయి. ఆ పెళ్ళి రోజు మహేష్‌కి వాళ్ళ అమ్మ కనిపించి ఉంటుంది.

(మనం ఎలాంటి వారమో, మన ప్రభావం ఎవరి మీద ఎలా పడుతుందో ఊహించలేము. అందుకని మిత్రులారా! కొన్నేళ్ళపాటు మనచుట్టే ఉంటూ.. మనముందే ఎదుగుతున్న పిల్లల గురించి నాలుగు మాటలు రాసిపెట్టండి. వారి శక్తియుక్తులు నమోదు చేయండి. ఎదుటి వ్యక్తిచరిత్రను సమగ్రంగా గమనించండి. అవగాహనకు రండి. ప్రేమగా ఉండండి. ప్రేమను పంచండి.)

**మిత్రులారా!**

సిసిఇ పద్ధతిలో విద్యార్థుల స్థాయిని అంచనావేయడం ద్వారా విద్యార్థి సమగ్ర ఎదుగుదలకు ఎట్లా సహకరిస్తుందో పై కథ స్పష్టం చేస్తుంది. అది శాస్త్రీయమైన పద్ధతిఅని, ప్రారంభంలో కఠినంగా ఉన్నప్పటికిని సమయం అధికంగా ఖర్చవుతుందని అనిపించినా ముందు ముందు సానుకూల ఫలితాలు వస్తాయని, ఉపాధ్యాయ, విద్యార్థి బంధం బలపడుతుందని ఇప్పుడు మనకు అనుభవంలో ఋజువు అవుతున్నది.

(వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక సౌజన్యంతో...)

# సదస్సులు - సమావేశాలు - స్టడీ సర్కిల్స్

**శ్రీకాకుళం జిల్లా**



ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 27న జిల్లా, డివిజన్ కేంద్రాలలో జరిగే ధర్నాలను విజయవంతం చేసి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పిలుపునిచ్చారు.

సెప్టెంబర్ 13న శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో యుటియఫ్ జిల్లా కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహన రావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో గిరిధర్ ప్రసంగిస్తూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని, పిఆర్‌సి, డిఏ బకాయిలు చెల్లించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని, కనీస వేతనం కార్మికులకు అంద జేయాలని డిమాండ్ చేస్తూ జెఏసి చేస్తున్న పోరాటాలను ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వర్క్‌షాప్‌నకు హాజరైన రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు ప్రసంగిస్తూ యుటియఫ్ ఆవిర్భావ ఉద్యమ నేపథ్యాన్ని వివరించారు. అమరజీవులు చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డిల ఆశయాలను, ఆదర్శాలను కొనసాగించే విధంగా కార్యాచరణ కొనసాగించాలని పిలుపునిచ్చారు. జమా ఖర్చుల నిర్వహణ విషయమై సూచనలు చేస్తూ ఆర్థిక క్రమశిక్షణలో ఆదర్శనీయంగా వుండాలని కోరారు.

జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర మాట్లాడుతూ ప్రాథమిక శాఖలైన హైస్కూల్, స్కూల్ కాంప్లెక్స్ శాఖల నిర్మాణం, మండల, పట్టణ శాఖల కౌన్సిల్స్ నిర్మాణాలు అక్టోబర్ 15లోగా పూర్తి చేయాలని, ముందుగా జమా ఖర్చుల ఆడిట్ పూర్తి చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిశోర్ కుమార్ మాట్లాడుతూ ఐక్యఉపాధ్యాయ పత్రిక క్యాంపెయిన్ నిర్వహించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు మాట్లాడుతూ మహిళా కార్యకర్తలను పోరాటాలలో, సమావేశాలలో భాగస్వామ్యం చెయ్యాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు బమ్మిడి శ్రీరామమూర్తి, జిల్లా ఆడిట్ కన్వీనర్ ఎస్.మహేష్, జిల్లా కార్యదర్శి కె.చిన్నబాబు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కెవిడి ప్రసాద్, ఆరంగి శ్రీనివాస్, పి.బాబూ రావు, డి.భాస్కరరావు, మండల పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, ఆడిటర్లు హాజరు అయ్యారు.

**యుటియఫ్ కౌన్సిల్ సమావేశాలు విజయవంతం చేయండి**

**ఆఫీస్ బేరర్ల సమావేశం**

యుటియఫ్ మండల, పట్టణశాఖల నిర్మాణాలను కౌన్సిల్స్ నిర్వహించడం ద్వారా పూర్తి చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 30న యుటియఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో గిరిధర్ ప్రసంగిస్తూ కెజిబివిలలో పనిచేస్తున్న సిఆర్‌టిలను వెట్టిచాకిరికి గురిచేస్తూ అసంబద్ధమైన ఉత్తర్వులు జారీ చేస్తున్న జిసిడిఓ వైఖరి మార్చుకోవాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి రవీంద్ర మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమానికి యుటియఫ్ నాయకత్వాలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్ మాట్లాడుతూ మండల కౌన్సిల్ సమావేశాలకు ముందుగా యుటియఫ్ అక్కౌంట్స్ ఆడిట్ చేయించాలని కోరారు.

సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు కె.కామేశ్వరరావు, జిల్లా సహాధ్యక్షులు బి.శ్రీరామమూర్తి, ఎం.వాగ్దేవి, జిల్లా కోశాధికారి పి.అప్పారావు, జిల్లా కార్యదర్శులు పి.ధర్మారావు, కె.చిన్నబాబు, ఎల్.బాబురావు, కె.గౌరినాయుడు, ఎస్.మహేష్‌లు పాల్గొన్నారు.

**ఆమదాలవలస :**

**ఆఫీస్ బేరర్ల సమావేశం**



యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం ఆమదాలవలస పట్టణంలో లక్ష్మీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల అవరణలో సెప్టెంబర్ 11న జిల్లా సహాధ్యక్షులు బమ్మిడి శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ పిఆర్‌సి అరియర్లు, డిఏ బకాయిలు చెల్లించాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చెయ్యాలని డిమాండ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్యకార్యాచరణ సమితి (జెఏసి) పిలుపుమేరకు జిల్లా, డివిజన్, పాత తాలూకా కేంద్రాలలో జరిగే ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర మాట్లాడుతూ హైస్కూల్, స్కూల్ కాంప్లెక్స్ శాఖలు పట్టణ, మండల శాఖల కౌన్సిల్స్ నిర్మాణాన్ని అక్టోబర్ 15లోగా జిల్లా కౌన్సిల్‌ను నవంబర్ 15లోగా పూర్తి చేయాలని, కౌన్సిల్ సమావేశాలకు ముందుగా జమా ఖర్చులు ఆడిట్ నిర్వహించాలని, ఐక్యఉపాధ్యాయ పత్రిక క్యాంపెయిన్‌ను నిర్వహించాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.రామలక్ష్మి, జిల్లా కోశాధికారి పి.అప్పారావు, జిల్లా కార్యదర్శులు కె.చంద్రరావు, డి.ప్రకాశరావు, కె.వి.శ్రీరామమూర్తి, ఎల్.బాబురావు, బి.చిట్టిబాబు, ఎస్.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**రాజాం :**

### కార్పొరేట్ రంగాలకు కొమ్ముకాసిన ఆర్థిక సంస్కరణలు

రాజాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటియఫ్ రాజాం డివిజనల్ కార్యదర్శి పక్కి వాసు అధ్యక్షతన సెప్టెంబర్ 21న సదస్సు జరిగింది. “పాతికేళ్ళ ఆర్థిక సంస్కరణలు – అనుభవాలు – ఫలితాలు” అనే అంశంపై శ్రీకాకుళం జిల్లా సిఐటియు అధ్యక్షులు కె.శ్రీనివాస్ మాట్లా డుతూ ఆర్థిక సంస్కరణల అభివృద్ధి కొద్దిమందికే పరిమితమైందని, వ్యవసాయరంగం పూర్తిగా నష్టపోయిందని, ఉత్పత్తిరంగం, ఉపాధి రంగం క్షీణించాయని, విద్య, ఆరోగ్యరంగాలు కార్పొరేటీకరణ చెందా యని, దళితులు, గిరిజనులు, మైనార్టీలకు ఆర్థిక సంస్కరణలు ప్రయోజనం కల్గించలేదని అన్నారు. ముఖ్యంగా విద్యారంగం పూర్తిగా ప్రైవేట్‌వైపు పరుగులు తీస్తున్నదని, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే సం॥నికి 10వేల కోట్ల విద్యా వ్యాపారం జరుగుతున్నదని, సమాజానికి అవసర మైన వారిగా కాకుండా మార్కెట్ అవసరాలను తీర్చే విద్యార్థులు రూపొందుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు, రాష్ట్ర కౌన్సిలర్ పళ్ళ మురళి, జిల్లా కార్యదర్శి గిరడ చంద్రశేఖరరావు, జిల్లా ఆడిట్ సభ్యులు డి.భాస్కరరావులతోపాటు రేగడి, వంగర, రాజాం, సంతకవిటి, జి.సిగడాం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సిహెచ్.వైకుంఠ రావు, డోల కృష్ణారావు, జె.నీలయ్య, పి.సురేష్‌కుమార్, ఎం.కృష్ణ మూర్తి, ఆర్.ధర్మరాజు, ఆర్.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**విజయనగరం జిల్లా**

### చైతన్యాన్నినింపిన విజయనగరం జిల్లా అధ్యయన తరగతులు

విజయనగరం జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 10,11 తేదీల్లో జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన అధ్యయన తరగతులు జరిగాయి. రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి తరగతులను ప్రారంభిస్తూ అధ్యయన తరగతులు ఉద్యమ చైతన్యాన్ని పెంచేవిగా, సామాజిక అంశాలను నిరంతరం పరిశీలించేదానికి, ప్రస్తుతం విద్యారంగంలో జరుగుతున్న తాజా పరిణామాలను అర్థం చేసుకునేదానికి దోహదపడతాయని అన్నారు.

ముఖ్యవక్తగా వచ్చిన యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర పాఠ్యాంశాన్ని బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సాధించుకున్న విజయాలు అన్నీ ఉద్యమాల పోరాట ఫలితాలేనని అన్నారు. నేటి తరం ఉద్యమ చరిత్రను తెలుసుకోవాలన్నారు. ప్రతి మార్పును సామాజిక, ఆర్థిక, రాజకీయ కోణం నుండి చూడాలని అన్నారు. పాఠశాలల బలోపేతానికి మన సంఘం సభ్యులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఐక్య ఉపాధ్యాయ పత్రికా సంపాదకవర్గ సభ్యులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వర రావు సర్వీస్‌రూల్స్ పరిణామాలు, లీవ్‌రూల్స్, రోజువారీ వృత్తిపరంగా ఎదురయ్యే సమస్యలు గురించి వివరించారు.

11వ తేదీన విద్యారంగం – తాజా పరిణామాలు అనే అంశాన్ని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి బోధించారు. ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరిచే సంస్కరణలు, నూతన విద్యా విధానం వంటి అంశాలను వ్యతిరేకించాలని, సామర్థ్య పరీక్షలు, ఆన్‌లైన్ అప్‌లోడింగ్ వంటి అంశాలు బోధనకు ఆటంకంగా ఉన్నాయని అన్నారు. విద్యారంగంలో అన్ని మేనేజ్‌మెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి భవిష్యత్ కర్తవ్యాలైన స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని, పిఎఫ్, ఏపిజిఎల్ఐసిలు వడ్డీలతో సహా తాజాపరచాలని, మెడికల్ రీయింబర్స్ మెంట్ ఫైల్లు 15 రోజులులోపలే పరిష్కరించాలని, ప్రతినెలా పదోన్నతుల ప్రక్రియ నిర్వహించాలని, హెచ్ఆర్ఏ, ఎస్‌సిఏ వంటి అలవెన్సుల సమస్యలు పరిష్కరించాలని, సిపిఎస్ విధానం రద్దు చేయాలనే పోరాటం, మరో ప్రధానమైన కర్తవ్యంగా గల రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేసుకోవాలని భవిష్యత్ కార్యాచరణను వివరించారు. కర్తవ్యాలపై మండల నాయకులు చర్చలలో పాల్గొన్నారు.

ఈ క్లాసుల్లో రాష్ట్ర కార్యదర్శి డి.రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.కృష్ణారావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శివ వర్మ, జె.ఈశ్వరరావు, సహాధ్యక్షులు ఎస్.మురళీమోహన్, జి.నిర్మల, జిల్లా కార్యదర్శులు టి.రమేష్, జి.వెంకటనాయుడు, ఎ.సత్యశ్రీనివాస్, జి.వెంకటరావు, ఇ.రాములప్పుడు, ఎం.అప్పలనాయుడు, రమేష్‌పట్నాయక్, జి.పార్వతి, పి.లక్ష్మణరావు, పి.మధుసూదన రావు, వై.స్వామినాయుడు, వి.ప్రసన్న కుమార్‌లతో పాటు ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్.నాగరాజు, 38 శాఖల నుండి మండల, పట్టణ నాయకత్వాలు పాల్గొన్నారు.

### నూతన విద్యా విధానం-2016 ముసాయిదాపై సెమినార్

విజయనగరం జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సెప్టెంబర్ 8న గురజాడ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో జరిగిన సెమినార్‌లో ఎస్‌టిఎఫ్ఐ ఆలిండియా ఉపాధ్యక్షులు ఎన్. నారాయణ ప్రసంగించారు. ఈ ముసాయిదాలో అంశాలను పరిశీలించి నప్పుడు విస్తృత, నాణ్యత, నిపుణత, ఉద్యోగ సామర్థ్యం, పాఠ్యాంశాల రూపకల్పన, సాంకేతికత, ఉపాధ్యాయ వృత్తి అర్హత, బోధన సామర్థ్యం వంటివి భారతీయ విద్యావ్యవస్థకు పెనుసవాళ్లుగా ఉన్నాయని అన్నారు.

ప్రధానంగా కార్పొరేట్ శక్తుల చొరబాటుకు వీలుగా ఉందని, ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్‌పై ఎటువంటి స్పష్టత ఇవ్వలేదని, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పేరుతో కొన్ని అంశాలు ఉన్నాయన్నారు. డిటెన్షన్ విధానం 6వ తరగతి నుండి పెట్టాలనే నిర్ణయం, సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు గ్యారెంటీ లేని ప్రతిపాదనలు దేశంలో విద్యా వ్యవస్థను తిరోగమనంలో కి నెట్టబడుతుందని, దేశ ప్రజలు, మేధావులు, ఉపాధ్యాయుల యొక్క అభిప్రాయాలను తీసుకోవాలన్నారు.

అధ్యయన వేదిక ప్రతినిధి దివాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్‌లో అధ్యయన వేదిక కన్వీనర్ కె.శేషగిరి ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో నాగటి నారాయణ పర్యటన

సెప్టెంబర్ 8న జిల్లాలో సాలూరు ప్రాంతంలో కొత్తవలస, తోగాం, అంటివలస పాఠశాలలను సందర్శించారు. యుటియఫ్ బృందంతో పాఠశాలలను సందర్శించిన నాగటి నారాయణ... పాఠశాలలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి సర్వీస్ రూల్సు, పాఠశాలల మౌలిక వసతులు, వంటి అంశాలపై మాట్లాడారు. సమస్యలను, విద్యార్థుల మరణాలను

టీచర్లు వివరించారు. సిపిఎస్, నూతన విద్యా విధానం వంటి అంశాలను నారాయణగారు వివరించారు. ఆయనతో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, యుటియఫ్ నాయకులు వెంకటనాయుడు, కె.శ్రీనివాస్, జానకీరావు, జగదీష్, సీతయ్య, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం జిల్లా**

## విశాఖపట్నం జిల్లాలో రెండు రోజుల ఉద్యమ శిక్షణా తరగతులు

విశాఖపట్నం జిల్లా యుటిఎఫ్ ఉద్యమ శిక్షణా తరగతులు సెప్టెంబర్ 30, అక్టోబర్ 1వ తేదీల్లో నక్కపల్లిలో జరిగాయి. నక్కపల్లి మండల కమిటీ ఈ శిక్షణా తరగతులకు ఆతిథ్యమిచ్చింది. మొదటి రోజు ఉదయం సెషన్‌లో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు "సంఘనిర్మాణం–నిబంధనావళి–సంఘాన్ని నడిపించడం ఎలా?" అంశంపై బోధించారు. మధ్యాహ్నం సెషన్‌లో ఉత్తరాంధ్ర శాసన మండలి సభ్యులు ఎం.వి.ఎస్.శర్మ "రాజ్యాంగ స్ఫూర్తి–ప్రభుత్వాల తీరు" అంశంపై బోధించారు. రెండో రోజు మొదటి సెషన్‌లో ఉత్తరాంధ్ర అభివృద్ధివేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ "25 ఏళ్ల ఆర్థిక సంస్కరణల ప్రభావం" అంశంపై బోధించారు. మధ్యాహ్నం సెషన్‌లో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజుగారు "కార్యకర్తలు–పనివిధానం, నూతన విద్యా విధానం" అంశాలపై బోధించారు.

ఈ రెండు రోజుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో మందుగా నక్కపల్లి మండలం సీనియర్ నాయకులు, గౌరవాధ్యక్షులు ఎన్.నాగేశ్వర రావు యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి డి.రాము ప్రారంభోపన్యాసం చేశారు.జిల్లాలోని వివిధ మండలాల నుండి 186 మంది హాజరయ్యారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.కె.జాజులు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఎ.ఆర్.కె. ప్రసాద్ శిక్షణా తరగతుల నివేదికను, జిల్లాకార్యదర్శి ఎస్.నాగరాజు అర్హతల పత్రాల నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్.రామకొండారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు డి.నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి టి.అప్పారావు, జిల్లా కార్యదర్శులు జి.రాజబాబు, జాకీర్ ఆలి, సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎస్.పద్మ, రాష్ట్ర కౌన్సిలర్ నీలకంఠం, ఆడిట్ కమిటీ కన్వీనర్ జి.చిన్నబ్బాయి పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**రాజోలు :**

## ప్రత్యేక హోదా అంశంపై స్టడీ సర్కిల్స్

సెప్టెంబర్ 29, 30 తేదీలలో "ఆంధ్రప్రదేశ్ – ప్రత్యేక హోదా" అనే అంశంపై జిల్లాలో స్టడీ సర్కిల్స్ జరిగాయి. రాజోలులో జిల్లా కార్యదర్శి ఎన్.విశ్వనాథ్, పి.గన్నవరంలో జిల్లా కార్యదర్శి బేతినీడి శ్రీనివాసరావు, అమలాపురంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జివి రమణ, ముమ్మిడివరంలో జిల్లా కార్యదర్శి జె.సత్యనారాయణ, కొత్తపేటలో రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, మండపేటలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జివి రమణ, రామచంద్రపురంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె. సత్తిరాజు, పిఠాపురంలో జిల్లా కోశాధికారి కెవి ప్రసాద్ బాబు, అన్నవరంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, ఏలేశ్వరంలో జిల్లా కార్యదర్శి పి.నాగేశ్వరరావు, జగ్గంపేటలో జెవివి జిల్లా కోశాధికారి రవివర్మ, పెద్దాపురంలో జిల్లా కార్యదర్శి వి.చంద్రశేఖరరావు, కోరుకొండలో జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్, చింతూరులో జిల్లా కార్యదర్శి పి.కిష్టయ్యలు కార్యకర్తలకు ప్రత్యేక హోదా అవశ్యకతను వివరించారు.

## ప్రాంతీయ కార్యవర్గ సమావేశాలు

తూర్పుగోదావరి జిల్లాలోని ప్రాంతీయ కేంద్రాలు రంపచోడవరం, కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, పెద్దాపురం, రామచంద్రాపురం, తుని, చింతూరులలో ప్రాంతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాలలో జిల్లా, స్థానిక సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సమావేశాలలో రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, అసోసియేట్ అధ్యక్షులు జోగా అప్పారావు, ఎన్.అరుణకుమారి, జిల్లా కార్యదర్శులు ఇ.చైతన్య కిరణ్, చక్రవర్తి, ఎ.షరీఫ్, జె.సత్యన్నారాయణ, బి.శ్రీనివాసరావు, ఎన్. విశ్వనాథ్, ఎం.వెంకటేశ్వరరావు, వి.చంద్రశేఖర్, ఎంఆర్‌సి మోహన్, జి.అప్పలనాయుడు తదితరులు తమ ప్రాంతీయ కేంద్రాలలో పాల్గొని ప్రసంగించారు.

## ఉపాధ్యాయ దినోత్సవాలు

సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాలు ఘనంగా జరిగాయి.

**జగ్గంపేట :**

సెప్టెంబర్ 6న జగ్గంపేట సాయి బాలాజీ ఫంక్షన్ హాలునందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను జగ్గంపేట మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల శాఖ అధ్యక్షులు పివివి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు కె.ఈశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయిని జె. నాగవేణిలను సత్కరించారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి సభ్యులు జ్యోతుల నవీన్ కుమార్, ఎంపిపి గుడేల రాణి, వైస్ ఎంపిపి మారిశెట్టి భద్రం, ఏఎంఎస్ చైర్మన్ ఎస్‌వి అప్పలరాజు, యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, జిల్లా కార్యదర్శి పి.నాగేశ్వరరావు, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ ఎంవి సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

**రావులపాలెం :**

సెప్టెంబర్ 7న రావులపాలెం జిల్లా ప్రజాపరిషత్ బాలురున్నత పాఠశాలనందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను రావులపాలెం మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండలశాఖ అధ్యక్షులు కె.లక్ష్మీపతిరావు అధ్యక్షత వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని కె.నాగవేణి, మండల ఉత్తమ ఉపాధ్యాయులు వైవిఎస్ఎన్ బాలాజీలతో పాటుగా మండలంలో విద్యారంగంలో విశిష్ట సేవలు చేసిన ఆరుగురు ఉపాధ్యాయులు బిహెచ్ సాయిరామ్ (జిహెచ్ఎం), టిఎస్ఎన్ రెడ్డి (ఎస్ఏ), ఎ.గోపాలరాజు (పిడి), బి.చంద్రకాంత (పిఎస్‌హెచ్ఎం), పి.సురేష్ బాబు (ఎల్‌పి), కెఎల్ నాగేశ్వరరావు (ఎస్‌జిటి)లను సత్కరించారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎస్.జ్యోతిబసు, మండల విద్యాశాఖాధికారి సుబ్బరాజు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాధా కృష్ణమూర్తి, విశ్రాంత ఉపాధ్యాయులు కె.సత్యనారాయణ, శ్రీరామ చంద్రమూర్తి, బాపూజీ, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లు వైవిఎస్ఎన్ బాలాజీ, మండల శాఖ ప్రధానకార్యదర్శి ఎన్.డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**కోటనందూరు :**


సెప్టెంబర్ 7న మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కోటనందూరు మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల శాఖ

### జెఏసి డిమాండ్లపై సెప్టెంబర్ 13న చర్చిద్దాం - ఆర్థిక మంత్రి

ఏపిజెఏసి ప్రధాన డిమాండ్లపై వెంటనే చర్చించాలని సెప్టెంబర్ 7న ఆర్థికమంత్రిని పి.అశోక్‌బాబు, ఐ.వెంకటేశ్వరరావు, ఎ.విద్యాసాగర్ కలిసి తమ డిమాండ్లపై చర్చించాలని విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు 13వ తేదీన చర్చిద్దామని మంత్రి తెలిపారు. జెఏసి ప్రధాన డిమాండ్లు మంత్రికి వివరించడం జరిగింది.

### జెఏసి డిమాండ్లపై ఆర్థిక శాఖ అధికారులతో చర్చలు

ఏపిజెఏసి ప్రధాన డిమాండ్లపై సెప్టెంబర్ 12న స్టేట్ గెస్ట్‌హౌజ్ విజయవాడలో ఆర్థిక శాఖ అధికారులతో జెఏసి నేతలు చర్చించారు. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి అజేయకలాం, ఆర్థికశాఖ కార్యదర్శి ఎం.రవిచంద్రలకు జెఏసి డిమాండ్లను చైర్మన్ పి.అశోక్‌బాబు, సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు తదితరులు వివరించారు.



ఐ.వెంకటేశ్వరరావు
జెఏసి సెక్రటరీ జనరల్

వివిధ శాఖలలో 27,714 కాంట్రాక్ట్ ఉద్యోగుల నియామకాలు రకారకాలుగా జరిగాయని, సుప్రీంకోర్టు తీర్పుననుసరించి అడిషనల్ అడ్వకేట్ జనరల్ అభిప్రాయం ప్రకారం రెగ్యులరైజేషన్ చేయటం వీలుకాదని ఆర్థిక శాఖ కార్యదర్శి చెప్పుకొచ్చారు. సుప్రీంకోర్టు తీర్పులో ఉన్న వెసులుబాటు మేరకు రెగ్యులర్ నియామక పద్ధతిలో రిక్రూట్ అయినవారిని రెగ్యులర్ చేయాలని జెఏసి నేతలు స్పష్టం చేశారు. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ తీసుకొన్న నిర్ణయం మేరకు పార్ట్‌టైమ్ ఉద్యోగులకు రూ.8000/- పెంచుతూ వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఫుల్‌టైమ్ కంటింజెంట్ ఉద్యోగుల్లో 1300మంది రెగ్యులర్ చేయటానికి గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ తీసుకొన్న నిర్ణయం మేరకు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. కంట్రి బ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని, ఔట్‌సోర్సింగ్ విధానం రద్దు చేయాలని, హెచ్‌ఆర్‌ఏ పాలసీ నిర్ణయించాలని, రెగ్యులర్ పోస్టులో రెగ్యులర్ నియామకాలే చేయాలని నొక్కి చెప్పడం జరిగింది. పిఆర్‌సి అరియర్లు పిఎఫ్ ఖాతాకు జమ చేయాలన్నారు.

ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి అజేయకలాం మాట్లాడుతూ చర్చలు వివరాలు ఆర్థికమంత్రికి తెలియజేస్తామని, ఔట్‌సోర్సింగ్ విధానం ప్రభుత్వ పాలసీ అని, కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం కేంద్ర ప్రభుత్వ పాలసీ అని, కేంద్రం వలె గ్రాట్యుటీ చెల్లింపుకు ఉత్తర్వులు ఇస్తామని, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ లేదా నూతన పిఆర్‌సి ప్రకారం వేతనాలు చెల్లింపుపై వెంటనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

### జెఏసితో ఆర్థిక మంత్రి చర్చలు

వెలగపూడి సచివాలయంలో ఆర్థికమంత్రి ఛాంబర్‌లో సెప్టెంబర్ 20న యనమల రామకృష్ణుడు, పల్లె రఘునాథరెడ్డి, ఆర్థికశాఖ అధికారులతో జెఏసి నేతలు సమావేశమై డిమాండ్లపై చర్చించడం జరిగింది. అక్టోబర్ మొదటివారం నాటికి సమస్యల పరిష్కారానికి తగు నిర్ణయాలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. నూతన పెన్షన్ స్కీం నుండి వెనక్కురావాలని, ఉద్యోగుల, ప్రభుత్వ సొమ్ము షేర్‌మార్కెట్‌లో పెట్టడం, పెన్షన్ గ్యారంటీ లేకపోవడం ఎవరికి లాభకరమని, పాతపెన్షన్ పునరుద్ధరించాలని నొక్కిచెప్పడం జరిగింది. మరణించినవారికి కేంద్రంవలె గ్రాట్యూటీ చెల్లింపుకు ఉత్తర్వులిస్తామని, పెన్షన్ విధానంపై కేంద్రానికి లేఖ వ్రాస్తామని మంత్రి చెప్పుకొచ్చారు.

### ఇహెచ్‌ఎస్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం.

ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇహెచ్‌ఎస్) మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం అక్టోబర్ 1న హైదరాబాద్ జాన్‌భాగ్‌లో ఎన్‌టిఆర్ వైద్యసేవ ముఖ్యకార్యనిర్వహణాధికారి డా॥ఎ.రవిశంకర్ అధ్యక్షతన సమావేశ మైంది. ఇహెచ్‌ఎస్ స్కీమ్ ప్యాకేజీ రేట్లు, స్టీరింగ్ కమిటీ సమావేశానికి మేనేజ్‌మెంట్ కమిటీ ప్రతిపాదనలు ఎజెండాగా చర్చించడం జరిగింది.

మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు పి.అశోక్‌బాబు (ఎపిఎన్‌జిఓ), ఐ.వెంకటేశ్వరరావు (యుటియఫ్), బొప్పరాజు వెంకటేశ్వర్లు (రెవెన్యూ అసోసియేషన్), జె.సుధీర్‌బాబు (ఎస్‌టియు), ఎం.కమలాకరరావు (పిఆర్‌టియు), హృదయరాజు(ఎపిటియఫ్), వై.యోగేశ్వర్‌రెడ్డి (గెజిటెడ్), ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి (ఎపిఎన్‌జిఓ) పాల్గొన్నారు.

762 ప్రొసిజర్స్‌కి సంబంధించి ఎన్‌టిఆర్ వైద్యసేవ, ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ ఆస్పిటల్స్ అసోసియేషన్ (ఆషా) యాజమాన్యం ప్యాకేజీరేట్లు దాదాపు సమానంగా వున్నాయని, మిగిలిన ప్రొసిజర్స్‌లో కొన్ని ఆషా యాజ మాన్యం రూపొందించిన ప్యాకేజీరేట్లు అధికంగా వున్నాయని దీనిపై ఎన్‌టిఆర్ వైద్యసేవా యాజమాన్యం ఆషా యాజ మాన్యంతో చర్చించి ఫైనల్ చేయాలని మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు చెప్పారు.

ఇహెచ్‌ఎస్‌లో ఉద్యోగుల భార్యాభర్తలు, పెన్షనర్ల భార్యా భర్తలకు మహిళలకు 33, పురుషులకు 31 ప్రొసీజర్స్‌కు వయస్సుతో నిమిత్తం లేకుండా ఒకసారి మాస్టర్‌హెల్త్ చెకప్ ప్రత్యేక ప్యాకేజీగా చేయాలని మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఇది నెట్‌వర్క్ ఆసుపత్రులలోగానీ, డయాగ్నసిస్ సెంటర్లలోగాని చేయాలని చెప్పారు.

వీటితోపాటు ఎయిడెడ్, మోడల్‌స్కూల్స్, గురుకులాలు, గ్రంథా లయ, యూనివర్సిటీ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు కూడా హెల్త్‌కార్డులు వెంటనే మంజూరు చేయాలని, క్రానిక్ డిసీజస్‌కు నెట్‌వర్క్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందించాలని, బ్రాండెడ్ జనరిక్ మందులు ఉచితంగా సరఫరా చేయాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఎన్‌టిఆర్ వైద్యసేవ ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్‌కు ప్రస్తుత ఇహెచ్‌ఎస్ రేట్లు వర్తింప చేయాలని, డిప్యూటేషన్‌లో వున్న వారికి హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని మేనేజ్‌మెంట్ కమిటీ తరపున రూపొందించిన ఈ ప్రతిపాదనలు స్టీరింగ్ కమిటీ సమావేశాలలో చర్చించాలని నిర్ణయించారు.

### మోడల్ స్కూల్ సమస్యలపై డైరెక్టర్‌తో చర్చలు

మోడల్ స్కూళ్ళలో పొరుగుసేవల ద్వారా పనిచేసే ఫిజికల్ డైరెక్టర్ మరియు కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ కమ్ లైబ్రేరియన్‌లకు జి.ఓ.151 ప్రకారం వేతనాలను రు.17,500/- లుగా పెంచాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, ఎపిఎంఎస్‌టియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బోసుబాబులు విద్యాశాఖ కమీషనర్ కె.సంధ్యారాణిని సెప్టెంబర్ 26న కలిసి విజ్ఞప్తి చేయడమైనది. మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులకు మూడవ వార్షిక ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని, మోడల్‌స్కూల్స్‌లో వార్డెన్లను నియమించి హాస్టల్స్ వెంటనే ప్రారంభించాలని, 2015, జనవరి మరియు జూన్ రెండు విడుతల డి.ఎ.ను మంజూరు చేయాలని, విజువల్ హ్యాండిక్యాప్డ్ ఉపాధ్యాయు లకు రీడర్ అలవెన్సులు మంజూరు చేయాలని, గెస్ట్‌ఫ్యాకల్టీ ఉపాధ్యా యుల జీతాలు పెంచాలని, జీతనష్టపు సెలవులో ఉన్న ఉపాధ్యా యులకు వార్షిక ఇంక్రిమెంట్‌లను మంజూరు చేయాలని, పొరుగు సేవల జీతాలను ప్రతినెలా చెల్లించాలని కోరారు. వీటిపై వెంటనే తగు చర్యలకు ఫైల్స్ సిద్ధం చేయాలని అధికారులను కమీషనర్ ఆదేశించారు.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,
ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు
mail : ikyopadhyaya1975@gmail.com

ప్రశ్న : **నేను 2007 జులైలో 24 సం॥ల స్కేలు పొందాను. అప్పటికి నేను డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లు పాస్ కాలేదు. తదుపరి 2/2009లో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతి పొందాను. నేను 24 సం॥ల స్కేలు రద్దు చేసుకొనినచో ఎస్‌జిటి కేడర్‌లో 18 సం॥ల స్కేలు, ఎల్ఎఫ్ఎల్ కేడర్‌లో 6 సం॥ల స్కేలు పొందవచ్చా?**

**- చిరంజీవులు, ధనుపురం, శ్రీకాకుళం**

**జవాబు :** 6/12/18/24 సం॥ల స్కేళ్ళగా మార్పు చేయ బడిన ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం 1.2.2010 నుండి అమలులోకి వచ్చినది. మీరు 2009లోనే ప్రమోషన్ పొందినందున మీకు 18 సం॥ల స్కేలు వర్తించే అవకాశం లేదు.

ప్రశ్న : **నా భార్య 10వ తరగతి వరకు తెలంగాణాలో చదివారు, ఆమె ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లోకల్ సర్టిఫికెట్ పొందటం జరిగింది. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ఉద్యోగ నియామకాలలో ఆమెకు అర్హత ఉంటుందా?**

**- జె.మోహనరావు, తిరువూరు, కృష్ణా జిల్లా**

**జవాబు :** జిఓ ఎంఎస్ నం.133; తేది.13.06.2016 ప్రకారం తెలంగాణ నుండి జూన్ 2017 లోపు వచ్చే వారందరికీ ఆంధ్రప్రదేశ్ స్థానికత వర్తిస్తుంది. కావున మీ భార్య ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ఉద్యోగ నియా మకాలకు లోకల్ అభ్యర్థిగా అర్హులు అవుతారు.

ప్రశ్న : **నేను ఎఫ్ఏసి ప్రధానోపాధ్యాయునిగా రెండు సం॥లు పనిచేశాను. 3 నెలల కాలానికి ఎఫ్ఏసి అలవెన్స్ మా ఆర్‌జెడి మంజూరు చేశారు. మిగిలిన కాలానికి ఎఫ్ఏసి అలవెన్స్ కొరకు ఎవరికి దరఖాస్తు చేయాలి?**

**-కె.శేషు, గుంటూరు జిల్లా**

**జవాబు:** పాఠశాల విద్యా సంచాలకులకు దరఖాస్తు చేయండి.

ప్రశ్న : **నేను 20-08.2012న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందాను. నా అర్హతలు బిఎస్‌సి, టిటిసి ఈ అర్హతలతో నేను 6 సం॥లు, 12 సం॥ల స్కేళ్ళు పొందవచ్చా?**

**- కె.సుబ్రహ్మణ్యం, శంఖవరం (మం)**

**జవాబు :** మీరు క్రింది కేడర్‌లో 24 సం॥ల స్కేలు తీసుకోక పోతే ఎల్ఎఫ్ఎల్ కేడర్‌లో 6 సం॥ల స్కేలు పొంద వచ్చును. 12 సం॥లు పొందాలంటే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి పోస్టు అర్హతలు డిగ్రీ, బిఇడి డిపార్ట్‌మెంట్ టెస్టులు కలిగివుండాలి. క్రింది కేడర్‌లో 24 సం॥ల స్కేలు పొందివుంటే 6 సం॥ల, 12 స్కేళ్ళ కు అవకాశం లేదు.

ప్రశ్న : **నేను పాఠశాల విద్యా కమీషనర్ గారి అనుమతితో 02.05.2016 నుండి 10.08.2016 వరకు విదేశాలకు వెళ్ళటం జరిగింది. నేను వేసవి సెలవులను ప్రిఫిక్స్‌గా వాడుకొనే అవకాశం వుందా? తెలుపగలరు.**

**- వై.అనంతలక్ష్మి, గోకవరం**

**జవాబు :** ఆంధ్రప్రదేశ్ సెలవు నిబంధనలు రూల్ నం.12 మరియు డిపిఐ ఉత్తర్వులు ఆర్‌సి నం.1549/డి1/68; తేది.01.03.1968 ప్రకారము వేసవి సెలవులను ఇతర సెలవులతో (క్యాజువల్ సెలవు మినహా) కలిపి ప్రిఫిక్స్ చేసుకొనవచ్చును.

ప్రశ్న : **ఎస్‌జిటిల నుండి ఒకేరోజు పదోన్నతి పొందిన వేరు వేరు సబ్జెక్టుల ఉపాధ్యాయులలో ఎవరు సీనియర్ అవుతారు?**

**- ఎం.ఎల్.కె.వి. ప్రసాదరావు, గుడివాడ**
**- పి.పోతులూరయ్య, గుడిపాడు, కడప**

**జవాబు :** పాఠశాల విద్యా సంచాలకుల వారి ఉత్తర్వులు ఆర్‌సి నం.142/సి3-1/2011; తేది.11.08.2011 ప్రకారం ఒకేసారి పదోన్నతి పొందిన వారి విషయంలో ఫీడర్ కేటగిరీ సీనియార్టీ పరిగణన లోకి తీసుకో బడుతుంది. కాబట్టి సెకండరీగ్రేడ్ కేడర్‌లో సీనియార్టీ ప్రకారము ఎస్ఏ కేడర్‌లో సీనియార్టీ నిర్ణయించ బడుతుంది.

ప్రశ్న : **ఎయిడెడ్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా నేరుగా నియామకం పొందిన ఉపాధ్యాయునికి 45 సం॥ల వయస్సు నిండినది. ఆయన శాఖాపరమైన పరీక్షలు ఉత్తీర్ణత కాలేదు. 12 సం॥ల స్కేల్ పొందుటకు అర్హులేనా?**

**- బి.సీతారాం, కడప**

**జవాబు :** అర్హులే. జిఓ ఎంఎస్ నం.225; తేది.18.05.1999 ప్రకారం మొదటి ప్రమోషన్ స్కేలుకు 45 సం॥ల మినహాయింపు వర్తిస్తుంది. నేరుగా నియామకం పొందిన స్కూల్ అసిస్టెంట్‌కి 12 సం॥ల స్కేలు మొదటి ప్రమోషన్ స్కేలు అవుతుంది.

## పాఠకులకు గమనిక

ఇ–మెయిల్ (ikyopadhyaya1975@gmail.com) లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

అధ్యక్షులు కె.అచ్చియ్యనాయుడు అధ్యక్షత వహించారు. మండలంలో విద్యారంగంలో విశిష్ట సేవలు చేసిన ఐదుగురు ఉపాధ్యాయులు ఎస్. సన్యాసిదేవుళ్ళు, యం.భరతలక్ష్మి, ఎ.ఎర్రాపాత్రుడు, డి.వెంకటరమణ, జి.ప్రసన్నరాణిలను సత్కరించారు. మండలంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నూరు శాతం సాధించిన కోటనందూరు, అల్లిపూడి, పి.కొత్తాం, బొద్దవరం, చిన్నయ్యపాలెం ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కూడా సత్కరించారు. మండల ఉపాధ్యక్షులు గాడి రాజబాబు, ఎంపిటిసి పెంటకోట భాస్కర సత్యనారాయణ, ఎంపిడిఓ మధుసూదన్, ఎంఇఓ ఏవిఎస్ శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.ఎర్రాపాత్రుడు, మండల శాఖ ప్రధానకార్యదర్శి యువి సత్యనారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు ఎల్‌వి రమణ, విజయరత్నం తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### సమాజానికి మార్గదర్శకునిగా ఉపాధ్యాయుడు ఉండాలి

సమాజానికి మార్గదర్శిగా ఉపాధ్యాయుడు వుండాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు తెలిపారు. యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉద్యమ తరగతులు అక్టోబర్ 3న జెడ్‌పి మీటింగ్ హాల్ గుంటూరునందు ప్రారంభమయినాయి. ఈ తరగతులకు ప్రిన్సిపాల్‌గా యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు వ్యవహరించారు. ఈ క్లాసులను ప్రారంభిస్తూ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న ప్రతి అంశంపట్ల ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలని కోరారు. సంఘంలో పనిచేయడం అనేది చైతన్యానికి గీటురాయి అని తెలిపారు. సమయం విలువ తెలుసుకోవడం, పాటించడం ఉపాధ్యాయుడుకి లక్షణంగా వుండాలి. విద్యార్థులకు పుస్తకాలలోవున్న అంశాలను బోధించడంతోపాటు సమాజంలో జరుగుతున్న అంశాలపట్ల సరైన దృక్పధాన్ని బోధించాలన్నారు.

మొదటి రోజు శాస్త్రీయ అవగాహనను ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ, సమాజం-ఉపాధ్యాయుడు అనే అంశాన్ని సిఐటియు నాయకులు మిరియం వెంకటేశ్వర్లు బోధించారు.

### ప్రపంచీకరణ - విద్యలో సామాజిక అంతరాలు పెంచింది
### మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు



ప్రపంచీకరణ నేడు సమాజంలో సామాజిక అంతరాలను పెంచిందని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. రెండవ రోజు శిక్షణ తరగతులలో "ప్రపంచీకరణ-విద్య" అనే అంశాన్ని కెఎస్ లక్ష్మణరావు బోధించారు. ఆయన మాట్లాడుతూ విద్య లక్ష్యం సామాజిక న్యాయం సాధించడం, కాని ఇందుకు భిన్నంగా విద్య కార్పొరేటీకరణ పేరుతో పెద్దఎత్తున డబ్బువున్న వారికే చెందేవిధంగా తీర్చిదిద్దబడుతుందని విమర్శించారు. ఉపాధ్యాయులు ఈ అంశాలపట్ల అవగాహన కలిగివుండి పోరాటంలో ముందుభాగంలో వుండాలని కోరారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథంతో నిర్దిష్ట లక్ష్యంతో మన పని విధానం ఉండాలని కోరారు. నిర్మాణం మరింత పరిపుష్టతగా వుండేటట్లు చేయడం ద్వారా సమాజాన్ని అధ్యయనం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, ప్రచురణల విభాగం చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, జిల్లా సహాధ్యక్షులు ఎండి గౌస్, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, విద్యా వికాస వేదిక కన్వీనర్ జి.ప్రభుదాస్, జి.శివపూర్ణయ్య, ఎం.మోహన్, ఖాసింపీరా, జి.విజయ సారధి, జిల్లా గౌరవాధ్యక్షులు ఏ.నాగేశ్వరరావు, పిఐ పౌల్‌రాజు, ఐ.డేవిడ్‌రాజు, పివి కోటేశ్వరరావు, కె.శ్రీనివాసరెడ్డి, లక్ష్మీపార్వతి, సిహెచ్ పద్మావతి, కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

**చీరాల :**

### ప్రాంతీయ సమావేశం



చీరాల యుటియఫ్ కార్యాలయంలో సెప్టెంబర్ 12,13 తేదీలలో ప్రాంతీయ మండలాల అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ చీరాలలో జరిగే జిల్లా విద్యా సదస్సును జయప్రదం చేయాలని కోరారు. గత పది నెలల పిఆర్‌సి బకాయిలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానం రద్దు చేయాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. అన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చినప్పటికీ మన జిల్లాలో పదోన్నతులు ఇవ్వనందుకు నిరసనగా ఈ నెల 30న డిఇఓ, కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వీరాంజనేయులు, జిల్లా కార్యదర్శి గవిని నాగేశ్వరరావు, యుటియఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి.సూరిబాబు, కుటుంబ సంక్షేమ పథకం జిల్లా ప్రతినిధి ఎస్.విజయవర్ధన్‌రాజు, జిల్లా కార్యదర్శులు భవనం శ్రీనివాసరెడ్డి, ఎస్.పాపారావు, చీరాల మండలం ప్రధానకార్యదర్శి బండి భిక్షాలు, పట్టణ ప్రధానకార్యదర్శి షేక్ జానీబాషా, పట్టణ అధ్యక్షులు కెఎస్ కుమార్, సీతారామరాజు, సాంబశివరావు, కుర్రా శ్రీను, ప్రాంతీయ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా

### జిల్లా ఆడిట్ కమిటీ సమావేశం

నెల్లూరు యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా ఆడిట్ సమావేశం సెప్టెంబర్ 18న జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె.కృష్ణమూర్తి హాజరై ఆడిట్ విధానాన్ని వివరించారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.నవకోటేశ్వరరావు, కోశాధికారి కె.నాగిరెడ్డి, ఆడిట్

కమిటీ కన్వీనర్ ఓ.వెంకటేశ్వరరావు మరియు ఆడిట్ కమిటీ సభ్యులు, మండల, పట్టణ శాఖల బాధ్యులు హాజరయ్యారు. ఆడిట్ చేయుటకు అవసరమైన వివరాలను, ప్రొఫార్మాను అందజేశారు.

**చిత్తూరు జిల్లా**

**తిరుపతి :**

### జిల్లాలో ఉపాధ్యాయుల పదోన్నతులు వెంటనే చేపట్టాలి

ఆగస్టు 31వ తేదీవరకు పదవీ విరమణ పొందిన ఖాళీలను లెక్కలోకి తీసుకొని స్కూల్ అసిస్టెంట్స్, ప్రధానోపాధ్యాయుల పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలని లేని పక్షంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం యందు ధర్నా కార్యక్రమం చేపట్టాలని యుటియఫ్ జిల్లా కమిటీ తీర్మానించింది. తిరుపతిలోని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో సెప్టెంబర్ 11న అధ్యక్షులు ఎం.సోమశేఖరనాయుడు ఆధ్వర్యంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.గుణశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాలో పదోన్నతుల కార్యక్రమం పూర్తయిన చిత్తూరు జిల్లాలో జరపకపోవడం సమంజసం కాదన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ఉపాధ్యాయులకు ప్రమోషన్లకు, ఇంక్రిమెంట్లకు సామర్థ్యపు పరీక్షలు నిర్వహిస్తామనడం ఉపాధ్యాయులను అవమానించడ మేనన్నారు. గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం వివక్ష ధోరణి విడనాడాలన్నారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు జి.శ్రీరామమూర్తి, కోశాధికారి జనార్దన్ రెడ్డి, కార్యదర్శులు ఎస్.ఎస్.నాయుడు, ప్రకాష్, చిన్నిస్వామి, జివి రమణ, పట్టాభి, సదాశివారెడ్డి, జి.శ్రీనివాసులు, రఘుపతిరెడ్డి, ముత్యాలరెడ్డి, వై.చంద్రశేఖర్‌రెడ్డి, ఆడిట్ కన్వీనర్ శేఖర్, రాష్ట్ర కౌన్సిలర్‌లు నాగ భూషణం, పిఆర్ మునిరత్నం, పరందామన్నాయుడు, ఆదినారాయణ, సాంబశివన్ తదితరులు పాల్గొన్నారు.

### ఏపిజెఎసి నూతన కార్యవర్గం ఎన్నిక

తిరుపతిలోని ఏపిఎన్‌జిఓ కార్యాలయంనందు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఛైర్మన్‌గా ధనంజయనాయుడు, సెక్రటరీ జనరల్‌గా కె.ముత్యాలరెడ్డి (యుటియఫ్ జిల్లా కార్యదర్శి) ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల యుటియఫ్ జిల్లా కమిటీ అభినందనలు తెలిపింది. జిల్లా కేంద్రాలు, డివిజన్ కేంద్రాలలో చేయనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు.

**ప్రధాన డిమాండ్లు :** కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి, ఫుల్‌టైమ్, పార్ట్‌టైమ్, కంటింజెంట్, ఎన్ఎంఆర్‌ల జీతాలు పెంచాలి, కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలి. కేంద్ర ప్రభుత్వంవలె గ్రాట్యుటీ చెల్లించాలి, 10 నెలల పిఆర్‌సి అరియర్లు చెల్లించాలి, హెల్త్‌కార్డులు పూర్తిస్థాయిలో అమలు చేయాలి. ఎయిడెడ్, గురుకుల, మోడల్ స్కూల్, ప్రభుత్వరంగ, గ్రంథాలయ, యూనివర్శిటీల సిబ్బందికి తక్షణమే హెల్త్‌కార్డులు మంజూరు చేయాలి. ప్రభుత్వ శాఖలలో ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలి. ప్రభుత్వ శాఖలలో సంస్కరణలు ఉద్యోగ సంఘాలను సంప్రదించి తరువాత చేపట్టాలి. పెన్షనర్లకు వెయిటేజి ఉత్తర్వులు ఇవ్వాలి.

**వరదయ్యపాలెం :**

### సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి



వరదయ్యపాలెం ఒన్‌నెస్ క్యాంపస్-2 వద్ద అక్టోబర్ 3న యుటియఫ్ జిల్లాస్థాయి శిక్షణా తరగతులు జరిగాయి. యుటియఫ్ ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా తరగతులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, పట్టభద్రుల ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి, ఆ శాఖ జిల్లా నాయకులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. 2004 సం॥ నుంచి అమలవుతున్న కంట్రిబ్యూటరీ పెన్షన్ (సిపిఎస్) పద్ధతిని ప్రభుత్వాలు రద్దుచేసి, ఉద్యోగ విరమణ అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయులకు కనీస ఆర్థిక భద్రతను కల్పించాల్సి ఉందని బాలసుబ్రహ్మణ్యం అన్నారు. 1982లోనే దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు డిఫైన్డ్ పెన్షన్ విధానాన్ని (పాత పెన్షన్ విధానం) కొనసాగించాలని ప్రభుత్వాలను నిర్దేశించినా సిపిఎస్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అనుసరించడం శోచనీయ మని, ఇప్పటికైనా ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ఆయన హితవు పలికారు.

రెండవ రోజు శిక్షణా తరతగతులు అక్టోబర్ 4న ముగిశాయి. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు పాల్గొని సందేశం ఇచ్చారు. ప్రతి పనినీ కంప్యూటరీకరణ చేయడం కోసం ఉపాధ్యాయులు నెట్ సెంటర్ల చుట్టూ తిరగడానికే పుణ్యకాలం కాస్త గడిచిపోతోందన్నారు. ఇక విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పడానికి సమయం ఎక్కడ ఉం టుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎన్.గుణశేఖర్ రెడ్డి, ఎంఇఓ ముని సుబ్రహ్మణ్యం, మండల అధ్యక్షులు ఆనంద్, రామక్రిష్ణారెడ్డి, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హరిగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### ఉపాధ్యాయులందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలి
### రాధాకృష్ణా నగర్‌కు మౌలిక వసతులు కల్పించాలి

కడప జిల్లా ఎలిమెంటరీ మరియు సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ మహాజన సమావేశం జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మీరాజ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీలు పెట్టుకున్న వారికి స్థలాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వాలు సొసైటీలకు స్థలాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఉపాధ్యాయుల కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీలో దాదాపు 7వేలమంది ఉపాధ్యాయులు గత 20 సం॥లుగా పాట్ల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. జిల్లాలో రాజీవ్ స్వగృహకు సేకరించిన స్థలాన్ని ప్రభుత్వ రేటు ప్రకారం టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం జిల్లా కార్యదర్శి బివి శివారెడ్డి, ఉపాధ్యక్షుడు కె.ప్రసాద్‌రావు, డైరెక్టర్లు పి.చెంచురామయ్య ఎస్.రామమోహన్‌రెడ్డి, కె.ఎస్.పర్వతుల్లా, బాలశౌరి రెడ్డి, ఎం.పరబ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయుల సదస్సులు

## శ్రీకాకుళం జిల్లా

### మహిళా ఉపాధ్యాయులు సమస్యలపై ఉద్యమించాలి



శ్రీకాకుళం ప్రభుత్వ బాలుర పాఠశాలలో సెప్టెంబర్ 25న ఆంధ్రప్రదేశ్ మహిళా టీచర్ల ఫోరం ఆధ్వర్యంలో "పాఠశాల విద్య మహిళా టీచర్లు బాలికల స్థితి గతులు" అనే అంశంపై జిల్లా సదస్సు జిల్లా కన్వీనర్ బి.ధనలక్ష్మి అధ్యక్షతన జరిగింది.

సదస్సులో ముఖ్యవక్తగా పాల్గొన్న ఏపి మహిళా టీచర్ల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కె.విజయగౌరి ప్రసంగిస్తూ మహిళలు, బాలికల సమస్యలపై, బాలికా విద్యను పకడ్బందీగా అమలు జరిపేందుకు మహిళా ఉపాధ్యాయులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఇప్పుడు అనుభవిస్తున్న ప్రతి ప్రయోజనం ఉద్యమాలు, పోరాటాల ద్వారానే సాధ్యమయ్యాయని గుర్తు చేశారు. కెజిబివి విద్యా సంస్థలలో కాంట్రాక్ట్ విధానం పోవాలన్నా, మోడల్ స్కూల్స్ ఇతర యాజమాన్యాల పాఠశాలల్లోని మహిళా టీచర్ల సమస్యలు పరిష్కారం కావాలన్నా ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి జరుగుతున్న ఉద్యమాల్లో మహిళా టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

సదస్సుకు అధ్యక్షత వహించిన ధనలక్ష్మి మాట్లాడుతూ మహిళలు భాగస్వామ్యంతో జరిగిన ఉద్యమాలన్నీ విజయవంతం అయ్యాయని, భవిష్యత్ ఉద్యమాలలో మహిళల పాత్ర పెరగాలని విజ్ఞప్తి చేశారు.

సదస్సులో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామలక్ష్మి మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ టి.స్వర్ణలతలు ప్రసంగిస్తూ మహిళలు బాలికల సమస్యలు ప్రస్తావించి మహిళలు చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ పనిచేస్తున్న పాఠశాలలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని, మహిళా ఉద్యమానికి సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, జిల్లా సహాధ్యక్షులు ఎం.వాగ్దేవి, జిల్లా కార్యదర్శులు పి.పద్మశ్రీ, బి.విజయకుమారి, రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్, జిల్లా మాజీ కార్యదర్శి కె.మణిమాల తదితరులు చర్చలలో పాల్గొన్నారు. పండిత పరిషత్ జిల్లా ప్రధానకార్యదర్శి కె. పద్మావతి సందేశం ఇచ్చారు.

నూతన కమిటీ : జిల్లా కన్వీనర్ బి.ధనలక్ష్మి, జిల్లా కో-కన్వీనర్లు కె.రామలక్ష్మి, ఎం.వాగ్దేవి, కె.మణిమాల, పి.పద్మశ్రీ, బి.విజయ కుమారి, సిహెచ్. సుబ్బలక్ష్మి, శైలజ, సన్యాసమ్మ (కెజిబివి), మహాలక్ష్మి (ఐటిడిఏ), బాలామణి (మోడల్ స్కూల్), సభ్యులు రాజకుమారి (వీరఘట్టం), జి.ఉషారాణి (శ్రీకాకుళం), సుమలత (రణస్థలం), కల్పనారాణి (పొందూరు), సుజాతమ్మ (జలుమూరు), జె.ఉష, ఆర్.శివశ్రీ (ఎల్ఎన్ పేట), విశాలాక్షి (జి సిగడం), సౌజన్య (గార), వసుంధరా దేవి , లక్ష్మి, కె.పద్మావతి (నరసన్నపేట), పద్మావతి (సీతంపేట), రవణమ్మ, ఇందిరమ్మ, బి.మాలతి (ఎచ్చెర్ల), రమణి (శ్రీకాకుళం టౌన్), ప్రభావతి (లావేరు), భాగ్యలక్ష్మి (రణస్థలం), సుధారాణి (భామిని), టి.సరోజనమ్మ (భామిని) ఎన్నియ్యారు.

## కృష్ణా జిల్లా

### మహిళా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



విద్యారంగంలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి అన్నారు. విజయవాడ యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో సెప్టెంబర్ 13న కృష్ణా యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుల వర్క్‌షాపు జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి.లీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజయగౌరి మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉండే మహిళల స్థితిగతులు బాగోలేకపోతే సమాజాభివృద్ధి జరగదన్నారు. దేశ సమగ్ర, సమ్మిళిత ఆర్థికాభివృద్ధిలో సముచిత స్థానం పొందాలంటే ఆ దేశంలో మహిళల అక్షరాస్యత, మహిళా కార్మిక శక్తి, ఆదాయాలను పెంచడం వల్లే సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యాహక్కు చట్టంలో పేర్కొన్న వసతుల కల్పన, తాగునీరు, టాయిలెట్ల నిర్వహణకు శాశ్వత పరిష్కారాలు చూపడం లేదన్నారు.

ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ఉమెన్ ఫోరం కో-కన్వీనర్ కె. భగీరథి, మహిళా కన్వీనింగ్ కమిటీ ప్రధానకార్యదర్శి ఎస్‌కె సాయి రూన్నీసా బేగం, జిల్లా కార్యదర్శి జి.శాంతకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కెఏ ఉమామహేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, జిల్లా కోశాధికారి ఏ.కృష్ణసుందరరావు, వివిధ మండలాల నుండి ఉపాధ్యాయినులు హాజరయ్యారు.

**జిల్లా ఉమెన్ ఫోరం నూతన కమిటీ :** కన్వీనర్ పి.లీలా, కో-కన్వీనర్ సిహెచ్. వరలక్ష్మి, జె.ఝున్సీరాణి, డి.అపర్ణ, సభ్యులుగా మాలతి, భారతి, సూర్యకుమారి, జె.శివలీలా, ఇ.భారతి, రాజాశ్రీ, బి.అనురాధ, సిహెచ్.రత్నకుమారి, రమాదేవి, ఎ.భ్రమరాంబదేవి, భవానీ ఎంపికయ్యారు.

## నెల్లూరు జిల్లా




జిల్లాస్థాయి మహిళా టీచర్ల వర్క్‌షాపు నెల్లూరులోని ఎన్‌జిఓ హోం నందు సెప్టెంబర్ 30న యుటియఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి.రమాదేవి అధ్యక్షతన జరిగింది. రమాదేవి మాట్లాడుతూ వర్క్‌షాపు ఉద్దేశాన్ని వివరించారు. వర్క్‌షాపులో పాల్గొన్న మహిళా ఉపాధ్యా యులు భవిష్యత్తులో నిర్వహించే వివిధ కార్యక్రమాలలో చైతన్యంతో పనిచేసి తద్వారా మరి కొంతమందికి స్ఫూర్తినందిం చాలన్నారు.

ముఖ్య అతిథి ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కెజిబివి, నవోదయ, రెసిడెన్షియల్, మోడల్ స్కూల్స్ వంటి వివిధ యాజమాన్యా లలోని మహిళా టీచర్లకు మిగిలిన టీచర్లలాగా సెలవులు, సౌకర్యాలు లేవని, వేతనాల విషయంలో వివక్ష, ఉద్యోగ భద్రత లేకపోవడం వలన వారు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. అన్ని యాజమాన్యాలలోని మహిళా ఉపాధ్యాయుల హక్కులు సాధించే విశాల దృక్పథంతో మహిళా ఉద్యమాలు నడవాలని, వారందరిని కలుపుకొని సమైక్య ఉద్యమాలు నడపడం ద్వారా హక్కులు సాధించుకోగలమన్నారు.

మహిళా టీచర్లు ప్రభుత్వ పాఠశాలలోని బాలికలకు కేవలం చదువే కాక వారికి భవిష్యత్తును ఎదుర్కొగల ధైర్యాన్ని, ఆత్మ స్థైర్యాన్ని అందిం చాలన్నారు. చైతన్యవంతులైన మహిళలుగా వారిని తీర్చిదిద్దే కేంద్రాలు గా పాఠశాలలు పనిచేయాలని సూచించారు. మహిళలుగా సామాజిక చైతన్యం కలిగిన ప్రభుత్వరంగంలోని ఉపాధ్యాయులు మాత్రమే ఈ బాధ్యతను నిర్వర్తించగలరన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ ఉద్యమం సాధించిన విజయాలలో మహిళా టీచర్ల పాత్ర చాలా ఉందని, ఈ చైతన్యం కొనసాగాలని సూచించారు. యుపి స్కూల్స్, హాస్టల్స్ మూసివేత కారణంగా డ్రాపౌట్స్ పెరిగాయన్నారు. ప్రభుత్వాలు తమ ప్రచార ఆర్భాటం కోసం పాఠశాలల్లో బల వంతంగా పుష్కరాలు, దోమలపై యుద్ధం వంటి అనవసర కార్యక్ర మాలు నిర్వహించమనడం ద్వారా బోధనకు ఆటంకం కలగడమేకాక మళ్ళీ ఆ వివరాలను అప్‌లోడ్ చేయాలనడం విడ్డూరమన్నారు. నూతన విద్యా విధానం పేరుతో మన దేశ ప్రభుత్వ విద్యారంగం లో మరిన్ని అవాంఛనీయ పరిణామాలు రానున్నాయని, వీటన్నిటిని నిలువరించక పోతే ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలహీనపడడమేకాక పేద వర్గాలకు ఉన్నత విద్య మరింత దూరం అవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా ఉపాధ్యాయుల ఫోరం కో–కన్వీనర్ బి.శ్రీదేవి ఈ వర్క్‌షాప్‌లో "మహిళా ఉద్యమాలు, ఉపాధ్యాయ ఉద్యమంలో మహిళా టీచర్ల పాత్ర' అనే అంశంపై ప్రసంగించారు. ఉపాధ్యాయ ఉద్యమంలోనేకాక, మహిళలు గా సామాజిక ఉద్యమాలలో పాల్గొనే చైతన్యం మహిళా టీచర్లు అలవరుచుకోవాలన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి నవకోటేశ్వరరావు మాట్లాడుతూ డివిజన్, మండల స్థాయిలో కూడా ఇటువంటి వర్క్‌షాపులు నిర్వహించడం ద్వారా మహిళా నాయకత్వాన్ని పెంచుకోవడంతోపాటు ఉద్యమాలకు బలం చేకూరుతుందన్నారు. మహిళల భాగస్వామ్యం పెరగడం ద్వారానే ఉద్యమాలు విజయవంతమవుతాయని, ప్రభుత్వాలు అనుసరించే ప్రజా, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలన్ని ఎదుర్కో గలమని అన్నారు. యుటియఫ్ జిల్లా మహిళా కన్వీనర్ టి.స్వర్ణలత మాట్లాడుతూ సిసిఇ విధానంతో బోధనా సమయం తగ్గి బోధనేతర సమయం పెరిగి, పేద విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. వృత్తిలో పనిభారం పెరిగింది. కాని దానికి తగిన ఫలితాలు రాక అసంతృప్తికి గురికావలసి వస్తోందన్నారు. రాష్ట్ర మహిళా టీచర్ల ఫోరం సభ్యురాలు మాధవి లక్ష్మి మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి బాలికలలో డ్రాపౌట్స్ శాతం ఆందోళన కలిగించే విధంగా ఉందని దీనిని తగ్గించేందుకు ఉపాధ్యా యులు కృషి చేయాలన్నారు. పేద వర్గాలలో ఎక్కువగా బాల్యవివాహాలు జరిగి బాలికలు నష్టపోతున్నారని, ఎస్‌ఎంసి, తల్లిదండ్రుల సమావేశాల ద్వారా చైతన్యం కలిగించే బాధ్యత కూడా ఉపాధ్యా యులపై ఉందన్నారు.

జిల్లా మహిళా కన్వీనర్, పొదలకూరు మండల ప్రధానకార్యదర్శి సుభాషిణి మాట్లాడుతూ జిల్లాస్థాయి, డివిజన్ స్థాయి మహిళా కమిటీ సభ్యులు వర్క్‌షాపు నిర్వహణలో మంచి కృషి చేశారని ప్రశంసించారు. ఈ చైతన్యం రాబోయే కార్యక్రమాలలో కూడా ప్రతిఫలించాలని అప్పుడే వర్క్‌షాపు ఉద్దేశం నెరవేరినట్లన్నారు. ఈ వర్క్‌షాపుకు వివిధ మండలాల నుండి మహిళా ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## కడప జిల్లా

### జంబ్లింగ్ మూల్యాంకన విధానాన్ని రద్దు చేయాలి

కడప జిల్లా ఫ్యాప్టో ఆధ్వర్యంలో జంబ్లింగ్ మూల్యాంకన విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 18న ర్యాలీ జరిగింది. ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక డిసిఇబి హాల్, మురళీ థియేటర్ సర్కిల్ ఎస్‌పి బంగ్లా మీదుగా అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో మార్కుల నమోదు మిడ్ డే మిల్స్ మెస్సేజ్ పంపటం, ఆన్‌లైన్ టీచర్ల డేటా ఎంట్రీ, వెబ్ కౌన్సిలింగ్ విధానంతో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గుర వుతున్నారు.

ఈ జంబ్లింగ్ మూల్యాంకన విధానాన్ని రద్దు చేయాలని లేని పక్షంలో ఈ నెల 20న ప్రశ్నా పత్రాల పంపిణీ కేంద్రం డిసిఇబి హాల్ వద్ద అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ బి.లక్ష్మీరాజ నాయకులు యు.జయ రామయ్య, పి.వెంకట్రామిరెడ్డి, రామసుబ్బరాజు, వెంకటేశ్వరరెడ్డి, బి. సుబ్బరాయుడు, ఎల్.బాలశౌరిరెడ్డి, ఎం.శివార్జున, ఎస్.ఇక్బాల్, నరసింహారెడ్డి, బాలయ్యరెడ్డి, ఎస్.వి.సుబ్బరాజు, బి.శివారెడ్డి, పర్వత్తుల్లా తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక హోదా ఇవ్వాలి - ఉపాధ్యాయ సంఘాల వేదిక డిమాండ్

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ, ఉత్తరాంధ్ర రాయలసీమలకు 50 కోట్లు ప్యాకేజీ ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జిల్లా పరిషత్ నుండి న్యూ కలెక్టరేట్ వరకు సాగింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 10 సం॥ల ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత మాటమార్చి ప్రత్యేక హోదా వలన ఉపయోగం లేదని అందుకు సమానమైన ప్యాకేజీలు ఇస్తామనటం దుర్మార్గమని ఐక్యవేదిక నాయకులు అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, కడపకు ఉక్కు పరిశ్రమ ఇచ్చే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బి.లక్ష్మీరాజ, నాయకులు జివి నారాయణరెడ్డి, ఎస్.ఇలియాస్ భాషా, ఏ.రామకృష్ణ రాజు, బి.శివారెడ్డి, ఎం.శివార్జున, ఎస్.ఇక్బాల్, ఎస్‌వి రమణ రెడ్డి, కె.సురేష్‌బాబు, వి.జయరామయ్య, ఎస్‌వి సుబ్బరాజు, ఎస్.రామాంజ నేయులు, తిరుపాలు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా, మండల/పట్టణ కౌన్సిల్ సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

**వంగర :**

**కార్పొరేట్‌కు అనుకూలంగా జాతీయ విద్యావిధానం-2016**



వంగర మండల యుటియఫ్ కౌన్సిల్ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంగరలో మండలశాఖ అధ్యక్షులు కె.రమణ అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథిగా హాజరైన యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం-2016 ముసాయిదా విడుదల చేసిందని ఈ ముసాయిదా త్రిభాషా సూత్రానికి విరుద్ధంగా, విద్యార్థుల మధ్య అంతరాలను పెంచేదిగా కార్పొరేట్ పాఠశాలలను ప్రోత్సహించేదిగా ఉందని తెలిపారు. కోఠారి కమీషన్ చేసిన సామాజిక న్యాయం కామన్ స్కూల్ విధానాలను తూట్లు పొడిచేవిగా ఉందని, మధ్యాహ్న భోజన పథకమును కార్పొరేట్ సంస్థలకు అప్పగించేదిగా ఉందని తెలిపారు. వంగర మండల ప్రధానకార్యదర్శి పక్కివాసు కార్యదర్శి నివేదికను, ఆర్థిక నివేదికను సిహెచ్.నారాయణరావు ప్రవేశపెట్టారు.

**రాజాం :**

శ్రీకాకుళం జిల్లా రాజాం మండల యుటియఫ్ సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 24న మండల శాఖ అధ్యక్షులు పాలవలస సురేష్‌కుమార్ అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి మరియు ఎన్నికల అధికారి జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం - 2016 ముసాయిదా కార్పొరేట్లకు అనుకూలంగా ఉందన్నారు. మండల శాఖ ప్రధానకార్యదర్శి మారెళ్ళ కృష్ణమూర్తి కార్యదర్శి నివేదికను, కోశాధికారి అల్లాడ భాస్కరరావు ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు. పిఆర్‌టియు సంఘంలో కీలక నాయకులుగా పనిచేస్తున్న కె.చంద్రనాయుడు జిల్లా అధ్యక్షుని సమక్షంలో యుటియఫ్ సంఘ ప్రాథమిక సభ్యత్వం తీసుకున్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**అయినవిల్లి :**

**మండల కౌన్సిల్ సమావేశం**

తూర్పుగోదావరి జిల్లా అయినవల్లి (మం)లో సెప్టెంబర్ 25న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముక్తేశ్వరంలో నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి టి. కామేశ్వరరావు హాజరైనారు. ముఖ్య అతిథిగా మోకాసత్తిబాబు, డిఎస్‌సి హైదరాబాద్, ఎంపిపి సలాది పుల్లయ్యనాయుడు, జెడ్‌పిటిసి సభ్యులు కాశీ అన్నపూర్ణ, జిల్లా కార్యదర్శులు పి.వెంకటేశ్వరరావు, జె.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ఎటపాక :**

సెప్టెంబర్ 7న భద్రాచలం యుటియఫ్ కార్యాలయంనందు ఎటపాక మండల నూతన కౌన్సిల్ సమావేశం మండల శాఖ అధ్యక్షులు కె.ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. నివేదికల ఆమోదం అనంతరం మండల శాఖ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా కార్యదర్శి పి. కిష్టయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మరొక జిల్లా కార్యదర్శి ఇ.చైతన్యకిరణ్ ఎన్నికల పరిశీలకులుగా హాజరైనారు. నూతన కమిటీకి టిఎస్‌యుటియఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎవి అభినందనలు తెలియ జేశారు.

**చింతూరు :**

సెప్టెంబర్ 18న ఆశ్రమ ఉన్నత పాఠశాల, చింతూరునందు చింతూరు మండల నూతన కౌన్సిల్ సమావేశం మండల శాఖ అధ్యక్షులు టి.వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. నివేదికల ఆమోదం అనంతరం మండల శాఖ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా కోశాధికారి కెవి ప్రసాద్ బాబు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. జిల్లా కార్యదర్శి పి.కిష్టయ్య కౌన్సిల్ సమావేశానుద్దేశించి ప్రసంగించారు.

**వి.ఆర్.పురం :**



సెప్టెంబర్ 22న రేఖపల్లి ఏసిడిఎస్ ఆఫీస్‌నందు విఆర్ పురం మండల నూతన కౌన్సిల్ సమావేశం మండల శాఖ అధ్యక్షులు పి. రాజారావు అధ్యక్షతన జరిగింది. నివేదికల ఆమోదం అనంతరం మండల శాఖకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా కార్యదర్శి పి.కిష్టయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

**అమలాపురం రూరల్ :**

కామ్రేడ్ కె.రాజబాబు ప్రాంగణం జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, అమలాపురంనందు అమలాపురం మండల నూతన కౌన్సిల్ సమావేశం మండల శాఖ అధ్యక్షులు పెన్నాడ శ్రీనివాసరావు అధ్యక్షతన సెప్టెంబర్ 25న జరిగింది. రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ "నూతన విద్యావిధానం-2016" అంశంపై ప్రసంగించారు. నాన్ డిటెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పూర్వ ప్రాథమిక విద్య యాజమాన్య బాధ్యత పాఠశాల విద్యా యంత్రాంగానికీయాలని, త్రిభాషా సూత్రాన్ని కొనసాగించాలని, మాధ్యమిక స్థాయిలోనే పరీక్షలలో విద్యార్థుల మధ్య వ్యత్యాసం చూపరాదని, ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే అధికారం ఎస్ఎంసిలకు అప్పగించరాదని, మధ్యాహ్న భోజన పథకం స్వచ్ఛంద సంస్థలకు అప్పచెప్పరాదని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు ఈ విద్యా సంవత్సరం

ప్రారంభం నుండి అనేక బోధనేతర పనులతో గందరగోళ పరుస్తున్న విధానాలపై మాట్లాడారు. సమావేశంలో సీనియర్ నాయకులు కె.సత్య నారాయణ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కెపిసిహెచ్ ప్రసాదరాజు, యం.పురు షోత్తమరాజు, ఎ.లక్ష్మణమూర్తి, జివి రమణ తదితరులు మాట్లాడారు.

**ముమ్మిడివరం :**

సెప్టెంబర్ 28న జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాల, ముమ్మిడివరంనందు ముమ్మిడివరం మండల శాఖ నూతన కౌన్సిల్ సమావేశం మండల శాఖ అధ్యక్షులు టి.దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన విద్యా సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు "నూతన విద్యావిధానం-2016" అంశంపై ప్రసంగించారు. జిల్లా కార్యదర్శి జె.సత్యనారాయణ, సీనియర్ నాయకులు రెడ్డి వీరాస్వామి, ఆచార్యులు, సకిలే సూర్యనారాయణ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తదితరులు మాట్లాడారు. నివేదికల ఆమోదం అనంతరం మండల శాఖకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా కార్యదర్శి పెంకే వెంకటేశ్వరరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

**ఉప్పలగుప్తం :**

సెప్టెంబర్ 28న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, భీమనపల్లి నందు ఉప్పలగుప్తం మండల శాఖ నూతన కౌన్సిల్ సమావేశం మండల శాఖ అధ్యక్షులు అడబాల రత్నాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన విద్యా సదస్సులో రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ "నూతన విద్యావిధానం-2016" అంశంపై ప్రసగించారు. స్థానిక జెడ్‌పిటిసి సభ్యులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయంగా ఉపాధ్యాయులు పనిచేయాలని, ఉపాధ్యాయులపై బోధనేతర పనులను తాను వ్యతి రేకిస్తానని అన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. ఎస్ఎస్‌సి ఫలితాల అభినందన సభ నిర్వహించారు. మండలంలో నూరు శాతం ఫలితాలు సాధించిన ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయు లకు సత్కారం చేశారు. నివేదికల ఆమోదం అనంతరం మండలశాఖకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

**రామచంద్రపురం :**

సెప్టెంబర్ 29న మున్సిపల్ ఉన్నత పాఠశాల, రామచంద్రపురం నందు రామచంద్రపురం పట్టణ శాఖ నూతన కౌన్సిల్ సమావేశం పట్టణశాఖ అధ్యక్షులు సిహెచ్‌వివి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. నివేదికల ఆమోదం అనంతరం మండల శాఖకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా కార్యదర్శి మరియు ఎన్నికల అధికారి ఎంఆర్‌పి మోహన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు డి.ఏడుకొండలు మాట్లాడారు.

**కృష్ణా జిల్లా**

**గంపలగూడెం :**

సెప్టెంబర్ 27న గంపలగూడెం నూతన కౌన్సిల్ సమావేశం, ఎన్నికలు నిర్వహించబడినవి. ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కెఏ ఉమామహేశ్వరరావు, పర్యవేక్షులుగా జిల్లా కోశాధికారి ఎ.కృష్ణసుందరరావు, జిల్లా కార్యదర్శి ఎ.సుందరయ్యలు వ్యవహరిం చారు. ఆడిట్ కమిటీ సభ్యులు పి.శీనయ్య ఆర్థిక నివేదికను అందించారు. సమావేశం అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

**ఎ.కొండూరు :**



యుటియఫ్ ఎ.కొండూరు మండలశాఖ నూతన కౌన్సిల్ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంభంపాడునందు సెప్టెంబర్ 28న జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు సిహెచ్‌వి సుబ్బారావు అధ్యక్షత వహించారు. ప్రధానకార్యదర్శి బి.సూర్య గత మండల కౌన్సిల్ నుండి నేటి వరకు యుటియఫ్ నిర్వహించిన కార్యకలాపాల మీద కార్యదర్శి నివేదికను, కోశాధికారి ఆర్థిక నివేదికను సమావేశంలో ప్రవేశపెట్టారు. మండల కౌన్సిల్ ఈ రెండు నివేదికలను ఏకగ్రీవంగా ఆమోదించటం జరిగింది.

ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి కెఏ ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కులతోపాటు బాధ్యతా యుతంగా పనిచేసి ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విధానాలు పాఠశాల విద్య నందు ప్రైవేటీకరణకు మొగ్గు చూపేలా ఉన్నాయని పేర్కొన్నారు. బకాయి ఉన్న డిఏలను ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. యుటియఫ్, సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రద్దు కొరకు రాష్ట్రస్థాయి సదస్సులు, ర్యాలీలు, సంతకాల సేకరణ కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు. ప్రభుత్వం సిపిఎస్ రద్దుకు తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి సర్వీస్‌రూల్స్ సమస్యను త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. యుటియఫ్ కృష్ణా జిల్లాశాఖ ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్ కొరకు మేళాను నిర్వహింపచేసిందని, వడ్డీతోకూడిన పిఎఫ్ స్లిప్స్ కొరకు యుటియఫ్ కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఏ.కృష్ణసుందరరావు, మండలశాఖ గౌరవాధ్యక్షులు పి.గోపి, సహాధ్యక్షులు పి.లీలా తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

**ఐక్య ఉద్యమాలతోనే నూతన పెన్షన్ విధానం రద్దు**

ఐక్య ఉద్యమాల ద్వారానే నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయడం సాధ్యమవుతుందని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అరండల్‌పేటలోని వైన్ డీలర్స్ అసోసియేషన్ హాల్‌లో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన గుంటూరు జిల్లా యుటియఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎఫ్ఆర్‌డిఏ బిల్లును 2002 నుండి చట్టం కాకుండా వామపక్షాల అండతో కార్మికవర్గం చేసిన పోరాటాల ఫలితంగా అడ్డుకట్ట వేయగలిగామని తెలిపారు. బిజెపి, టిడిపి, కాంగ్రెస్ పక్షాలు ఏకమై చట్టం చేసిన ఈ ప్రమాదకరమైన బిల్లు ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు గొడ్డలిపెట్టు వంటిదని వెల్లడిం చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సిపిఎస్ విధానానికే మొగు చూపుతుందని విమర్శించారు. 2004 నుండి యుటిఎఫ్ ఆధ్వర్యంలో విడతలవారీగా సిపిఎస్ విధానం రద్దు కోసం ఉద్యమాలు నిర్వహించామని వివరిం చారు.

నవంబర్ 29న ఎస్‌టిఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సిపిఎస్ వ్యవస్థ రద్దు కోరుతూ చేపట్టనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయులు ప్రపంచీకరణలో భాగంగా పెన్షన్ సంస్కరణలు ఉన్నాయనే విషయంపై అవగాహన కల్గి ఉండాలన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ జెఏసి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ నూతన విద్యా విధానం–2016 పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ముసాయిదా విద్య కేంద్రీకరణ, వ్యాపారీకరణ, కాషాయీకరణను మరింత వేగంగా తీసుకుపోయి ప్రజల మధ్య అంతరాలను సృష్టించ బోతుందని పేర్కొన్నారు. పరీక్ష విధానం పేరుతో విద్యార్థులను విభజించి సామాజిక న్యాయానికి తూట్లు పోడుస్తుందని విమర్శించారు. డిటెన్షన్ విధానాన్ని తీసుకురావడం సరైన పద్ధతికాదని, ఉపాధ్యాయులు ముసాయిదా సవరణ చేయడానికి ప్రతిపాదనలు పంపాలని ఆయన కోరారు.



విద్యా వికాస వేదిక జిల్లా కన్వీనర్ జి.ప్రభుదాసు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమంలో యుటియఫ్ అగ్రభాగాన ఉందని తెలిపారు. జిల్లాలో మంచి పాఠశాలలు ఉన్నాయంటే అక్కడ యుటియఫ్ కార్యకర్త ఉంటారని తెలియజేశారు. సిపిఎస్ ఉద్యమం సరైనదారిలో ఉండే విధంగా ఐక్యఉద్యమం వైపు కదలాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర సహాధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రాజకీయాలు ఎందుకు అని ప్రశ్నించడం ఒక రాజకీయమని చెబుతూ రాజకీయ విధానాలు వల్లే మన సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని తెలిపారు. పాలకుల రాజకీయాలను అర్థంచేసుకుని కార్యకర్తలు సరైన పద్ధతిలో అవగాహన పెంపొందించుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో సిపిఎస్ విధానం రద్దు కోరుతూ నిర్వహిస్తున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించారు. జిల్లా రిపోర్టును యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, ఆర్థిక నివేదికను కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్ ప్రవేశపెట్టారు. సమావేశంలో పరీక్ష మూల్యాంకనంలో జంబ్లింగ్ విధానాన్ని రద్దు చేయాలని, డిఏలను విడుదల చేయాలని, మున్సిపల్ సర్వీస్ రూల్స్ ప్రకటించాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, చైల్డ్‌కేర్ సెలవును రెండు సంవత్సరాలకు పెంచాలని తదితర ఉపాధ్యాయ సమస్యలపై 32 తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని జి.ప్రభుదాసు, యుటియఫ్ పతాకాన్ని వి.విశ్వనాథం ఆవిష్కరించారు.

కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర ప్రచురణ విభాగం చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్‌రాజా, ఎండి గౌస్, ఎ.నాగేశ్వరరావు, ఆదిలక్ష్మి, కె.శ్రీనివాస రెడ్డి, డేవిడ్‌రాజు, కుసుమకుమారి, జి.శివపూర్ణయ్య, పి.పాల్‌రాజు, జగదీష్, వినయ్, అరుణ్, గాలిబ్, ఖాశీంపీరా, పద్మావతి పాల్గొన్నారు.

**మాచర్ల :**

### పూర్వ ప్రాథమిక విద్య ప్రభుత్వ బాధ్యతపై స్టడీ సర్కిల్



మాచర్ల, దుర్గి, వెల్దుర్తి మండల యుటియఫ్ శాఖల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 29న కేంద్ర ప్రభుత్వము ప్రతిపాదించిన నూతన విధానం – 2016 ముసాయిదాపైన స్టడీ సర్కిల్ మాచర్ళలోని పెన్షనర్స్ భవనంలో జరిగినది. ఈ సమావేశానికి వెల్దుర్తి యుటియఫ్ మండల అధ్యక్షులు ఎస్‌విఎస్ నాగరాజు అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా హాజరయిన యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన జాతీయ విద్యా ముసాయిదా పేద, బడుగు బలహీన వర్గాలకు విద్యకు దూరము అయ్యే అవకాశము ఉన్నదని ఈ ముసాయిదా ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడుతుందని, నాన్ డిటెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని, మాతృభాషను ప్రోత్సహించాలని, మధ్యాహ్న భోజనం పథకం సామాజిక సంస్థలకు అప్పగించటం సరయినది కాదని అన్నారు. జిల్లా కార్యదర్శి ఎస్‌కె గాలిబ్ సాహెబ్ మాట్లాడుతూ సిసిఇ విధానం వలన గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని సిసిఇ విధానాన్ని పునర్ సమీక్ష చేయాలని కోరారు. కండ్లకుంట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.పాండు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యా యులకు వెంటనే 2015 పిఆర్‌సి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశానికి జెవికెఎస్ ప్రసాద్, ఏ.నాసర్‌రెడ్డి, విజె ప్రాంక్లిన్, పి.రామారావు, ఖాదర్‌వలి, బాబురావు, శైలజ, ఎం.నాగేశ్వరనాయుడు, పి.భాస్కరరావు, వి.ప్రతాప్‌రెడ్డి, సుధాకర్, సురేంద్ర, ఎస్‌కె సలీం, ఎస్‌కె అలీముస్తాఫా, జి.కిరీటిరెడ్డి, ఎండి షరీఫ్, కె.కోటేశ్వరరావు, ఎండి షరీఫ్, పి.మల్లికార్జునరావు, కృష్ణ, ఎ.రమేష్‌బాబు తదితరులు హాజరయినారు.

**ప్రకాశం జిల్లా**

### మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు



యుటియఫ్ ప్రకాశం జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు మండల కేంద్రమైన దర్శిలో సెప్టెంబర్ 10,11 తేదీలలో జరిగాయి. ఈ సందర్భంగా ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, యుటియఫ్ పతాకాన్ని యుటియఫ్ ప్రకాశం జిల్లా శాఖ సహాధ్యక్షులు ఓవి వీరారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం

మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు వీరారెడ్డి అధ్యక్షతన జరిగింది. యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉందని, దానికి యుటియఫ్ సభ్యులు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరిచే చర్యలను ముందుకు తెస్తున్నాయని వాటిని తిప్పి కొట్టడానికి యుటియఫ్ కృషి చేస్తుందని అన్నారు.

ప్రపంచబ్యాంకు ఆదేశాలను అమలు పరిచేదానిలో భాగంగానే నూతన పెన్షన్ విధానం వచ్చిందని, దానికి వ్యతిరేకంగా పాత పెన్షన్ విధానం కోసం మొదటి నుండి యుటియఫ్ ఉద్యమాలు చేస్తుందని తెలిపారు. సిపిఎస్ రద్దుకోరుతూ దశలవారీ పోరాటంలో భాగంగా కోటి సంతకాల సేకరణ, చలో ఢిల్లీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి కార్యదర్శి నివేదికను ప్రవేశ పెడుతూ రాష్ట్ర పిలుపులను జిల్లా జయప్రదం చేస్తున్నట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జూన్ చివరి నాటికే ఎక్కువ మండలా లలో పూర్తిచేసి రాష్ట్రంలో సభ్యత్వ క్యాంపెయిన్‌ను పూర్తిచేసిన జిల్లాలలో ముందు పీఠాన నిలిచామని తెలిపారు. కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టారు. ఆర్థిక నివేదికను కోశాధికారి ఎస్.రవి, కుటుంబ సంక్షేమ పథక నివేదికను కార్యదర్శి జె.కేశవరాజు, ఆడిట్ నివేదికను ఆడిట్ కన్వీనర్ వివిఎస్ఆర్‌కె రాజేశ్వరరావు ప్రవేశపెట్టారు. దీనిపై మండల, పట్టణ శాఖలు చర్చలలో పాల్గొని వారి అభిప్రాయాలను తెలియ జేశారు.

ఈ సందర్భంగా పలు తీర్మానాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదిం చింది. కౌన్సిల్ సమావేశం మొదటి రోజు ముగింపు సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ రామిరెడ్డి మన మధ్య లేకపోయిన ఆయన ఆశయాలు మమ్ము వెన్నంటి ఉంటాయని ఆయన చూపిన బాటలో, ఆశయ సాధనకు ముందుండి నడుస్తామని తెలియజేప్పేవిధంగా దరిశి ప్రాంతీయ మండల శాఖలు కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేశారని అన్నారు.

యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు మిగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లా డుతూ అవినీతికి వ్యతిరేకంగా యుటియఫ్ కార్యకర్తలు ఉద్యమించా లన్నారు. జిల్లాలో కొంతమంది మండల విద్యాశాఖాధికారులు అవినీతికి అంతే లేకుండా పోతుందని, అటువంటి అధికారుల భరతం పట్టడానికి ప్రతి కార్యకర్త ముందుండాలని అన్నారు. సమావేశాలలో జిల్లా సహాధ్యక్షురాలు పి.రాజసులోచన, జిల్లా కార్యదర్శి జి.రాజశేఖర్, సీనియర్ నాయకులు టి.నారాయణరావు, రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు ఎం.ప్రేమమ్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

**నెల్లూరు జిల్లా**

**బుచ్చిరెడ్డిపాలెం :**

### మండల కౌన్సిల్ సమావేశం

బుచ్చిరెడ్డిపాలెంలోని ఎస్ఎస్ కళ్యాణ మండపమునందు బుచ్చి రెడ్డిపాలెం, సంగం మరియు దగదర్తి మండల శాఖల ఆధ్వర్యంలో ప్రాంతీ విద్యా సదస్సు మరియు మండల కౌన్సిల్ నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మరియు జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరైనారు.

ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాయడాన్ని తప్పుబట్టారు. నూతన జాతీయ విద్యా విధానంలోని పలు అంశాలు ఆమోదించదగ్గవి కావని, వాటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర విద్యారంగంలో వస్తున్న పలు మార్పులను గురించి బాబురెడ్డి ప్రసంగించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు కె.నాగిరెడ్డి, జి.వి. భాస్కర్, ఎస్‌కె ఖాజావలి, డి.గోపాల్, ఓ.వెంకటేశ్వరరావు, వివి శేషులు, వీరేంద్ర, ఎన్‌వి సుబ్బారావు తదితరులు ప్రసంగించారు.



**వరికుంటపాడు:**

### కార్పొరేట్ విద్యా విధానంతోనే ఆత్మహత్యలు



కార్పొరేట్ విద్యా విధానంతో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగి పోయాయని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి నవకోటేశ్వరరావు అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగిన యుటియఫ్ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం నిరంతరం పోరాడుతున్నదన్నారు. పదోన్నతుల కోసం ఉపాధ్యాయు లకు పరీక్షలు నిర్వహించాలనే ఆలోచనను విరమించుకోవలన్నారు. అందరికీ సమానంగా విద్య అమలు చేసినప్పుడే అక్షరాస్యత శాతం పెరుగుతుందన్నారు. ఉపాధ్యాయులపై పని వత్తిడి లేకుండా, ప్రభుత్వ పాఠశాలలకు అన్ని వసతులు కల్పిస్తే కార్పొరేట్‌కు దీటుగా బోధన జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు రాఘవేంద్రరావు, మండల అధ్యక్షుడు హజరత్, ప్రధానోపాధ్యా యుడు శ్రీరాములు, ఖాజా రసూల్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### రావులపాలెం మండల శాఖచే ఆరోగ్య శిబిరం

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, రావులపాలెంనందు ఉచిత వైద్య శిబిరాన్ని సెప్టెంబర్ 13న రావులపాలెం మండల శాఖ నిర్వహించింది. రాయల్ హాస్పిటల్, రమా డెంటల్ హాస్పిటల్, గౌతమి ఐ హాస్పిటల్ రాజమండ్రిల నుండి వైద్యులు, సిబ్బంది ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు ఆరోగ్యకార్డులపై ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. రావులపాలెం ఎంపిపి కోట చెల్లయ్య శిబిరాన్ని ప్రారంభించారు. జెడ్‌పిటిసి సభ్యులు సాకా ప్రసన్నకుమార్, ఎంపిటిసిలు కుడుపూడి శ్రీనివాస్, జవ్వాది రవి తదితరులు పాల్గొని యుటియఫ్ రావులపాలెం మండల శాఖ చేస్తున్న సేవలను కొనియాడారు. రావులపాలెం మండల శాఖ బాధ్యులు కె.లక్ష్మీపతి రావు, ఎన్.డేవిడ్ రాజు, వైవిఎస్ఎన్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

## నందలూరు :

### కార్యవర్గ సమావేశం

కడప జిల్లా నందలూరు మండలంలో సెప్టెంబర్ 28న మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి బి.హరిప్రసాద్ హాజరై ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి టీచర్లకు ప్రమోషన్లు కల్పించి, పర్యవేక్షణాధికారుల పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వై. మస్తానయ్య, జిల్లా నాయకులు రవూఫ్‌భాష, ప్రేమ్‌కుమార్, బివి సుబ్బ రాయుడు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

## కోసిగి :

### మండలశాఖ జనరల్ కౌన్సిల్ సమావేశం




కర్నూలు జిల్లా కోసిగి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా కార్యదర్శి జె.యల్లప్ప ఆధ్వర్యంలో మండల కౌన్సిల్‌ను నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఎన్నికల పరిశీలకులుగా విచ్చేసిన జిల్లా సహాధ్యక్షురాలు ఎన్.నాగమణి మాట్లాడుతూ వృత్తిపరంగా, సామాజిక స్పృహ కలిగి యుటియఫ్ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కులతోపాటు సామాజిక స్పృహతో విద్యారంగాన్ని కాపాడటానికి యుటియఫ్ ఆవిర్భవించిందని, వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ అనునవి సమాజంలోకి చొచ్చుకుపోయాయని వాటిని ఎదుర్కోవాలంటే చైతన్యంతో ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సమ సమాజ స్థాపన, పాఠశాలల పరిరక్షణ కోసం విశాల దృక్పథంతో యుటియఫ్ పనిచేయాలని కార్యకర్తలను కోరారు. సిపిఎస్ అంతం అనునది యుటియఫ్ లేకుండ జరగదని, ఎందుకంటే జాతీయస్థాయిలో ఉద్యమం చేస్తున్న సంఘం యుటియఫ్ అని, స్థానిక సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.హనుమంతు, జిల్లా సీనియర్ నాయకులు దావీద్, క్రిష్ణమారెడ్డి, భాస్కర్, పెద్దకడబూరు, మంత్రాలయం, కేతాళం, ఆదోని మండలాల ప్రధానకార్యదర్శులు , అధ్యక్షులు కార్యకర్తలు యుటియఫ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## నందవరం :

### సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా యుటియఫ్ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం చేస్తున్నామని జిల్లా అధ్యక్షులు డి.రామశేషయ్య అన్నారు. స్థానిక స్పెషల్ ప్రాథమిక పాఠశాలలో మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలవుతున్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




సిపిఎస్ రద్దు కొరకు దేశవ్యాప్తంగా ఎస్‌టిఎఫ్‌ఐతో కలిసి దశల వారీ పోరాటాలలో భాగంగా నవంబర్ 29న 'ఛలో పార్లమెంట్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జ్ఞానప్రకాశం, పెద్దారెడ్డి, శాంతాకుమారి, సుధాకర్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకొన్నారు.

### గురజాడ ఆశయాలు నెరవేరుస్తాం




**బొబ్బిలి :** గురజాడ 154వ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 20,21 తేదీలలో గురుజాడ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో విస్తృతంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బొబ్బిలి ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. గౌరీశంకర రావు అధ్యక్షతన స్థానిక ఎన్‌జిఓ కార్యాలయంలో సదస్సు జరిగింది. ముఖ్యవక్తగా ప్రముఖ కవి, సాహితీవేత్త గంటేడ గౌరునాయుడు మాట్లాడుతూ గురజాడ వ్రాసిన "దేశమును ప్రేమించుమన్నా" గేయం ఎన్ని తరాలైనా పాడుకునే గేయంగా, ఆచరించే కర్తవ్యంగా మనుషుల మధ్య ప్రేమను పెంచేదిగా, ప్రపంచ దేశాలు పాడుకునే గేయంగా ఎప్పటికీ సజీవమని అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మహిళల పక్షపాతి గురజాడ అని, ఆయన ఆలోచనలు నిరంతర అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రచనా సమాఖ్య అధ్యక్షులు ఎం.గౌరి నాయుడు, సాహితీ ప్రతినిధి రెడ్డి సంగం నాయుడు, ప్రముఖ సాహితీ వేత్తగా వెంకటస్వామి, డివిఆర్‌జివివే జిల్లా అధ్యక్షులు పి.సత్యం నాయుడు, వి.ప్రసన్నకుమార్, పి.మధులతో పాటు సాహిత్య అభిమానులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 2016-17 సం॥నకు మండల శాఖల నూతన కమిటీ సభ్యులు

| క్ర. సం. | మండలం | గౌరవాధ్యక్షులు | అధ్యక్షులు | సహాధ్యక్షులు | సహాధ్యక్షులు | ప్రధానకార్యదర్శి | కోశాధికారి |
|---|---|---|---|---|---|---|---|
| | | | | **శ్రీకాకుళం జిల్లా** | | | |
| 1. | వంగర | కె.రమణ | బి.వెంకటరావు | కె.శ్రీధర్‌కుమార్ | వి.ఉషారాణి | పక్కి వాసు | సిహెచ్ నారాయణ రావు |
| 2. | రాజాం | జె.నీలయ్య | వి.శివరాం | రంప సుధాకర్ | వి.రాజేశ్వరి | జి.సన్యాసిరాజు | ఎ.భాస్కరరావు |
| | | | | **తూర్పుగోదావరి జిల్లా** | | | |
| 3. | అయినవిల్లి | కాశీపతి | గోసంగి | శ్రీనివాసరావు | హెచ్‌కె కుమారి | బి.శ్రీనివాసరావు | ఎం.రామకృష్ణ |
| 4. | ఎటపాక | పి.నాగేశ్వరరావు | కె.ప్రభాకర్ | బి.నాగేశ్వరరావు | ఆర్.వెంకాయమ్మ | బి.ప్రసాద్ | కె.సత్యనారాయణ |
| 5. | చింతూరు | కె.నాగరాజు | టి.వెంకటయ్య | పి.విజయ్ | పి.లలిత | కె.భీమయ్య | కె.ముత్తయ్య |
| 6. | విఆర్ పురం | పి.సత్యనారాయణ | పి.రాజారావు | ఎన్.జగదీష్ | సిహెచ్.శాంతకుమారి | ఎస్.నాగేశ్వరరావు | యం.బాబు |
| 7. | అమలాపురం(రూ) | కె.భాస్కరరావు | పి.శ్రీనివాసరావు | యం.ఈశ్వరరావు | ఎస్.విజయ లక్ష్మి | జె.సాల్మన్‌రాజు | ఎవివిఎస్ఎస్ మూర్తి |
| 8. | ముమ్మిడివరం | వి.బాబాయ్ | కె.రాము | ఆర్.నాగార్జునరావు | కె.రామలక్ష్మి | ఎస్.శ్రీనివాసరావు | కె.ఉమామహేశ్వరరావు |
| 9. | ఉప్పలగుప్తం | డి.ప్రసన్నకుమార్ | ఎ.రత్నాజీ | జి.త్రినాథ్‌కుమార్ | కె.ఇందిర | బిబిఆర్ ప్రసాద్ | కె.మధుసూదనరావు |
| 10. | రామచంద్రపురం | టి.నాగేశ్వరరావు | సిహెచ్‌వివి సత్య నారాయణమూర్తి | డి.వీరేంద్రబాబు | జి.శ్రీదేవి | జి.హనుమాన్ | జి.ఈశ్వర రావు |
| | | | | **కృష్ణా జిల్లా** | | | |
| 11. | గంపలగూడెం | ఎం.రాంప్రదీప్ | కె.శ్రీనివాసరావు | పి.వసంతరావు | ఇ.సుభాషిణి | ఎం.రవీంద్రబాబు | పి.కృష్ణయ్య |
| 12. | ఏ.కొండూరు | ఏ.భరత్ | ఎల్.చంటి | బి.విశ్వభారతి | పి.గోపి | సిహెచ్‌వి సుబ్బారావు | జి.రామకృష్ణ |
| | | | | **నెల్లూరు జిల్లా** | | | |
| 13. | బుచ్చిరెడ్డిపాలెం | ఎం.పుల్లయ్య | కెవి శ్రావణ్‌కుమార్ | టి.గోపాలకృష్ణమూర్తి | ఎం.వజ్రమ్మ | ఎ.చినకోటయ్య | జి.వంశీ చరణ్. |
| 14. | సంగం | బి.బాలబ్రహ్మం | ఎస్.నాగమల్లికార్జున | ఎస్‌కె ముంతాజ్‌బేగం | సివి కృష్ణయ్య | టి.మోహన్ | పి.శ్రీరాంప్రసాద్ |
| 15. | దగదర్తి | ఎల్.కృష్ణారావు | కె.ఆదిశేషయ్య | ఏ.రమణయ్య | టి.వి.రమణమ్మ | ఎన్.శ్రీధర్ | కె.బ్రహ్మయ్య |
| 16. | వరికుంటపాడు | జీవి సుబ్బయ్య | జి.హజరత్ | జీ.రమణయ్య | ఎం.మారుతి | షేక్ కరీముల్లా | డి.వెంకటేశ్వరరావు |
| | | | | **కడప జిల్లా** | | | |
| 17. | నందలూరు | బివి సుబ్బయ్య | ఎస్.జయచంద్రరాజు | కృపానందం | ఎస్.సందానిబేగం | కె.రమేష్, | ఎన్. శామ్యూల్ |
| | | | | **కర్నూలు జిల్లా** | | | |
| 18. | నందవరం | | బి.జ్ఞానప్రకాష్ | శాంతకుమారి | సుధాకర్ | పి.పెద్దారెడ్డి | కె.వీరేష్ |



## యుటియఫ్ సీనియర్ కార్యకర్త
## గుత్తికొండ వెంకటరత్నం గారికి యుటియఫ్ సంతాపం

గుత్తికొండ వెంకటరత్నం విజయవాడ పట్టణంలోని ఎస్‌కెపివివి హిందూ హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ చేసినారు. వీరు యుటియఫ్ విజయవాడ నగర శాఖకు 10 సం॥లు అధ్యక్షులుగా పనిచేసినారు. ప్రస్తుతం విజయవాడలో గల రాష్ట్ర కార్యాలయం ఆఫీసుకు స్థల సేకరణ సమయంనందు, నిర్మాణ సమయంనందు ప్రముఖ పాత్ర పోషించి యున్నారు. కార్యాలయ నిర్మాణమునకు భారీగా విరాళములు సేకరించి అప్పటి ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామిగారికి చేదోడు వాదోడుగా ఉండేవారు.

పదవీ విరమణ చేసిన తరువాత నుండి చనిపోయిన రోజు వరకు దాదాపు 20 సం॥లు ప్రతీరోజు సాయంత్రం 4 గం॥లకు విజయవాడ రాష్ట్ర కార్యాలయమునకు వచ్చి 6 గం॥ల వరకు ఉండి వెళ్ళేవారు. గుత్తికొండ వెంకటరత్నం ది.21.08.2016న అనారోగ్య కారణంగా మరణించినారు. వీరి భౌతికకాయాన్ని రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి, కోశాధికారి కె.సంజీవరెడ్డి ఇతర ముఖ్య నాయకులు సందర్శించి నివాళులర్పించారు. వీరి మృతి పట్ల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటియఫ్ సీనియర్ నాయకులు డి.మస్తాన్‌రావు, కృష్ణా జిల్లా నాయకులు, విజయవాడ నగరశాఖ కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

### కొత్తపేట మండల శాఖ సామాజిక స్పృహ

కొత్తపేట మండల కముజువారి పాలెంలోని దూనబోయిన సత్యనారాయణ ఇల్లు అగ్ని ప్రమాదానికి గురవడంతో కుటుంబ సభ్యులు నిరాశ్రయులైనారు. దీనికి స్పందించిన యుటియఫ్ కొత్తపేట మండల శాఖ ఆ కుటుంబానికి రూ.5000/- వంట సామాగ్రి, దుస్తులు, బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ బాధ్యులు వి.లక్ష్మణరావు, పి.మురగేశ్వరరావు, కెవి రమణ, వై. మురళి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

**శ్రీకాకుళం జిల్లా**

### కెజిబివి సిఆర్టీలను వేదిస్తున్న జీసీడీఓపై చర్చలు చేపట్టండి



కస్తూరిభా విద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రిసోర్స్ టీచర్లను వెట్టిచాకిరికి గురిచేస్తూ లేని అధికారాలను ఉపయోగిస్తూ హీనంగా చూస్తూ మానసిక వేదనకు గురిచేస్తున్న జిల్లా గర్ల్ చైల్డ్ అభివృద్ధి అధికారిపై సమగ్ర విచారణ నిర్వహించాలని, క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని, డిజిసిడిఓ విధుల నుండి తొలగించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, కెజిబివి టీచర్ల ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వాగ్దేవి, యుటియఫ్ జిల్లా కార్యదర్శి వై.ఉమాశంకర్‌లు ఆర్‌వివిఎం కార్యాలయంలో ఆర్వీయం ప్రాజెక్టు అధికారి ఎస్.త్రినాథరావును కలిసి వినతి పత్రం అందించారు.

పిఓ స్పందిస్తూ ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి భంగం కల్గించే విధంగా వ్యవహరించే పరిస్థితి ఉత్పన్నం కాదని, సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీఇచ్చారు.

**విజయనగరం జిల్లా**

### కెజిబివి టీచర్ల సమస్యలపై రాష్ట్ర ఎస్‌పిడికి వినతిపత్రం



ఎస్ఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టరును సెప్టెంబర్ 21న విజయనగరం జిల్లా కెజిబివి టీచర్ల అసోసియేషన్ కలిసి కెజిబివి టీచర్ల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు చెల్లించాలని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవు ఇవ్వాలని, సిఆర్‌టిల కు, పిఇటిలకు మధ్యగల వేతన వ్యత్యాసం సరిచేయాలని, స్టడీ క్లాసుల సమయాన్ని మార్పు చేయాలని, లైంగిక వేధింపులు అరికట్టాలని, లైంగిక వేధింపులు ఆరోపణలు వచ్చిన జిల్లాల్లో తగు చర్యలు తీసుకోవాలని సంక్రాంతి, దసరా సెలవుల్లో నిలుపుదల చేస్తున్న జీతాలను చెల్లించాలని కోరుతూ ఎస్‌పిడితో చర్చించడం జరిగింది.

ఎస్‌పిడి ఈ అంశాలపై స్పందిస్తూ 25% వేతనాలు పెంచుతామని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవు ఇస్తామని, గ్రేడింగుల ఆధారంగా రెన్యువల్ ఉత్తర్వులను ముడిపెట్టమని హామీ ఇచ్చారు. వినతిని అందజేసిన వారిలో యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.విజయగౌరి, రాష్ట్ర కార్యదర్శి కె.రమాదేవి, విజయనగరం, శ్రీకాకుళం కెజిబివి నాయకులు టి.గౌరి, సుజాత, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ నాయకులు జి.అప్పలసూరి, నానిలు ఉన్నారు.

**విజయనగరం టౌన్ :**

### కెజిబివి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జిఓ 151 ప్రకారం వేతనాలు పెంచాలని కెజిబివి టీచర్స్ ఫెడరేషన్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు ఎస్ఎస్ఏ ఎస్‌పిడి శ్రీనివాసులను కోరారు. సెప్టెంబర్ 21న జిల్లాకు వచ్చిన ఆయనకు స్థానిక జెడ్‌పి సమావేశ మందిరంలో కెజిబివి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.విజయగౌరి, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జి.అప్పలసూరి, నాయకులు బి.కాంతారావు ఆధ్వర్యాన వేర్వేరుగా వినతులు అంద జేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్ఏలో 26వేలమంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారని తెలిపారు.

14 యేళ్ళుగా పనిచేస్తున్నా, కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. పెరుగుతున్న ధరలు కారణంగా వేతనాలు చాలక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వివరించారు. మహిళా ఉద్యోగులకు కనీసం మెటర్నిటీ సెలవులు కూడా ఇవ్వడం లేదన్నారు. ఎస్ఓలకు, సిఆర్‌టిలకు గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా రెన్యువల్ చేయాలన్నారు. విజయనగరం, విశాఖ పట్నం, జిల్లాల్లో పనిచేస్తున్న మెసెంజర్లును ఔట్‌సోర్సింగ్ నుంచి కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారిని కాంట్రాక్ట్ పద్ధతిలోకి తీసుకు రావాలన్నారు. ఆరోగ్యకార్డులు మంజూరు చేయాలని కోరారు.

ఇంగ్లీషు మాధ్యమంలో విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలంటే ప్రత్యేకంగా ట్యూటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్‌పిడి స్పందిస్తూ సిఆర్‌టిలకు మెటర్నిటీ సెలవులు మంజూరు చేస్తామని, వేతనాలు 25% పెంచుతామని హామీ ఇచ్చారు. వినతి అందించిన వారిలో సుదర్శన్, ఆనంద్, రామారావు ఉద్యోగులు ఉన్నారు.

### మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని చైర్మన్ ప్రసాదుల రామకృష్ణను యుటియఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు చైర్మన్‌తోనూ, ఎమ్మెల్యే ఎం.గీతతోనూ యుటియఫ్ జిల్లా నాయకులు చర్చించారు. మున్సిపాలిటీలోగల మూడు ఉన్నత పాఠశాలల్లో రెండింటికి ప్రధానోపాధ్యాయులు లేరని, అర్హులైన పాఠశాల సహాయకులకు పదోన్నతుల్నిచ్చి భర్తీ చేయాల్సి

ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పారు. దీనికి చైర్మన్ స్పందిస్తూ ఇందుకోసం ప్యానల్ కమిటీ వేశామని, త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఒకేషనల్ తరగతుల కోసం కంటోన్మెంట్, బిపిఎం హైస్కూలు విద్యార్థులు కస్పా హైస్కూలుకు వెళ్ళడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారు చదువుకుంటున్న పాఠశాలలోనే ఒకేషనల్ తరగతులు నిర్వహించాలని కోరారు. ఇందుకోసం తగు చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు. అనంతరం ఇవే సమస్యలను ఎమ్మెల్యే గీత దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు అల్లూరి శివవర్మ, కె.శ్రీనివాసరావు, కె.శేషగిరి జి.నిర్మల, పి.శ్రీనివాసరావు, కె.రాము, ఎవి పైడిరాజు, ఎ.సూర్య నారాయణ, టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


చైర్మన్‌కు సమస్యలు వివరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

**విశాఖపట్నం జిల్లా**

**జివిఎంసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరకు కమీషనర్‌కు వినతిపత్రం**

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జివిఎంసి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విశాఖపట్నం యుటియఫ్ జిల్లా కమిటీ జివిఎంసి కమీషనర్‌ను కలిసి వినతిపత్రం సెప్టెంబర్ 17న అందజేశారు. లక్షలాది రూపాయల అరియర్స్ ఒక్కొక్క ఉపాధ్యాయునికి బకాయిలు చెల్లించాల్సి ఉందని, ప్రావిడెంట్ ఫండ్ స్లిప్పులు అందజేయాలని, డిఎస్‌సి-2008 ఉపాధ్యాయులకు బకాయిపడ్డ 2 నెలల ఎనిమిది రోజులు జీతం, డిఎస్‌సి-2012 ఉపాధ్యాయులకు ఒక నెల జీతం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని, ఖాళీగా ఉన్న హెడ్మాష్టర్ పోస్టులకు అర్హులైన ఉపాధ్యాయులకు ప్రస్తుత సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని కమీషనర్‌ను కోరారు. దీనిపై కమీషనర్ స్పందిస్తూ అధికారులతో ఈ సమస్యలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని యుటియఫ్ ప్రతినిధులకు తెలిపారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా ప్రధానకార్యదర్శి వైఏఆర్‌కె ప్రసాద్, జివిఎంసి కార్యదర్శి కె.రాంబాబు కమీషనర్‌ను కలిసినవారిలో వున్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**బోధనేతర పనులపై వినతి పత్రాలు సమర్పణ**

మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బియ్యాన్ని బయోమెట్రిక్ (ఇపాస్) విధానం ద్వారా ఇవ్వాలని పౌరసరఫరాల శాఖ నిర్ణయించడంతో ప్రధానోపాధ్యాయులు రేషన్ షాపునకు వెళ్ళి వేలిముద్రలు వేయవలసి వస్తోంది. బోధనాభ్యసన కాలానికి ఆటంకం ఏర్పడుతోందని, ఈ అంశాలపై తహశీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించవలసినదిగా జిల్లాశాఖ ఇచ్చిన పిలుపును సమర్ధవంతంగా అన్ని మండల శాఖలు అమలు జరిపాయి.

దోమలపై దండయాత్ర అనే కార్యక్రమంలో ఉపాధ్యాయులను భాగస్వాములు చేయడం సరికాదని, విద్యార్థులను తద్వారా వారి తల్లిదండ్రులను ఆరోగ్యం, పరిశుభ్రత అంశాలపై చైతన్యపరచడం చేస్తామని కాని టాయిలెట్లకు మెష్‌లు బిగించారో లేదో కూడా చూడాలనే అనేక రకాల ఇతర అంశాలను సంబంధిత శాఖల వారిచే చేయించుకోవాలని జిల్లాశాఖ పిలుపు మేరకు మండల, పట్టణ, నగర శాఖలు మండల పరిషత్ అభివృద్ధి అధికార్లకు వినతి పత్రాలు సమర్పించారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**ఏలూరు :**

**ఉపాధ్యాయ సంఘాలతో డిఈఓ చర్చలు సఫలం**

**డిఇఓ వ్రాతపూర్వక హామీతో ఉపాధ్యాయ సంఘాలు హర్షం**

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 12 ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చేస్తున్న ఆందోళనకు సెప్టెంబర్ 7న ఉపాధ్యాయ సంఘాలతో ఒప్పందం సుదీర్ఘ చర్చలు తర్వాత ఈ క్రింది అంశాలపై జిల్లా విద్యాశాఖాధికారి మరియు ఉద్యోగ - ఉపాధ్యాయ జె.ఏ.సి ఏకాభిప్రాయానికి వచ్చి ఒప్పందానికి అంగీకరించడమైనది.

1. పాఠశాల పనిగంటలు అకడమిక్ క్యాలండర్ ప్రకారం బోధన సాగించుటకు ఆమోదం తెలపడమైనది.

2. సంఘాల కోరిక మేరకు బేస్‌మెంట్ కార్యక్రమమును రద్దు పరుస్తూ దాని స్థానే వారం రోజులలో కొత్త కార్యక్రమమును ప్రకటించడానికి అంగీకారం తెలపడమైనది. ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి వరకు కొనసాగించుటకు సంఘాలు అంగీకారం తెలపడమైనది.

3. సదరు కార్యక్రములో నవంబరులో జరుగు పరీక్షను ఎఫ్.ఏ-3గాను, పిబ్రవరిలో జరుగు పరీక్షను ఎఫ్.ఏ-4 గాను పరిగణించుటకు జిల్లా విద్యాశాఖాధికారి వారు అంగీకరించడమైనది. ఏ పరీక్షలు లేనటువంటి డిసెంబర్ నెలలో సదరు కార్యక్రములో పరీక్షను నిర్వహించుటకు విద్యార్థుల శ్రేయస్సు కొరకు ఒక పరీక్ష నిర్వహించడానికి సంఘాలు ఆమోదం తెలిపాయి.

4. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 50% కంటే తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిరోజు 8వ పిరియడ్‌లో తెలుగు, ఇంగ్లీషు, గణితం సబ్జెక్టులలో ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు అంగీకారం తెలపడమైనది.

5. బడిగంటలు కార్యక్రమము పాఠశాల సమస్యలు తెలుసుకోవడానికి ఉద్దేశించిన కార్యక్రమము. అంతేకాని ఉపాధ్యాయులను వేధించుటకు ఉద్దేశించినది కాదని జిలల్లా విద్యాశాఖాధికారి ఉపాధ్యాయ సంఘాల యొక్క సందేహాలను నివృత్తి చేసిన పిదప సంఘాలు సంతోషం వ్యక్తం చేశాయి. మరియు సంఘాల విజ్ఞప్తి మేరకు బడిగంటలును "స్కూల్ డెవలప్మెంట్ సెల్"గా కొనసాగించుటకు సంఘాలు అంగీకారం తెలిపాయి.

6. ఉపాధ్యాయులకు ఎటువంటి బోధనేతర పనులను అప్పగించలేదని జిల్లా విద్యాశాఖాధికారి తెలియజేయడమైనది.

7. ఇటీవల సస్పెన్షన్‌కి రెకమండ్ చేయబడిన ఆకివీడు సిఎం ఎయిడెడ్ హైస్కూల్ టీచర్ సస్పెన్షన్ ఉత్తర్వులు వెనుకకు తీసుకొని శాఖపరమైన విచారణకు అంగీకారం తెలపడమైనది.

8. మధ్యాహ్న భోజనం ఎస్.ఎం.ఎస్‌లు పంపించుటకు ఉపాధ్యాయులకు సిమ్ కాని యాప్ ద్వారా పంపించి ఉపాధ్యాయులపై ఆర్థిక భారం లేకుండా చూచుటకు కమీషనర్, పాఠశాల విద్య వారికి లేఖ వ్రాయుటకు జిల్లా విద్యాశాఖాధికారి అంగీకరించడమైనది.

9. జిల్లా విద్యాశాఖా కార్యాలయం నుండి ఎటువంటి ఆన్‌లైన్ పనులు చెప్పలేదని తెలియచేయడమైనది.

# మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలంటూ

## విజయవాడలో సెప్టెంబర్ 16, 17 భారీ ర్యాలీ, నిరాహార దీక్షలు




ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ టీచర్లకు 10వ పిఆర్‌సి, ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని, సర్వీస్ రూల్స్, హెల్త్‌కార్డులు విడుదల చేయాలని కోరుతూ మోడల్ స్కూల్స్ టీచర్లు సెప్టెంబర్ 16న విజయవాడలో భారీ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రారంభమై అలంకార్ సెంటర్ మీదుగా ధర్నా చౌక్ వరకూ ర్యాలీ జరిగింది. అనంతరం ధర్నా చౌక్ వద్ద సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ శిబిరాన్ని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ టీచర్లకు 10వ పిఆర్‌సి అమలు చేయాలని, జెఏసి తరపున ఏపిఎంఎస్‌టిఎఫ్ తరపున పలు పోరాటాలు చేసినా, వినతి పత్రాలు అందజేసినా పిఆర్‌సి అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు.

శాసనమండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే వీరి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 155 మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న 1900 మంది ఉపాధ్యాయుల పిఆర్‌సి తదితర సమస్యల పరిష్కారంలో జాప్యం తగదన్నారు. మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్.బోసుబాబు మాట్లాడుతూ 2015 జనవరి డిఏను కూడా మోడల్ స్కూల్స్ టీచర్లకు ఇవ్వలేదని, సర్వీస్‌రూల్స్ పలు సమస్యలు పరిష్కారం కావడంలేదని పేర్కొన్నారు. మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్.మురళీమోహన్ మాట్లాడుతూ మూడో వార్షిక ఇంక్రిమెంట్, కారుణ్య నియామకాలు, హిందీ పిజిటి పోస్టు కేటాయింపు వంటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఫ్యాప్టో చైర్మన్, యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ఈ దీక్షలకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, హైమావతి, వెంకట్రామయ్య, కార్యదర్శులు రాముడు, సోమయ్య, నరేంద్రనాయక్, హారిక, కార్యవర్గ సభ్యులు సాగర్‌కుమార్, సురేష్‌కుమార్, ప్రేమ్‌భూషన్, సుబ్బారావు అన్ని జిల్లాల నుండి వచ్చిన దాదాపు వెయ్యిమంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



10. పాఠశాల సందర్శన సమయంలో గుర్తించిన లోపాలను పత్రికలకు విడుదల చేయకుండా ఉండేందుకు అటులనే జిల్లా విద్యాశాఖాధికారి మరియు విద్యాశాఖ కార్యాలయముపై మండల స్థాయి కాని జిల్లా స్థాయి నాయకులు కాని మండల/ డివిజన్/ జిల్లా విద్యాశాఖాధికారితో చర్చలకు రాకుండా పత్రికలలో వ్యతిరేక కథనాలు ఇవ్వకుండా ఉండేందుకు ఉపాధ్యాయ సంఘాలు ఆమోదం తెలిపాయి.

11. చర్చలకు సుహృద్భావ వాతావరణంలో సామరస్య పూర్వకముగా నిర్వహించినందుకు జెఏసి మరియు ఉపాధ్యాయ సంఘాలు సంతోషం వ్యక్తం చేశాయి.

చర్చలలో ఉద్యోగ సంఘాల జెఏసి చైర్మన్ ఎల్.విద్యాసాగర్, APUTF, PRTU, APTF1938, DTF, APUS, APPTA, YSRTF, MBTS, SLTA, BTA, PET, ASTU సంఘాల నుండి నాయకులు పాల్గొన్నారు. యుటియఫ్ నుండి ఎస్.సాబ్జీ, పి.జయకర్, పి.వెంకటేశ్వర రావు, కె.వి సుబ్బారావు, జి.కృష్ణ, కె.నరహరి, కె.రాజ్‌కుమార్, వి.ధర్మరాజు, జి.వెంకటేశ్వరరావు, ఎం.ఎన్ శ్రీనివాస్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### విద్యార్థులతో దోమలపై దండయాత్ర రద్దు చేయాలి

ప్రభుత్వ యాజమాన్యాల్లోని ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 8,9,10 తరగతుల విద్యార్థులతో దసరా సెలవుల్లో దోమలపై దండ యాత్ర సర్వే చేయించటం మానుకోవాలని, ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వినియోగించబోమని గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల జెఏసి నేతలు డిఇఓ డి.మధుసూదనరావుకు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థుల తో సర్వే చేయించాలన్న నిర్ణయంపై వారి తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. పిల్లల ఆరోగ్యాలను పణంగా పెట్టి ప్రాజెక్ట్ పనుల పేరుతో సర్వేలు చేయించటం సరికాదన్నారు. విద్యార్థులకు సమ్మెటివ్-1 పరీక్షలకు సంబంధించి సమాధానాలు రాయటం, ప్రాజెక్ట్ వర్క్ అప్పగించామని, ఈ పరిస్థితుల్లో సర్వే పేరిట పిల్లలపై ఒత్తిడి పెంచటం సరికాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తి, ఏపిటిఎఫ్ 1938 జిల్లా ప్రధానకార్యదర్శి జి.కృష్ణ, డిటిఎఫ్ నాయకులు నరహరి, వైఎస్సార్ టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.సుధీర్ పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా**

### ప్రధానోపాధ్యాయులను కించపరచడం తగదు

ప్రకాశం జిల్లాలో డివిజన్ స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశా లలో జిల్లా విద్యాశాఖాధికారి సుప్రకాష్, ఆర్‌జెడి పార్వతి రివ్యు చేస్తూ ఉన్న సందర్భంలో ప్రధానోపాధ్యాయుల జీతాల ప్రస్తావన, వారి పని విధానం ప్రస్తావన తెస్తూ వారిని తక్కువచేసి మాట్లాడటం, కించపరుస్తూ మాట్లాడం వల్ల ప్రధానోపాధ్యాయులు మనస్తాపానికి గురైనారు. సదరు విషయం పత్రికల్లో ప్రధానంగా రావడం ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయి. దీనిపై రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు, జిల్లా కమిటీ డిఇఓని కల్సి ఇది సరికాదు, ఈ వైఖరిని యుటియఫ్ ప్రకాశం జిల్లాశాఖ తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేయడం జరిగింది. దీనిపై డిఇఓ స్పందిస్తూ ఉద్దేశపూర్వకంగా ఎవరిని అనలేదని, ఆర్‌జెడికి సదరు విషయాన్ని తెలియజేస్తామని చెప్పారు.

# సమస్యల పరిష్కారానికై ధర్నాలు, ర్యాలీలు

### విజయనగరం జిల్లా

**ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని కలెక్టరు కార్యాలయం వద్ద ధర్నా**



జిల్లాలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 22న విజయనగరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లాశాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన శిబిరాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.కృష్ణారావు ప్రారంభించారు.

రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో హెచ్ఎం పదోన్నతులు కల్పించాలని, నూతన పాఠశాలలను ప్రారంభించాలని, వృత్తి విద్యా కోర్సులు అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని, జిల్లాలో అందరు ఉపాధ్యాయుల పిఎఫ్ వడ్డీలను జమచేసి తాజా పరచాలని సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి మాట్లాడుతూ ఏజెన్సీలో ఎహెచ్ఆర్ఏ, ఎస్‌సిఏ అలవెన్సులను, పట్టణాలకు 8 కి.మీ.లోపల గల పాఠశాలలకు 14.5 హెచ్ఆర్ఏను అమలు చేయాలని, 2009లో పదోన్నతులు పొందిన వారికి కామన్ సీనియార్టీ తేదీని నిర్ణయించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ అధికారుల నిర్లక్ష్యవైఖరిని ఖండించారు.

రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా సహాధ్యక్షులు ఎస్.మురళి, జి.నిర్మల, జి.వెంకటరావు, ఎ.సత్యశ్రీనివాస్, ఎన్.శ్రీరాములు, ఎం.అప్పలనాయుడు, పి.మధుసూధనరావు, రమేష్ పట్నాయక్, వి.ప్రసన్నకుమార్, జె.ఈశ్వరరావు, జి.పార్వతి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ధర్నా అనంతరం కలెక్టరుకు, డిఇఓకి, ఖజానా అధికారికి మేనేజ్‌మెంట్లు వారి సమస్యల వినతి పత్రాలను నాయకత్వం అందజేసింది.

### తూర్పుగోదావరి జిల్లా

**డిఇఓ పూల్ ఉపాధ్యాయుల వేతలు జీతాలకై యుటియఫ్ కృషి**

జూన్ 1న విజయవాడలో ముఖ్యమంత్రి సమక్షంలో ప్రతిజ్ఞకు హాజరై జూన్ 3వ తేదీ నుండి శిక్షణపొంది తదుపరి డిప్యుటేషన్‌పై విలీన మండలాలలో ఈ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. స్థానికేతర ప్రాంతంలో పనిచేస్తుండటం, ఇప్పటికి నాలుగు నెలలుగా జీతాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యుటియఫ్ తూర్పు గోదావరి జిల్లా శాఖ పిలుపు మేరకు జీతాల కోసం చింతూరు, విఆర్ పురం, కూనవరం మండలాలలో యుటియఫ్ మండల శాఖల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి స్థానిక ఎంఇఓలకు వినత పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.క్రిష్ణయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.నాగేశ్వరరావు, స్థానిక మండల శాఖల బాధ్యులు పాల్గొన్నారు.




**సిపిఎస్ రద్దు కోరుతూ సంతకాల సేకరణ**

**పెద్దాపురం :**

ఆగస్టు 18న స్థానిక లూథరన్ హైస్కూల్ సెంటర్‌నందు బహిరంగ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని శాఖల ఉద్యోగుల చేత సిపిఎస్ రద్దు కోరుతూ సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో బి.అనంతరావు, బి.శివప్రసాద్, జి.వెంకట్రావు, కె.సూరిబాబు, వివిఆర్ సీతారామారావు తదితరులు న్యాయకత్వం వహించారు.

**కొత్తపేట :**

ఆగస్టు 26న తహశీల్దార్ కార్యాలయం సెంటర్‌నందు బహిరంగ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత తహశీల్దార్ శ్రీధర్, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి వీణాధరి, మండల విద్యాశాఖాధికారి సత్తిరాజులు సంతకాలు చేశారు. కొత్తపేట మండల శాఖ బాధ్యులు వి.లక్ష్మణరావు, పి.మురగేశ్వరరావులు నాయకత్వం వహించారు.

**ముమ్మడివరం :**

ఆగస్టు 27న ముమ్మడివరంలోని తహశీల్దార్ కార్యాలయం, ఖజానా కార్యాలయాలలోని ఉద్యోగుల చేత సిపిఎస్ రద్దుకోరుతూ సంతకాలు చేయించారు. జిల్లా కార్యదర్శి జె.సత్య నారాయణ నాయకత్వం వహించారు.

### ప్రకాశం జిల్లా

**డిఇఓ కార్యాలయం ఎదుట ధర్నా**

ప్రకాశం జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు డిఇఓ కార్యాలయం ఎదుట సెప్టెంబర్ 30న 'ధర్నా' నిర్వహించాలని యుటియఫ్ జిల్లాశాఖ నిర్ణయించింది. ఈ ధర్నా నోటీసును యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర రెడ్డిలు డిఇఓకు అందజేశారు. ముఖ్యంగా నెలవారీ పదోన్నతులు ఇవ్వకుండా సాచివేత వైఖరితో ఉన్నారని, అవినీతిపరులైన మర్రిపూడి, వై.పాలెం, పెదారవీడు యంఇఓలపై చర్యలు తీసుకోవాలని, ఎస్‌జిటి రెగ్యులరైజేషన్ & ప్రొబేషన్ డిక్లరేషన్ ఉత్తర్వులు ఆన్‌లైన్‌లో ఉంచాలని, చీరాల ఎంఇఓ ఎఫ్ఏసి ఉత్తర్వులు తెప్పించడం లో విపరీత జాప్యం, రాజకీయ జోక్యం అరికట్టాలని, డిఎస్‌సి-2014 సెలక్టు కాబడి ఎస్ఏగా నియమింపబడిన 7గురు ఎస్‌జిటిలకు పే ప్రొటెక్షన్ ఉత్తర్వులు ఇవ్వాలి, పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్ మెంట్ వెంటనే మంజూరు చెయ్యాలని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ ధర్నా నోటీసుకు స్పందించిన డిఇఓ పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించామని, సెప్టెంబర్ 25లోపు అభ్యంతరాలు అడిగామని 13 అభ్యంతరాలు వచ్చినవి అని, వాటిని సరిచేసి జిల్లా కమిటీ

ఆమోదం తీసుకుని వెంటనే పదోన్నతులు ఇస్తానని, దోమలపై దండ యాత్ర, పరీక్షల దృష్ట్యా త్వరలో మిగిలిన సమస్యలు పరిష్కారిస్తామని "ధర్నా"ను వాయిదా వెయ్యాలని వ్రాతపూర్వకంగా కోరడం జరిగింది.

దీనిపై జిల్లాశాఖ చర్చించుకోని డిఇఓని మరలా కలవగా డిఇఓ అప్పటికప్పుడు 7గురి ఉపాధ్యాయుల పే ప్రొటెక్షన్‌కు సంబంధించి 3గ్గురికి ఉత్తర్వులు ఇవ్వడం, మిగిలిన విషయాలపై సిఎస్ఇకి క్లారిఫికేషన్ వ్రాయడం జరిగింది. ఎస్‌జిటి రెగ్యులరైజేషన్ లిస్టు ఆన్‌లైన్‌లో పెట్టడం జరిగింది.

యుటియఫ్ జిల్లా శాఖ తిరిగి అక్టోబర్ 3లోపు లిస్ట్ ఫైనల్ చేసి పదోన్నతులు ఇవ్వాలని, లేనిచో అక్టోబర్ 6న ఆందోళన కార్యక్రమం చేపడతామని మరల నోటీసు ఇవ్వడం జరిగింది. నిర్ణీత టైమ్‌లో పదోన్నతులు ఇవ్వకపోయినా షెడ్యూల్ ఇవ్వకపోయిన ఆందోళనకు సిద్ధంగా ఉండాలని జిల్లాలోని ఉపాధ్యాయులకు, యుటియఫ్ కార్యకర్తలకు జిల్లాశాఖ పిలుపునిచ్చింది.

డిఇఓతో తిరిగి చర్చలో రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస రావు, జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, గౌరవాధ్యక్షులు ఎం. వెంకటేశ్వరరెడ్డి, సహాధ్యక్షులు ఓవి వీరారెడ్డి, పి.రాజసులోజన, కోశాధికారి ఎస్.రవి, జిల్లా బాధ్యులు ఎస్‌వి కొండారెడ్డిలు పాల్గొన్నారు.

**మర్రిపూడి :**

**అవినీతి ఎంఇఓను సస్పెండ్ చేయాలి**

మర్రిపూడి మండల విద్యాశాఖాధికారిపై చర్య తీసుకోవాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎంఇఓ అవినీతి అక్రమాలపై రెండు నెలల క్రితం విచారణ చేసి, ఆరోపణలు నిర్ధారిస్తూ కమిటీ నివేదిక పంపినప్పటికీ నేటికీ చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఎంఇఓ పాఠశాల నిధులు, మధ్యాహ్న భోజన పథకం నిధుల్లో అవినీతికి పాల్పడినట్లుగా ఆధారాలు ఉన్నాయన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పిల్లి రమణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెల్లించిన ఎల్ఐసి రికవరీ నిధులను ఏడాదైనా ప్రభుత్వ ఖాతాకు జమ చేయకుండా ఆయన ఖాతాలో ఉంచుకున్నట్లు వివరించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడిన ఎంఇఓను సస్పెండ్ చేసేంతవరకు తాము ఉద్యమిస్తామన్నారు. అవినీతికి పాల్పడిన అధికారులు ఉపాధ్యాయులను వేధిస్తే, వారిని వదిలేదిలేదని హెచ్చరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఓ ఎవి సుబ్బారావుకు వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు ఎస్‌వి కొండారెడ్డి, ఎన్.రామచంద్రారెడ్డి, శ్రీరాములు, ఉపాధ్యక్షులు ఓవి వీరారెడ్డి, రాజసులోచన, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వివిఎస్‌కె రాజేశ్వరరావు, వివిధ మండలాల నాయకులు బుజ్జిబాబు, వెంకటేశ్వర్లు, రాజారావు, కృష్ణారావు, గంజి రమణారెడ్డి, అబ్దుల్‌హై, ఎస్.వెంకటరెడ్డి, రహంతుల్లా, ఖాజా రహంతుల్లా, రెడ్డం నారాయణరెడ్డి, వైవి రావు, ఎస్‌కెవీఎం గౌస్, భాస్కర్‌రెడ్డి, కె.లక్ష్మినారాయణ, నాసరవలీ, ఎస్‌కె జిలానీభాషా, పోలు శ్రీనివాసరెడ్డి, ఎన్.జ్యోతి, పి.ఆశాలత, వి.జయలక్ష్మి, వెంకటేశ్వర్లు, రాజశేఖర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. రాష్ట్రంలోని అన్ని మేనేజ్‌మెంట్లలోని 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఉమ్మడి పరీక్షలు నిర్వహణకు సవరణ ఉత్తర్వులు.
   **జి.ఓ.ఎం.ఎస్.నం.105, తేది.20.09.2016**
2. ఆం.ప్ర. ఓపెన్ స్కూల్ పబ్లిక్ పరీక్షల ఇన్విజిలేషన్ మరియు స్పాట్ వాల్యుయేషన్ రేట్లు పెంపుదల ఉత్తర్వు
   **జిఓ ఎంఎస్ నం. 106, తేది.20.09.2016**
3. 2016-17 సం॥నికి ఎంఆర్‌సి మరియు స్కూలు కాంప్లెక్స్ గ్రాంట్లు విడుదల ఉత్తర్వు
   **ఎస్ఎస్ఏ ప్రాజెక్టు అధికారి ఉత్తర్వులు ఆర్‌సి నం.2607/ఎస్ఎస్ఏ/ఏపి/ఎ9/2015; తేది.26.08.2016.**
4. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో సెప్టెంబర్ 24న దోమలపై దండ యాత్ర అవగాహన కార్యక్రమం అమలు సూచనల ఉత్తర్వు
   **పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఉత్తర్వు ఆర్‌సి నం.స్పెషల్/సిఎస్‌సి/2016; తేది.23.09.2016.**
5. సెప్టెంబర్ 24న జరుపవలసిన ఎస్ఎ-1 పరీక్ష, డెంగ్యుపై అవగాహన కార్యక్రమం నిర్వహించుటకు వాయిదా ఉత్తర్వు
   **ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టరు ఉత్తర్వులు ఆర్‌సి నం.3/బి/సి & టి/ఎస్‌సిఇఆర్‌టి/2016, తేది.22.09.2016.**
6. 2008 మరియు 2012 డిఎస్‌సిల ద్వారా నియమితులైన ఉపాధ్యాయుల వేతన సవరణ గురించి పాఠశాల విద్య కమీషనర్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి వ్రాసిన లేఖ
   **లెటర్ ఆర్‌సి నం.3150/ఇఎస్‌టిటి-3/2015;తేది.20.08.16**
7. 2016-17 సం॥నికి పాఠశాల విద్యార్థుల విహారయాత్రకై నిధుల మంజూరు ఉత్తర్వు.
   **ఆర్ఎంఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టరు ఉత్తర్వు ఆర్‌సి నం.1250/ఏడబ్ల్యుపి & బి/ 7.1/ఆర్ఎంఎస్ఏ/2016, తేది.19.09.16.**
8. 2016-17 సం॥లో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 8 తరగతుల విద్యార్థుల యూనిఫాం కుట్టుపని ఆప్కోకు అప్పగించుట గురించి లేఖ.
   **సర్వశిక్షణా అభియాన్ డైరెక్టర్ లేఖ ఆర్‌సి నం.5768/ఎస్ఎస్ఏ/ఏపి/ఎ13/2015, తేది.20.09.2016.**
9. ఏపి మోడల్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం గురించి ఏపిఎంఎస్ ప్రాజెక్టు డైరెక్టరు లేఖ.
   **లేఖ నం.172/ఎ1/ఏపిఎంఎస్/2016; తేది.14.09.2016.**

## పాఠకులకు గమనిక :

తెలుగు మాస పత్రికలలో ఇంగ్లీషులో ప్రభుత్వ ఉత్తర్వులు, ఇంగ్లీషులో వ్యాసాలు వంటివి ప్రచురించరాదని ఇటీవల పోస్టల్ శాఖ వారు అభ్యంతరం తెలిపారు. అందువలన ప్రభుత్వ ఉత్తర్వుల నంబరు, వివరాలు మాత్రమే ఈ నెలలో ప్రచురించడం జరిగింది. ప్రభుత్వ ఉత్తర్వులు యధావిధిగా ప్రచురించడానికి పోస్టల్ డిపార్టుమెంట్ వారికి, రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ వారికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. పోస్టల్ పర్మిషన్ కొరకు కృషి చేయడం జరుగుతున్నది. అసౌకర్యానికి చింతిస్తున్నాం

– సంపాదకవర్గం